RNI No.: TELTEL2015/62825

# తెలంగాణ సేన

TELANGANA SENA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో

తెలంగాణ సేన దినపత్రికలో పనిచేయుటకు

విలేకరులు కావలెను

జిల్లా రిపోర్టర్ లు, నియోజకవర్గ రిపోర్టర్ లు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ లు కావలెను.

9959236324 9951247932

PUBLISHED FROM : HYDERABAD | సంపుటి : 10 సంచిక : 343 మంగళవారం 15 - 07 - 2025 ఎడిటర్ : బొమ్మరబోయున వెంకన్న ముదిరాజ్ అసోసియేట్ ఎడిటర్ : కే రాజేంద్ర ప్రసాద్ పేజీలు : 08 వెల : 2 రూ/-

## నీరు తేవడమంటే గ్లాస్‌లో సోడా పోసినట్లు కాదు

- తిరుమలగిరిలో కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యమంత్రి
- రేషన్ కార్డు పేదవాడి ఆత్మగౌరవం, గుర్తింపు, ఆకలి తీర్చే ఆయుధమన్న రేవంత్ రెడ్డి
- బీఆర్ఎస్ హయాంలో రేషన్ షాపులు తెరవలేదని బెల్ట్ షాపులు తెరిచార
- పదేళ్లు అధికారంలో ఉన్నా బీఆర్ఎస్‌కు సన్నబియ్యం ఆలోచన రాలేదని విమర్శలు
- పదేళ్లు అవకాశం ఇచ్చినా తుంగతుర్తికి నీళ్లు ఎందుకు తేలేదు
- బీఆర్ఎస్ ప్రభుత్వ పదేళ్ల పాలనలో ఒక్కరికి కూడా రేషన్ కార్డు ఇవ్వ లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శ



మూడు అడుగులున్న స్థానిక నేత ఎగిరెగిరి పడుతున్నారని ఎద్దేవా చేశారు. పదేళ్లు అవకాశం ఇచ్చినా తుంగతుర్తికి నీళ్లు ఎందుకు తేలేదంటూ మాజీ మంత్రి జగదీష్ రెడ్డిని సీఎం సూటిగా ప్రశ్నించారు. తుంగతుర్తికి నీరు తేవడమంటే గ్లాస్‌లో సోడా పోసినట్లు కాదంటూ బీఆర్ఎస్ నేతకు ఈ సందర్భంగా సీఎం చురకలంటించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ పదేళ్ల పాలనలో ఒక్కరికి కూడా - మిగతా 2 లో

## కవితపై మండలి ఛైర్మన్‌కు ఫిర్యాదు చేసిన తీన్మార్ మల్లన్న



నిన్న క్యూ న్యూస్ కార్యాలయంపై దాడి కవిత అనుచరులు విధ్వంసం సృష్టించారని మండలి ఛైర్మన్‌కు ఫిర్యాదు తనకు రక్షణ కల్పించాలని ఛైర్మన్‌ను కోరినట్లు తీన్మార్ మల్లన్న వెల్లడి

## దేశానికే ఆదర్శంగా తెలంగాణ అంగన్‌వాడీ కేంద్రాలు

- వలస కూలీల పిల్లల కోసం మొబైల్ అంగన్ వాడీ సెంటర్లు
- తెలంగాణ రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంగన్ వాడీ సేవల బలోపేతం
- తెలంగాణ రైజింగ్ 2047 డాక్యుమెంట్ కు అనుగుణంగా అంగన్ వాడీ సేవలను మరింత మెరుగు పరుస్తాం
- రోజుకు 200 మిల్లీ లీటర్ల పాలు,పోషకాలతో కూడిన పల్లి, తృణధాన్యాల పట్టీలు, వారానికి రెండు సార్లు ఎగ్ బిర్యానీ అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ



సీఎం రేవంత్ రెడ్డి ఆలోచనల మేరకు తెలంగాణ అంగన్ వాడీ కేంద్రాలను దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దుతామని మంత్రి సీతక్క అన్నారు. పోషకాహార తెలంగాణ నిర్మాణమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం మిషన్ మోడ్ లో పని చేస్తున్నదని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంగన్ వాడీ సేవల బలోపేతం, చిన్నారులలో పోషకాహార మెరుగుదల, మహిళా స్వయం సహాయక బృందాల భాగస్వామ్యం వంటి అంశాలపై రాష్ట్ర స్థాయి సమావేశం బేగంపేట టూరిజం ప్లాజాలో జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడిన సీతక్క.. తెలంగాణ రైజింగ్ 2047 డాక్యుమెంట్ కు అనుగుణంగా అంగన్ వాడీ సేవలను మరింత మెరుగు పరుస్తామని చెప్పారు.

**తెలంగాణ పోషకాహార ప్రణాళిక:**

త్వరలోనే తెలంగాణ - మిగతా 2 లో

## మూడు రాష్ట్రాలకు కొత్త గవర్నర్లు

- హరియాణా గవర్నర్‌గా ఆషిం కుమార్ ఘోష్
- లద్దాఖ్ లెఫ్టినెంట్ గవర్నర్‌గా కవీందర్ గుప్తా
- రెండు రాష్ట్రాలకు గవర్నర్ల నియామకం
- ఓ కేంద్ర పాలిత ప్రాంతానికి లెఫ్టినెంట్ గవర్నర్ నియామకం
- ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము



మూడు రాష్ట్రాలకు నూతన గవర్నర్లను నియమిస్తూ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఉత్తర్వులు జారీ చేశారు. గోవా గవర్నర్‌గా టీడీపీ సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి అశోక్ గజపతిరాజును నియమించారు. హరియాణా గవర్నర్‌గా ఆషిమ్ కుమార్ ఘోష్ నియమితులయ్యారు. లద్దాఖ్ లెఫ్టినెంట్ గవర్నర్‌గా మిశ్రా రాజీనామాను ఆమోదించిన రాష్ట్రపతి ఆయన స్థానంలో కవీందర్ గుప్తాను నియమించారు. ఈ మేరకు రాష్ట్రపతి భవన్ నుంచి ప్రకటన వెలువడింది. వారు బాధ్యతలు స్వీకరించిన తేదీల నుంచే ఈ నియామకాలు అమలులోకి వస్తాయని ప్రకటనలో పేర్కొంది.

ఏడు ఎమ్మెల్యేగా, ఒకసారి ఎంపీగా

తెలుగు రాష్ట్రాల్లోని సీనియర్ రాజకీయ నేతల్లో అశోక్ గజపతిరాజు ఒకరు. ఏడుసార్లు ఎమ్మెల్యేగా, ఒకసారి ఎంపీగా ఆయన విజయం సాధించారు. దివంగత ఎన్టీఆర్, చంద్రబాబు మంత్రివర్గాల్లో - మిగతా 2 లో

## భూమికి తిరుగుపయనమైన యాక్సియం-4 వ్యోమగాములు



- యాక్సియమ్-4 స్పేసెక్స్ డ్రాగన్ అన్‌డాకింగ్ కంప్లీట్
- భూమికి తిరుగుపయనమైన శుక్లా బృందం
- మధ్యాహ్నం కాలిఫోర్నియా తీరంలో ల్యాండింగ్!
- భారతదేశానికి చెందిన శుభాంశు శుక్లా పైలట్‌గా వ్యవహరిస్తున్నారు
- వ్యోమగామి పెగ్గీ విట్సన్ ,శుభాంశు శుక్లాతో పాటు స్లావోజ్ ఉజ్నాన్స్కి-విస్నివ్స్కీ, హంగేరీకి చెందిన టిబోర్ కాపు ఈ మిషన్‌లో పాల్గొన్నారు

## కేరళ నర్సును రక్షించేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తున్నాం



- "భారత ప్రభుత్వం కేరళ నర్సును రక్షించేందుకు ఎంత దూరం వెళ్లాలో అంత దూరం వెళ్లింది"
- కేరళ నర్సుకు ఉరిశిక్ష తప్పించేందుకు ప్రభుత్వం సాధ్యమైనంత వరకు అన్ని ప్రయత్నాలు చేసింది
- సుప్రీంకోర్టుకు తెలిపిన కేంద్రం
- సుప్రీంకోర్టుకు తెలిపిన అటార్నీ జనరల్ ఆర్.వెంకట రమణి
- న్యాయమూర్తి జస్టిస్ సందీప్ మెహతా స్పందిస్తూ, "ఇది చాలా ఆందోళనకరం ఒకవేళ ఆమె (నిమిష) ప్రాణాలు కోల్పోతే, అది చాలా బాధాకరం" అని జస్టిస్ వ్యాఖ్యానించారు


యెమెన్‌లో ఉరిశిక్ష పడిన కేరళ నర్సును రక్షించేందుకు భారత ప్రభుత్వం 'సాధ్యమైనంత వరకు' అన్ని ప్రయత్నాలు చేస్తోందని కేంద్రం ప్రభుత్వం సోమవారం సుప్రీంకోర్టుకు తెలియజేసింది. ప్రభుత్వం తరఫున సుప్రీంకోర్టుకు హాజరైన అటార్నీ జనరల్ వెంకట రమణి, "యెమెన్?లోని పరిస్థితులను, చట్టాలను పరిగణనలోకి తీసుకుంటే, భారత ప్రభుత్వం పెద్దగా ఏమీ చేయలేదని సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్? విక్రమ్?నాథ్?, జస్టిస్ సందీప్ మెహతాల ద్విసభ్య ధర్మాసనానికి ఆయన తెలియజేశారు. "భారత ప్రభుత్వం కేరళ నర్సును రక్షించేందుకు ఎంత దూరం వెళ్లాలో అంత దూరం వెళ్లింది" అని ఆయన సర్వోన్నత న్యాయస్థానానికి తెలియజేశారు."భారత్ – యెమెన్‌ల మధ్య దౌత్య సంబంధాలు లేవు. అందుకే ఉరిశిక్షను వాయిదా వేయడం లేదా నిలిపివేయడం సాధ్యమేనా అని అక్కడి ప్రాసిక్యూటర్‌కు ఓ లేఖ రాశాం. అంతేకాదు అక్కడ చాలా ప్రభావవంతమైన షేక్?లతోనూ సంప్రదింపులు చేసింది. ఈ విధంగా మన దేశ పౌరురాలిని రక్షించేందుకు - మిగతా 2 లో

## విమానంలో ఎలాంటి యాంత్రిక, నిర్వహణ సమస్యలు లేవు : ఎయిర్ ఇండియా

- ఇంధన నాణ్యతలో ఎటువంటి సమస్య లేదనీ టేకాఫ్ రోల్‌లో ఎటువంటి అసాధారణత లేదని వెల్లడి
- ప్రాథమిక నివేదికలో ఇంజిన్ లేదా ఎయిర్‌క్రాఫ్ట్‌లో ఎలాంటి యాంత్రిక, నిర్వహణ సమస్యలు లేవ
- పైలట్లు వారి తప్పనిసరి ప్రీ-ఫ్లైట్ బ్రీత్ అనలైజర్‌లో ఉత్తీర్ణులయ్యారు
- ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో 15 పేజీల ప్రాథమిక నివేదికను విడుదల
- సవాళ్ల సమయంలోనూ వారు సరిగానే వ్యవహరించారని, ఊహాగానాలతో వారిపై నిందలు వేయొద్దని అభిప్రాయపడింది



## గోవా గవర్నర్‌గా అశోక్ గజపతిరాజు



ఏడుసార్లు ఎమ్మెల్యేగా, ఒకసారి ఎంపీగా ఆయన విజయం సాధించారు

గోవా గవర్నర్‌గా టీడీపీ సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి అశోక్ గజపతిరాజును

మంత్రివర్గాల్లో అశోక్‌గజపతిరాజు పలు కీలక శాఖల బాధ్యతలు నిర్వర్తించారు

## ఢిల్లీలో తెలుగు రాష్ట్రాల సీఎంల భేటీ!

- జల వివాదాలపై చర్చ
- ఈనెల 16న రెండు తెలుగు రాష్ట్రాల సీఎంలతో భేటీకానున్న కేంద్రజలశక్తి శాఖ మంత్రి
- జల అంశాలపై చర్చించేందుకు కేంద్ర జలశక్తి మంత్రిత్వశాఖ ఆహ్వానం
- రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఢిల్లీలో పర్యటించనున్నారు
- తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి 16, 17 తేదీల్లో ఢిల్లీ వెళ్లనున్నట్లు సమాచారం
- ఇరు రాష్ట్రాల నీటి వాటాల అంశాలపైనా చర్చ జరిగే వీలుంది
- పోలవరం-బనచర్ల అంశాలతోపాటు కృష్ణ, గోదావరి బోర్డు గురించి కూడా చర్చకు వచ్చే వీలు



తెలుగు రాష్ట్రాల్లోని జల అంశాలపై చర్చించేందుకు కేంద్ర జలశక్తి మంత్రిత్వశాఖ ఆహ్వానం పంపించింది. ఎల్లుండి మధ్యాహ్నం రెండున్నర గంటలకు ఢిల్లీలోని శ్రాంశక్తిభవన్ వేదికగా నిర్వహించనున్న సమావేశానికి వచ్చేందుకు వీలవుతుందా? లేదా? అనేది తెలియజేయాలని కేంద్ర జలశక్తి మంత్రిత్వశాఖ ఇద్దరు ముఖ్యమంత్రులను కోరింది. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మంగళవారం, బుధవారం ఢిల్లీలో పర్యటించనున్నారు. తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి 16, 17 తేదీల్లో ఢిల్లీ వెళ్లనున్నట్లు సమాచారం.ఇద్దరు - మిగతా 2 లో

## శ్రీశైలం జలాశయానికి ఒక్కసారిగా తగ్గిన వరద

- నీటిమట్టం 883 అడుగులు
- జూరాల, సుంకేశుల ప్రాజెక్టుల నుంచి శ్రీశైలానికి 1,21,873 క్యూసెక్కులు
- శ్రీశైలం ప్రాజెక్టు ఔట్‌ఫ్లో 1,15,611 క్యూసెక్కులు
- ఒక స్పిల్‌వే గేటు ఎత్తి 27,249 క్యూసెక్కులు నాగార్జునసాగర్‌కు విడుదల



శ్రీశైలం జలాశయానికి వరద ప్రవాహం ఒక్కసారిగా తగ్గిపోయింది. జూరాల, సుంకేశుల ప్రాజెక్టుల నుంచి వరద తగ్గుముఖం పట్టటంతో శ్రీశైలంకు ఇన్‌ఫ్లో తగ్గుతున్నట్లు అధికారులు తెలిపారు. ప్రస్తుతం జూరాల, సుంకేశుల ప్రాజెక్టుల నుంచి 68,856 క్యూసెక్కులు శ్రీశైలం జలాశయానికి చేరుతున్నాయి. శ్రీశైలం ఔట్‌ఫ్లో లక్షా15వేల662 క్యూసెక్కులుగా అధికారులు వెల్లడించారు.పోతిరెడ్డిపాడు నుంచి 20వేల - మిగతా 2 లో

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY తెలుగు దినపత్రిక
మంగళవారం 15 - 07 - 2025

# శిల్పం ఎలా ఉన్నా, చదివించే లక్షణం ముఖ్యం

వేమూరి సత్యనారాయణ (వేమూరి సత్యం) కథారచయితగా, సినీ రచయితగా ఎన్నదగిన కథలు రాశారు. 'జ్యోతి' మాసపత్రికకు ఎడిటర్‌గా పని చేస్తూ కొన్ని వందల కథలను ఎంపిక చేసి ప్రచురించారు. ఒకప్పుడు ఆంధ్ర దేశాన్ని ఉర్రూతలూగించిన 'మీరా' నవలా రచయిత్రి సత్యంగారి డిస్కవరీనే! అలాంటి సత్యంగారు ఇటీవల ఒక అరుదైన ఫీట్ చేశారు. తన ఎనభయ్ ఏళ్ళ వయసులో 'ఎనభయ్‌లో ఇరవై' అంటూ మొదటి కథాసంపుటిని ప్రచురించారు. ఈ సందర్భంగా ఆయనతో చిన్న సంభాషణ!ఎనభయ్ ఏళ్ళ వయసులో మొదటి కథా సంపుటి! ఎలా ఉంది మీ అనుభూతి? అనుభూతి ఆశించి పుస్తకం తీసుకురాలేదు. ఒక స్నేహితుడి ఆలోచన, నా శ్రీమతి ప్రోత్సాహంతో యాంత్రికంగానే మొదలుపెట్టి పుస్తకం తెచ్చాను. పుస్తకం వచ్చి మంచి అనుభూతిని మిగిల్చింది. చివరలో నా ఎనబై ఏళ్ళ ప్రయాణం పేరుతో రాసిన ఒక చిన్న వ్యాసం నా జీవితాన్ని క్లుప్తంగా రికార్డ్ చేసుకునే అవకాశాన్ని ఇచ్చింది. పుస్తకం మొదటి పరిచయ కార్యక్రమం కూడా నా 80వ పుట్టినరోజు వేడుకతో కలిపి కుటుంబ సభ్యుల మధ్య సాహితీ మిత్రుల మధ్య జరగడం దాదాపు ఆనందాశ్రువులు తెచ్చేంత అనుభూతినే మిగిల్చింది. ఐ యామ్ హాపీ!ఈ పుస్తకంలో మొదటి కథను డెబ్బయ్యవ దశకంలో రాశారు. దాన్ని మళ్ళీ యాభయ్ ఏళ్ళ తరువాత 2024లో తిరగ రాశారు? ఈ కాలంలో రచయితగా మీలోను, మీ దృక్పథంలోను వచ్చిన మార్పును కథ తిరగ రాసినప్పుడు కథలో చోటు చేసుకోకుండా జాగ్రత్త పడ్డారు. దీని వలన మీరు సాధించిన అదనపు ప్రయోజనం ఏదయినా ఉన్నదా? ఈ సంపుటి ప్రచురించే క్రమంలో నా మొదటి కథ గురించి ఆలోచించినప్పుడు నేను గ్రహించినది ఏమిటంటే, ఒక అనూహ్య సంఘటన నన్ను స్పందింప చేసి ఆ కథగా ఎవాల్వ్ అయింది అని. ఆ కథను రాసినప్పటి ప్రతి ఇప్పుడు లేకపోయినా నాకు స్పష్టంగా గుర్తుండటం వలన తిరగ రాయగలిగాను. ఆ కథ ఎలా వుండి ఉంటుందో జ్ఞాపకం చేసుకుని రాసాను. ఇలా ఎందుకు రాసాను అంటే అప్పటి నా స్పందనను, సంఘర్షణను శాశ్వతం చేసుకోవడానికే. బహుశా మొదటగా రాసి జాగ్రత్త పరచని ఆ కథ ఇప్పటి కథకి దగ్గర గానే ఉంటుంది అనుకుంటున్నాను. ఎందుకంటే నా స్వభావంలో ఎలాంటి మార్పు లేదు గనుక.మీ కథలు కొన్ని ఓపెన్ ఎండెడ్‌గా ఉంటాయి. అలా ఉంచడం వలన పాఠకుడు తనకు కావలసిన ముగింపు ఏదో తాను వెతుక్కునే సౌలభ్యం ఉంటుంది. కానీ అలా ఓపెన్ ఎండెడ్‌గా వదిలేయడం రచయిత బలహీనత కాదా? తానేం చెప్పదలచుకున్నాడో అది స్పష్టంగా కథలో చెప్పాలి కదా? ఓపెన్ ఎండెడ్‌గా ఉంచడం ఉంచకపోవడం అనేది ఒక కథ ముగింపుకి రచయిత ఎన్నుకునే వ్యూహం మీద ఆధారపడి ఉంటుంది. ఓపెన్ ఎండెడ్‌గా ఉంచకుండా రచయిత ముగింపు చెప్పినా ఆ ముగింపు నచ్చకపోతే పాఠకుడు తనకు నచ్చిన ముగింపు తాను రాసుకుంటాడు. మరెందుకు అలా ఓపెన్ ఎండెడ్‌గా ఉంచడం అంటే అది రచయిత నిర్ణయం.మీరు కథ రాసే పద్ధతి? కథకి సంబంధించిన ఆలోచన అనే మొలక మనసులో పడ్డాక నెమ్మది నెమ్మదిగా ఆకులు తొడుగుతూ, రెమ్మలుగా పెరుగుతూ వస్తుంది వస్తువు. అయితే నాకున్న ఒక ప్రత్యేకమైన అలవాటు వలన, అనుకున్న కథని రాయడానికి ముందే స్నేహితులకి, ఇంట్లో సభ్యులకి కథగా చెప్తాను. ఇలా ఒక నేరేషన్ నుంచి మరొక నేరేషన్ లోకి ప్రయాణించడంలో వాక్యాలు అలవోకగా వచ్చి చేరతాయి, పాత్రలు పుడతాయి, వస్తువు చివరకు ఒక కథగా ఎవాల్వ్ అవుతుంది. అలా ఎవాల్వ్ అయిన కథని రాసి పక్కన పడేసి మరో వారం తరువాత తీరికగా చదువుకుంటాను. లోపాలు సరి చేసుకుంటాను. ఆ తరువాత ఒకరికో ఇద్దరికో చూపించి అభిప్రాయం తీసుకుని మళ్ళీ తిరగ రాస్తాను. మూడోసారి రాసే వెర్షన్ ఫైనల్ కథగా పాఠకుడి ముందుకు వస్తుంది.కథలు సరే, నవల రాసే ఉద్దేశం ఉందా? అంతకుముందు లేదు. ఇప్పుడు వుంది. యెస్! నా జీవితం, నా అనుభవాలు, నా పోరాటాలు, నా ఆనందాలు, దుఃఖాలు, వీటితో పాటుగా నా జీవితం లోని కుటుంబ సభ్యులు, స్నేహితులు, పరిచయస్తులు, అందరినీ తలచుకుని, ఆ బంధాల మధ్య ఉన్న ఆరోహణా అవరోహణలు అన్నీ గుదిగుచ్చి ఒక నవలగా తేవచ్చేమో! కొంత వాస్తవమూ, కొంత కల్పనా కలిపి నవల రాయగలనేమో! చూడాలి.ఈ తరానికి మీరిచ్చే సలహా? ప్రత్యేకంగా ఏమీ లేదు. రాయాలనుకున్నపుడు రాయండి. రాసిన వాటి గురించి మిత్రుల తోనూ, మీ ముందుతరం రచయితలతోనూ చర్చించండి. శిల్పం ఎలా ఉన్నా కథకి చదివించే లక్షణం ముఖ్యం అని నేను నమ్మి చెపుతున్నాను. అలా కాకుండా మరోలా రాసి మెప్పించగల ప్రతిభ మీలో ఉంటే రాయండి. అంతా మీ ప్రతిభ మీద ఆధారపడి ఉంటుంది. ఎంత రాసినా, ఎలా రాసినా చదవడం మాత్రం ఆపొద్దు. నిరంతర పఠనం మిమ్మల్ని పుటం పెడుతుంది.

# గోవా గవర్నర్‌గా అశోక్ గజపతిరాజు

మొదటిపేజీ తరువాయి – తెలుగు రాష్ట్రాల్లోని సీనియర్ రాజకీయ నేతల్లో అశోక్ గజపతిరాజు ఒకరు. ఏడుసార్లు ఎమ్మెల్యేగా, ఒకసారి ఎంపీగా ఆయన విజయం సాధించారు. 1978లో తొలిసారి జనతా పార్టీ తరపున ఎమ్మెల్యేగా విజయం సాధించిన అశోక్, ఆ తర్వాత టీడీపీలో చేరారు. ఆ పార్టీ నుంచి ఆరుసార్లు ఎమ్మెల్యేగా, ఒకసారి ఎంపీగా గెలుపొందారు. 1983, 1985, 1989, 1994, 1999, 2009లో టీడీపీ తరపున విజయం సాధించారు. 2014లో అదే పార్టీ నుంచి లోక్‌సభకు పోటీ చేసి జయకేతనం ఎగురవేసి కేంద్ర ప్రభుత్వంలో పౌరవిమానయానశాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వహించారు.దివంగత ఎన్టీఆర్, చంద్రబాబు మంత్రివర్గాల్లో అశోక్‌గజపతిరాజు పలు కీలక శాఖల బాధ్యతలు నిర్వర్తించారు. ఎన్టీఆర్ హయాంలో ఎక్సైజ్, వాణిజ్య పన్నుల శాఖల మంత్రిగా, చంద్రబాబు హయాంలో ఆర్థిక, శాసనసభ వ్యవహారాలు, రెవెన్యూ శాఖల మంత్రిగా విధులు నిర్వర్తించారు. చాలా కాలంగా టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడిగా ఆయన కొనసాగుతున్నారు. 2024 ఎన్నికల్లో అశోక్‌గజపతిరాజు కుమార్తె అదితి గజపతిరాజు విజయనగరం ఎమ్మెల్యేగా గెలుపొందారు.

# భూమికి తీరుగుపయనమైన యాక్సియం-4 వ్యోమగాములు

యాక్సియం–4 మిషన్‌లో భాగంగా అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి వెళ్లిన భారత వ్యోమగామి శుభాంశు శుక్లాతో పాటు మరో ముగ్గురు వ్యోమగాములు భూమికి తిరుగు పయనమయ్యారు. ఇందుకోసం భారత కాలమానం ప్రకారం ఇవాళ అంటే జులై 14న సాయంత్రం 4:35 గంటలకు క్రూ డ్రాగన్ 213 'గ్రేస్' క్యాప్సూల్ అన్‌డాకింగ్ ప్రక్రియ నిర్వహించారు.పలు ఆర్బిటల్ ప్రక్రియల అనంతరం రేపు అంటే మంగళవారం మధ్యాహ్నం 3 గంటలకు కాలిఫోర్నియా తీరంలో క్రూ డ్రాగన్ స్పేస్ క్రాఫ్ట్ ల్యాండ్ కానుంది. వెంటనే శుక్లాతో పాటు పెగ్గీ విట్సన్, స్లావోస్జ్ ఉజ్నాన్స్కీ–విస్నియోస్కీ, టిబోర్ కాపు వ్యోమగాములను ఏడు రోజుల పాటు క్వారంటైన్‌కు తరలించనున్నారు.అంతరిక్షంలో భారరహిత స్థితిని అనుభవించిన కారణంగా భూమిపైకి చేరగానే ఇక్కడి వాతావరణానికి వారి శరీరాలు అలవాటు పడేందుకు ఈ చర్యలు తీసుకోనున్నట్లు ఇస్రో పేర్కొంది. అందుకోసం వారం రోజుల పాటు రిహాబిలిటేషన్ సెంటర్‌లో ఉంచనున్నట్లు తెలిపింది. ఇస్రోకు చెందిన వైద్యాధికారులు వ్యోమగాముల ఆరోగ్యం, ఫిట్‌నెస్‌ను నిరంతరం పర్యవేక్షిస్తారని వివరించింది.భారతదేశం ఇస్రో ద్వారా ఏడు కీలక అధ్యయనాలను ఈ మిషన్‌కు అందించింది.

# కవితపై మండలి చైర్మన్‌కు ఫిర్యాదు చేసిన తీన్మార్ మల్లన్న

నిన్న తనపై హత్యాయత్నం జరిగిందని, ఈ విషయంపై శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డికి ఫిర్యాదు చేశానని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న తెలిపారు. కవిత అనుచరుల విధ్వంసాన్ని ఆయన దృష్టికి తీసుకువెళ్లినట్లు చెప్పారు. ఆదివారం క్యూ న్యూస్ కార్యాలయంపై దాడి జరిగింది. ఈరోజు మండలి చైర్మన్?ను కలిసిన మల్లన్న దాడి ఘటనపై ఫిర్యాదు చేశారు.అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత అనుచరులు క్యూ న్యూస్ కార్యాలయానికి వచ్చి చేసిన విధ్వంసాన్ని చైర్మన్‌కు వివరించానని తెలిపారు. డీజీపీని కూడా కలిసి ఫిర్యాదు చేస్తానని ఆయన వెల్లడించారు. కార్యాలయంపై దాడి నేపథ్యంలో తనకు రక్షణ కల్పించాలని చైర్మన్‌ను కోరానని తీన్మార్ మల్లన్న తెలిపారు.కవితపై ఎథిక్స్ కమిటీకి ఫిర్యాదు చేసి, చర్యలు తీసుకోవాలని కోరినట్లు చెప్పారు. దాడి ఘటనపై విచారణ జరుపుతామని మండలి చైర్మన్ హామీ ఇచ్చారని వెల్లడించారు. బీసీల కట్టుబాట్లు, పదజాలం ఏమిటో కవితకు తెలియదని వ్యాఖ్యానించారు. బీసీల రాజకీయాన్ని నిలువరించాలనే ఉద్దేశంతోనే ఆమె ఈ నినాదం ఎత్తుకున్నారని ఆరోపించారు.మరోవైపు, క్యూ న్యూస్ కార్యాలయంపై దాడి కేసు నేపథ్యంలో పోలీసు శాఖ తీన్మార్ మల్లన్నకు చెందిన ఇద్దరు గన్‌మన్లను సరెండర్ చేసింది. పోలీసు శాఖ ఇద్దరి స్టేట్‌మెంట్‌ను రికార్డు చేసింది. తీన్మార్ మల్లన్న చెబితే తాము కాల్పులు జరిపామని పోలీసులు విచారణలో తెలిపారు. అంతకుముందు, తీన్మార్ మల్లన్న ఈ దాడిపై మేడిపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో వారు కవితపై కేసు నమోదు చేశారు.

# మూడు రాష్ట్రాలకు కొత్త గవర్నర్లు

మొదటిపేజీ తరువాయి - అశోక్‌గజపతిరాజు పలు కీలక శాఖల బాధ్యతలు నిర్వర్తించారు. ఎన్టీఆర్ హయాంలో ఎక్సైజ్, వాణిజ్య పన్నుల శాఖల మంత్రిగా, చంద్రబాబు హయాంలో ఆర్థిక, శాసనసభ వ్యవహారాలు, రెవెన్యూ శాఖల మంత్రిగా విధులు నిర్వర్తించారు. చాలా కాలంగా టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడిగా ఆయన కొనసాగుతున్నారు. 2024 ఎన్నికల్లో అశోక్‌గజపతిరాజు కుమార్తె అదితి గజపతిరాజు విజయనగరం ఎమ్మెల్యేగా గెలుపొందారు.

ప్రొఫెసర్ అషిమ్ కుమార్ ఘోష్ ప్రస్థానం

ప్రొఫెసర్ అషిమ్ కుమార్ ఘోష్ బంగాల్లోని హౌవ్?డా?కు చెందినవారు. ఆయన 1999 నుంచి 2002 వరకు బంగాల్ బీజేపీ అధ్యక్షుడిగా పనిచేశారు. 2023లో హౌవ్?డా లోక్‌సభ స్థానం నుంచి బీజేపీ అభ్యర్థిగా ఉప ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయారు. బంగాల్‌లో సంఘ్, బీజేపీ మూలాలను బలోపేతం చేయడంలో అషిమ్ కుమార్ ఘోష్ ముఖ్యమైన పాత్ర పోషించారని చెబుతారు. ఆయన ప్రస్తుతం బంగాల్‌లోని పార్టీ మార్గదర్శక్ మండల్‌లో ఉన్నారు.

కవిందర్ గుప్తా రాజకీయ జీవితం

కవిందర్ గుప్తా జమ్మూ కశ్మీర్‌లోని బీజేపీ అగ్ర నాయకుల్లో ఒకరు. 1993 నుంచి 1998 వరకు భారతీయ యువ మోర్చా జమ్మూ కశ్మీర్ విభాగానికి అధ్యక్షుడిగా ఉన్నారు. ఆ తర్వాత 2005 నుంచి 2010 వరకు వరుసగా మూడుసార్లు జమ్మూ నగర మేయర్‌గా ఎన్నికయ్యారు.అనంతరం 2014లో జరిగిన జమ్మూ కశ్మీర్ శాసనసభ ఎన్నికల్లో గాంధీనగర్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 2015 మార్చి 19న జమ్మూ కశ్మీర్ శాసనసభ స్పీకర్‌గా నియమితులయ్యారు. 2018 ఏప్రిల్ 30న జమ్మూ కశ్మీర్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగాను బాధ్యతలు చేపట్టారు. 2018 జూన్ 19న, బీజేపీ– పీడీపీతో పొత్తును తెంచుకోవడంతో గుప్తా ప్రమాణ స్వీకారం చేసిన 51 రోజుల తర్వాత ఉప ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేశారు.

# కేరళ నర్సును రక్షించేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తున్నాం

మొదటిపేజీ తరువాయి - భారత ప్రభుత్వం తన శాయశక్తులా ప్రయత్నిస్తోంది. అయితే యెమెన్ విషయంలోని సున్నితత్వాన్ని దృష్టిలోపెట్టుకొని, ఈ విషయంలో మన ప్రభుత్వం చేయగలిగింది పెద్దగా ఏమీ లేదు. ఈ కేసుకు దౌత్యపరంగా ఎలాంటి గుర్తింపు లేదు. బ్లడ్ మనీ కేవలం ప్రైవేటు సంప్రదింపులు మాత్రమే" అని అటార్నీ జనరల్ వెంకట రమణి సర్వోన్నత న్యాయస్థానానికి తెలియజేశారు.దీనిపై న్యాయమూర్తి జస్టిస్ సందీప్ మెహతా స్పందిస్తూ, "ఇది చాలా ఆందోళనకరం. ఒకవేళ ఆమె (నిమిష) ప్రాణాలు కోల్పోతే, అది చాలా బాధాకరం" అని వ్యాఖ్యానించారు.

**ఇంతకీ ఆమెకు ఉరిశిక్ష ఎందుకు వేశారు?**

యెమెన్ చట్టాల ప్రకారం, ఆ దేశానికి చెందిన తలాల్ అదిబ్ మెహదీని ఆమె వ్యాపార భాగస్వామిగా చేసుకుంది. వీరిద్దరూ కలిసి అల్‌అమన్ మెడికల్ కౌన్సిల్ అనే సెంటర్‌ను ప్రారంభించారు. నిమిష ప్రియ భర్త, కుమార్తె కేరళకు వెళ్లిన తరువాత, ఆమెకు వ్యాపార భాగస్వామి మెహదీ నుంచి వేధింపులు మొదలయ్యాయి. దీంతో 2017లో ఆమె అక్కడి నుంచి పారిపోయేందుకు ప్రయత్నించింది. మెహదీకి మత్తు మందు ఇచ్చి, తన పాస్‌పోర్టు తీసుకొని వెళ్లిపోవాలని ప్లాన్ చేసింది. ఈ ప్రయత్నంలో ఆమె ఇచ్చిన మత్తు మందు మోతాదు ఎక్కువ కావడంతో మెహదీ మృతి చెందాడు. ఈ కేసును విచారించిన యెమెన్ కోర్టు ఆమెకు మరణశిక్ష విధించింది. ఈ శిక్ష ఈ నెల 16న అమలు చేయనున్నారు.గతేడాది నిమిష ప్రియ తల్లి ప్రేమకుమారి యెమెన్ వెళ్లి, కూతురుని రక్షించేందుకు ప్రయత్నం చేశారు. మెహదీ కుటుంబానికి నష్ట పరిహారం ఇచ్చి, తన కుమార్తెను కాపాడుకునేందుకు ప్రయత్నించినప్పటికీ అవి ఫలించలేదు. దీనితో ఆమెను రక్షించాలని కోరుతూ సుప్రీం కోర్టులో ఇటీవల పిటిషన్ దాఖలు అయ్యింది. దీనిని విచారించేందుకు సుప్రీం కోర్టు కూడా అంగీకరించింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం తరఫున అటార్నీ జనరల్ సుప్రీం కోర్టు ముందు హాజరై, నిమిష ప్రియను రక్షించేందుకు కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాల గురించి తెలియజేశారు.

# విమానంలో ఎలాంటి యాంత్రిక, నిర్వహణ సమస్యలు లేవు : ఎయిర్ ఇండియా

మొదటిపేజీ తరువాయి -

ఎయిర్ ఇండియా విమాన ఘటనకు సంబంధించిన ప్రాథమిక నివేదికలో ఇంజిన్ లేదా ఎయిర్‌క్రాఫ్ట్‌లో ఎలాంటి యాంత్రిక, నిర్వహణ సమస్యలు లేవని ఎయిరిండియా CEO కాంప్‌బెల్ విల్సన్ వెల్లడించారు. ఇంధన నాణ్యతలో ఎటువంటి సమస్య లేదనీ టేకాఫ్ రోల్‌లో ఎటువంటి అసాధారణత లేదని చెప్పారు. పైలట్లు వారి తప్పనిసరి ప్రీ–ఫ్లైట్ బ్రీత్ అనలైజర్‌లో ఉత్తీర్ణులయ్యారనీ, వారి వైద్య స్థితికి సంబంధించి ఎటువంటి పరిశీలనలు లేవని పేర్కొన్నారు. ఎయిరిండియా ఉద్యోగులను రాసిన ఓ లేఖలో కాంప్‌బెల్ విల్సన్ ఈ విషయాన్ని పేర్కొన్నారు.తుది నివేదిక సమర్పించే వరకు అనేక కొత్త ఊహాగానాలు వస్తూనే ఉంటాయని చెప్పుకొచ్చారు. గత 30 రోజులుగా అనేక ఆరోపణలు, పుకార్లు వ్యాపించాయని తెలిపారు. విమాన ఘటనకు సంబంధించి జరిగిన తప్పుడు ప్రచారాన్ని తోసిపుచ్చారు. మరణించినవారి కుటుంబాలకు, గాయపడిన వారికి అండగా ఉండడంతో పాటు వినియోగదారులకు సురక్షితమైన ప్రయాణాన్ని అందిచడమే తమ లక్ష్యమని తెలిపారు. సమగ్రమైన విచారణ కోసం దర్యాప్తు సంస్థలతో ఎయిర్?ఇండియా సహకరిస్తుందని తెలిపారు.

**కాక్‌పిట్‌లో ఇవే పైలట్ల ఆఖరి మాటలివే :** ఎయిర్‌ఇండియా విమాన ప్రమాదానికి సంబంధించి ఇటీవల ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో 15 పేజీల ప్రాథమిక నివేదికను విడుదల చేసింది. విమానం టేకాఫ్ అయ్యాక సెకన్ల వ్యవధిలో ఇంధన కంట్రోల్ స్విచ్‌లు ఆగిపోయినట్లు వెల్లడించింది. ఆ స్విచ్ ఎందుకు ఆఫ్ చేశావని ఒక పైలట్, మరో పైలట్‌ను ప్రశ్నించాడని రిపోర్ట్‌లో పేర్కొంది. తాను స్విచ్ ఆఫ్ చేయలేదని మరో పైలట్ సమాధానం ఇచ్చినట్లు పేర్కొంది. కాక్‌పిట్‌లో ఇవే పైలట్ల ఆఖరి మాటలని తెలిపింది.

**పైలట్లపై ఆరోపణలను ఖండించిన ఐసీపీఏ :** మరోవైపు అహ్మదాబాద్‌లో కూలిపోయిన ఎయిరిండియా విమాన పైలట్లపై వస్తున్న వార్తలపై ఇండియన్ కమర్షియల్ పైలట్స్ అసోసియేషన్ (ఐసీపీఏ) స్పందించింది. తాము తీసుకున్న శిక్షణకు అనుగుణంగా బాధ్యతాయుతంగా వ్యవహరించారని స్పష్టం చేసింది. సవాళ్ల సమయంలోనూ వారు సరిగానే వ్యవహరించారని, ఊహాగానాలతో వారిపై నిందలు వేయొద్దని అభిప్రాయపడింది. తుది నివేదిక వచ్చే వరకూ ఎటువంటి ఊహాగానాలను అంగీకరించబోమని చెప్పింది. అలాంటి ప్రచారాన్ని ఖండిం చాల్సిందేనని ఐసీపీఏ స్పష్టం చేసింది. విమానంలోని పైలట్ ఒకరు ఆత్మహత్యకు పాల్పడటంవల్లే ప్రమాదం జరిగిందని కొందరు చేస్తున్న ఆరోపణలను తప్పుబట్టింది. వీరితో పాటు ఎయిర్‌లైన్ పైలట్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (ఏఎల్‌పీఏ) కూడా స్పందించింది. ఎయిర్?ఇండియా విమాన ప్రమాదంపై జరుగుతున్న దర్యాప్తులో తాము భాగం కావాలని కోరుకుం టున్నామని వెల్లడించింది. అందుకుగల చట్టపరమైన అవకాశాలను పరిశీలిస్తున్నామని వివరించింది.ఇదే అంశంపై విమాన ప్రమాద దర్యాప్తు బ్యూరో మాజీ అధిపతి అరబిందో హాండా కీలక వ్యాఖ్యలు చేశారు.అహ్మదాబాద్‌లో ఎయిర్?ఇండియా విమాన ప్రమాదం మీద వచ్చిన ప్రాథమిక దర్యాప్తు నివేదికతోనే పైలట్ల పాత్రపై నిర్ధారణకు రావడం తొందరపాటే అవుతుందని తెలిపారు. తుది నివేదిక మాత్రమే కచ్చితమైన కారణాన్ని వెల్లడించగలదని అభిప్రాయపడ్డారు. దర్యాప్తును పారదర్శకంగా, పక్షపాతం లేకుండా పూర్తి చేయడానికి ఏఏఐబీని అనుమతించాలని సూచించారు. ఏఏఐబీలో ఉన్నప్పుడు 100కుపైగా విమాన ప్రమాదాలపై దర్యాప్తును నిర్వహించారు.

# దేశానికే ఆదర్శంగా తెలంగాణ అంగన్‌వాడీ కేంద్రాలు

మొదటిపేజీ తరువాయి - పోషకాహార ప్రణాళిక రూపొందిస్తామని మంత్రి సీతక్క వెల్లడించారు. పోషకాహార తెలంగాణ నిర్మాణం దిశగా సీఎం రేవంత్ రెడ్డి మార్గదర్శకత్వంలో భాగస్వామ్య పక్షాలతో సమావేశం నిర్వహించినట్లు వెల్లడించారు. నిపుణుల అభిప్రాయాలు, అనుభవాల ఆధారంగా పోషణ తెలంగాణ కోసం కార్యాచరణను రూపొందించి అమలు చేస్తామన్నారు. ఆరోగ్యవంతమైన తెలంగాణ నిర్మాణంలో అందరూ పాలుపంచుకోవాలని, సమిష్టి కృషితోనే పౌష్టిక తెలంగాణ సాధ్యపడుతుందని తెలిపారు. అంగన్ వాడీ లబ్ధిదారులకు రోజుకు 200 మిల్లీ లీటర్ల పాలు, కిశోర బాలికలకు పోషకాలతో కూడిన పల్లి, తృణధాన్యాల పట్టీలు, వారానికి రెండు సార్లు ఎగ్ బిర్యానీ అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని చెప్పారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో అంగన్ వాడీ కేంద్రాల్లో పోషకాలతో కూడిన ఎగ్ పంపిణీని నిలిపివేశారని సీతక్క చెప్పారు. నిపుణుల సలహాల మేరకు చిన్నారులు, గర్భిణీలు, బాలింతలు, కౌమార బాలికలు అన్ని వయసుల వారికి పౌష్టికాహారం అందించే అంశం పరిశీలనలో ఉందని చెప్పారు. తెలంగాణలో పోషకారలోపాన్ని అధిగమించేందుకు ఇప్పటికే చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు.

**వలస కూలీల పిల్లల కోసం మొబైల్ అంగన్ వాడీ సెంటర్లు**

ఇక నిర్మాణ సౌకర్యం లేని ప్రాంతాల్లో మొబైల్ అంగన్ వాడీలను ప్రవేశపెట్టబోతున్నట్లు మంత్రి వెల్లడించారు. నాక్, జేఎన్టీయూ వంటి సంస్థలు మోడల్స్ సిద్ధం చేస్తున్నారన్నారు. హైదరాబాద్‌లో వలస కూలీల పిల్లలకు పౌష్టికాహారం అందించేలా మొబైల్ అంగన్ వాడీలను నిర్వహిస్తామన్నార్లు. వారానికి కనీసంరెండు సార్లు ఆయా ప్రాంతాల్లో పోషకాహారాన్ని అందించనున్నామన్నారు. అంగన్ వాడీ కేంద్రాలను దత్తత తీసుకునేందుకు స్వచ్ఛంద సంస్థలు ఆసక్తి చూపాయని నేపథ్యంలో అవసరమైన ప్రోత్సాహక చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సందర్భంగా సీతక్క ప్రత్యేకంగా పోషన్ వాటిక కార్యక్రమం కింద నేషనల్ సీడ్స్ కార్పొరేషన్ ద్వారా ఆరు రకాల కూరగాయల విత్తనాలతో కూడిన సీడ్స్ కిట్ ను ఆవిష్కరించారు. మొదటి విడతలో 4500 అంగన్ వాడీ కేంద్రాలకు ఈ కిట్లు పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు.

# నీరు తేవడమంటే.. గ్లాస్‌లో సోడా పోసినట్లు కాదు

మొదటిపేజీ తరువాయి - రేషన్ కార్డు ఇవ్వ లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు. పేదవాడికి సన్న బియ్యం ఇచ్చి.. గుక్కెడు ముద్ద పెట్టాలని ఆలోచన సైతం గత ప్రభుత్వంలోని పెద్దలు చేయలేదని మండిపడ్డారు.సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గంలోని తిరుమలగిరిలో రేషన్ కార్డుల పంపిణి కార్యక్రమాన్ని సీఎం రేవంత్ రెడ్డి లాంఛనంగా ప్రారంభించారు. అలాగే పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఆయన రూ. 34. 20 కోట్ల విలువైన పనులు సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు.అనంతరం సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ హయాంలో రేషన్ షాపులు తెరవలేదని బెల్ట్ షాపులు తెరిచారంటూ వ్యంగ్యంగా అన్నారు. రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం ఇస్తుంటే.. ఓర్వ లేక తమ ప్రభుత్వంపై ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్నాయంటూ మండిపడ్డారు. రైతు పండించిన పంటను కొనుగోలు చేస్తున్నామని.. రైతు బోనస్ సైతం ఇస్తున్నామని చెప్పారు. రేషన్ కార్డు అంటే పేద వారి ఆత్మగౌరవం గుర్తింపు అని ఈ సందర్భంగా ఆయన అభివర్ణించారు. పేదల ఆకలి తీర్చే ఆయుధమే రేషన్ కార్డు అని పేర్కొన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మించిన ప్రాజెక్టుల వల్లే నేడు నల్గొండ జిల్లాకు నీళ్లు వస్తున్నాయని గుర్తు చేశారు.రైతులకు రూ.2 లక్షల రుణ మాఫీ చేస్తామని చెప్పామని ఈ హామీని తమ ప్రభుత్వం చేసి చూపించిందన్నారు. అయితే తమ ప్రభుత్వం రైతు భరోసా ఎగ్గొట్టిందంటూ దుష్ప్రచారం చేశారని ప్రతిపక్షాలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కానీ కేవలం తొమ్మిది రోజుల్లోనే రైతులకు రైతు భరోసా నగదు అందించామన్నారు. ధాన్యం ఉత్పత్తిలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం అగ్రస్థానంలో ఉందని తెలిపారు.18 నెలల్లో మహాలక్ష్మీ పథకంలో భాగంగా ప్రవేశపెట్టి మహిళల ఉచిత బస్సు ప్రయాణానికి రూ. 6, 500 కోట్లు ఖర్చు అయిందని వివరించారు. తమ ప్రభుత్వం కొలువు తీరి రెండేళ్లు పూర్తయ్యే సరికి 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. కేసీఆర్ కట్టిన కాళేశ్వరం.. ఆయన హయాంలోనే కూలేశ్వరం అయ్యిందని ఎద్దేవా చేశారు. కూలేశ్వరం ప్రాజెక్టు దగ్గరే వారిని ఉరి తీసినా తప్పు లేదన్నారు. ప్రాజెక్టులపై చర్చకు సిద్ధమా? అంటూ బీఆర్ఎస్ నేతలకు ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి సవాల్ విసిరారు.

మూడు అడుగులున్న స్థానిక నేత ఎగిరెగిరి పడుతున్నారని ఎద్దేవా చేశారు. పదేళ్లు అవకాశం ఇచ్చినా తుంగతుర్తికి నీళ్లు ఎందుకు తేలేదంటూ మాజీ మంత్రి జగదీష్ రెడ్డిని సీఎం సూటిగా ప్రశ్నించారు. తుంగతుర్తికి నీరు తేవడమంటే.. గ్లాస్‌లో సోడా పోసినట్లు కాదంటూ బీఆర్ఎస్ నేతకు ఈ సందర్భంగా చురకలంటించారు. దొర ముందు చేతులు కట్టుకుని గ్లాస్‌లో సోడా పోయడమే నీకు తెలుసంటూ మాజీ మంత్రి జగదీష్ రెడ్డిపై మండిపడ్డారు.సొంత మండలానికి ఎమ్మార్వో, ఎంపీడీవో ఆఫీస్‌లే కాదు.. పోలీస్ స్టేషన్ సైతం తెచ్చుకోలేని ఘనత బీఆర్ఎస్ నేతలదంటూ వ్యంగ్యంగా అన్నారు. పోరాట యోధులను అందించిన గడ్డ నల్గొండ అని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి అభివర్ణించారు. నాడు గంజికి లేని మూడు అడుగుల నాయకుడు.. నేడు బెంజి కార్లలో తిరుగుతున్నారంటూ జగదీశ్వర్ రెడ్డిపై వ్యంగ్య బాణాన్ని సీఎం రేవంత్ రెడ్డి సంధించారు. తెలంగాణలో కొత్తగా 3. 58 లక్షల రేషన్ కార్డుల పంపిణీ పంపిణి చేస్తున్నట్లు వివరించారు. కొత్త రేషన్ కార్డుల ద్వారా 11.3 లక్షల మందికి లబ్ధి చేకూరతుందన్నారు. తెలంగాణలో మొత్తం 95. 56 లక్షల మంది రేషన్ కార్డులు అందుకున్నారని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి విపులీకరించారు.

# శ్రీశైలం జలాశయానికి ఒక్కసారిగా తగ్గిన వరద

మొదటిపేజీ తరువాయి - క్యూసెక్కులు, ఎడమ గట్టు విద్యుత్ కేంద్రం నుంచి 35,315 క్యూసెక్కులు, కుడిగట్టు విద్యుత్ కేంద్రం నుంచి 33,144 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. ఒక స్పిల్ వే గేటు ఎత్తి 27,203 క్యూసెక్కులు నాగార్జునసాగర్‌కు విడుదల చేస్తున్నారు. శ్రీశైలం పూర్తి స్థాయి నీటి మట్టం 885 అడుగులు కాగా ప్రస్తుతం 883 అడుగులకు చేరింది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 215 టీఎంసీలు కాగా ప్రస్తుతం 205 టీఎంసీలుగా నమోదైంది.శ్రీశైలం జలాశయానికి ఒక్కసారిగా తగ్గిన వరద – 883 అడుగులకు చేరిన నీటిమట్టం సాగునీటి కాలువకు గండి : మరోవైపు శ్రీకాకుళం జిల్లా వంశధార గొట్టా బ్యారేజీ నుంచి ఎడమ కాలువ ద్వారా విడుదలయ్యే సాగునీటి కాలువకు గండి పడింది. దీంతో నీరు సమీపంలోని పంట పొలాల్లోకి ప్రవహిస్తోంది. సాగు నీరు వృథా అవుతుండటంతో అధికారులు ఎడమ కాలువ గేట్లు మూసివేశారు. కాలువ గండిని పూడ్చేందుకు చర్యలు చేపట్టారు.ఎప్పుడూలేని విధంగా : అయితే సాధారణంగా ఆగస్టు ఆఖరు నాటికి లేదంటే సెప్టెంబరులో గానీ శ్రీశైలం జలాశయం గేట్లు ఎత్తుతుంటారు. ఈ ఏడాది ఎగువన జూన్ నుంచి వర్షాలు సమృద్ధిగా కురవడంతో వరద ప్రవాహం భారీగా ఉంది. జూన్ 1 నుంచి ప్రారంభమైన నీటి సంవత్సరంలో జులై 5 వరకు శ్రీశైలం జలాశయంలోకి 125 టీఎంసీల ప్రవాహం వచ్చింది. గత 15 ఏళ్ల సగటు ఈ కాలవ్యవధికి 12.26 టీఎంసీలే. దాంతో ఎప్పుడూ లేనట్లు జులై తొలి వారంలోనే శ్రీశైలం నీటిని విడుదల చేశారు. గతేడాది జులై 30న గేట్లు ఎత్తగా, ప్రస్తుతం దానికి మూడు వారాల ముందే జులై 8న గేట్లు ఎత్తటం విశేషం. కృష్ణమ్మ పరవళ్లు తొక్కుతూ దిగువకు ప్రవహించే అద్భుతమైన దృశ్యాలను చూసేందుకు ఏటా వేల మంది వస్తుంటారు. కానీ ఈసారి జులై మొదట్లోనే గేట్లు ఎత్తడంతో పర్యాటకులు పెద్దసంఖ్యలో వచ్చారు.రాయలసీమ రతనాల సీమ : జులై 8న శ్రీశైలంలో పర్యటించిన సీఎం చంద్రబాబు కృష్ణమ్మకు జలహారతి ఇచ్చి జలాశయం గేట్లను ఎత్తి సాగర్?కు నీటిని విడుదల చేశారు. తన జీవితంలో ఆరోజు చాలా సంతోషకరమైన రోజు అని చంద్ర బాబు పేర్కొన్నారు. జులై తొలివారంలోనే శ్రీశైలం నిండటం శుభపరిణా మమని తెలిపారు. పైనుంచి వచ్చిన జలాలతో ప్రాజెక్టు నిండుగా ఉందన్నారు. శ్రీశైలం మల్లన్నకు ప్రత్యేక పూజలు నిర్వహిఁచానని రాయలసీమ రతనాల సీమ కావాలని ఆయణ్ని ప్రార్థించినట్లు చెప్పారు. మల్లన్న ఆశీస్సులతో రాయలసీమ సుభిక్షంగా ఉంటుందని వెల్లడించారు. జలాలే మన సంపద వాటితోనే రైతుల కష్టాలు తీరతాయని సాగునీటి ప్రాజెక్టులే ఆధునిక దేవాలయాలని ముఖ్యమంత్రి అభివర్ణించారు.

# దిల్లీలో తెలుగు రాష్ట్రాల సీఎంల భేటీ!

మొదటిపేజీ తరువాయి - సీఎంలు 16వ తేదీ దిల్లీలోనే ఉంటారు. ఈ తరుణంలో కేంద్ర జలశక్తి మంత్రిత్వశాఖ సమావేశానికి ఇద్దరూ వచ్చేందుకు వీలవుతుందీ, లేనిదీ తెలియజేయాలని సమాచారం పంపించింది. అలాగే చర్చించాల్సిన జల అంశాలకు చెందిన అజెండా వివరాలను కూడా ముందుగానే తమ మంత్రిత్వశాఖకు పంపాలని కూడా సూచించింది. ఈ ఏడాది ఫిబ్రవరి 20వ తేదీన కేంద్ర జలశక్తిశాఖ మంత్రి సీఆర్ పాటిల్‌తో ముఖ్యమంత్రి చంద్రబాబు దిల్లీలో భేటీ అయ్యారు. పోలవరం ఎడమ, కుడి కాలువల నిర్మాణానికి చేసిన ఖర్చును రీయింబర్స్ చేయాలని, పోలవరం ప్రాజెక్టును యుద్ధప్రాతిపదికన పూర్తి చేయడానికి అవసరమైన సహాయ సహకారాలు అందించాలని కోరుతూనే పోలవరం– బనకచర్ల లింక్ ప్రాజెక్టు ప్రతిపాదనలను కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్‌కు వివరించారు. ఈ ప్రాజెక్టు ద్వారా 200 టీఎంసీల వరద నీరు గోదావరిలోని పోలవరం నుంచి బనకచర్లకు పంపేందుకు లింక్ కెనాల్ ఏర్పాటుపై చర్చించారు. ఈ ప్రాజెక్టు పూర్తి అయితే ఏపీ కరువు రహితంగా మారడంతో పాటు 80 లక్షల మందికి తాగునీరు అందిస్తుందని వివరించారు.3 లక్షల హెక్టార్ల నూతన ఆయకట్టు ఏర్పడుతుందని అన్నారు. 9.14 లక్షల హెక్టార్లకు ఆయకట్టు స్థిరీకరణ జరుగుతుందన్నారు. 20 టీఎంసీలు నీరు పరిశ్రమలకు అందించగలుగుతామని సీఎం చంద్రబాబు అప్పుడు పేర్కొన్నారు. ఆ తర్వాత పోలవరం– బనకచర్ల అనుసంధానం ప్రాజెక్టు విషయంలో తెలంగాణ రాష్ట్రానికి చెందిన కొందరు నేతలు అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ వస్తున్నారు. ఈ ప్రాజెక్టుపై తెలంగాణకు ఉన్న అనుమానాలు నివృత్తి చేయాలని సీఎం చంద్రబాబు ఇటీవల జరిగిన క్యాబినెట్ సమావేశంలో మంత్రులు, నేతలకు సూచించారు.తెలంగాణాలో అనుమతులు లేకుండా ఎన్నో ప్రాజెక్టులు చేపట్టినా అభ్యంతరం చెప్పలేదని, పోలవరం–బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టుపై రాజకీయం కోసమే తెలంగాణలో కొందరు అభ్యంతరాలు చెబుతున్నారని, ప్రజలకు వాస్తవాలు వివరిద్దామని చంద్రబాబు అన్నారు. తెలంగాణ సీఎం కూడా బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు విషయంలో ఏపీతో చర్చలు జరుపుతామని పేర్కొన్న తరుణంలో కేంద్ర జలశక్తిమంత్రి వద్ద జరగనున్న సమావేశానికి ఎంతో ప్రాధాన్యం ఏర్పడింది.ఇరు రాష్ట్రాల నీటి వాటాల అంశాలపైనా చర్చ జరిగే వీలుంది. పోలవరం–బనచర్ల అంశాలతోపాటు కృష్ణ, గోదావరి బోర్డు గురించి కూడా చర్చకు వచ్చే వీలుంది. ఇవే కాకుండా ఇరు రాష్ట్రాలు ఏయే విషయాలను అజెండాలో పొందుపరిస్తే వాటిని ప్రాధాన్య ప్రకారం కేంద్రజలశక్తి మంత్రిత్వశాఖ చర్చకు తీసుకునే అవకాశం ఉంది.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY తెలుగు దినపత్రిక
మంగళవారం 15 - 07 - 2025

## మొద్దు సదానందం పార్థివ దేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించిన బిఆర్ఎస్ పట్టణ నాయకులు



**నర్సంపేట తెలంగాణ సేన** :నర్సంపేట మున్సిపాలిటీ 9వ వార్డు బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మొద్దు వేణు గారి తండ్రి మొద్దు సదానందం నిన్న మరణించగా వారి పార్థివ దేహానికి పూల మాల వేసి నివాళులర్పించిన ఆర్ఎస్ఎస్ రాష్ట్ర మాజీ డైరెక్టర్ రాయిడి రవీందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ సర్పంచ్ నల్ల మనోహర్ రెడ్డి పట్టణ పార్టీ అధ్యక్షులు నాగెల్లి వెంకటనారాయణ గౌడ్, బిఆర్టియు జిల్లా అధ్యక్షులు గోనె యువరాజు, పట్టణ పార్టీ ముఖ్య నాయకులు నాగిశెట్టి ప్రసాద్, మండల శ్రీనివాస్, రాయిడి దుష్యంత్ రెడ్డి , చుక్క అనిల్, మంద ప్రసాద్, రాయరాకుల సారంగం, కడారి కుమారస్వామి, మద్దెల సాంబయ్య లు తెలిపారు.

## ప్రాణ నష్టం జరిగే వరకు స్పందించరా...

### విద్యుత్ అధికారులు స్పందించి పోలును సరి చేయండి..



**లోకేశ్వరం. జులై 14 (తెలంగాణ సేన న్యూస్ న్యూస్) :** బాసర్ రా నుండి భైంసా వెళ్లే మార్గ మధ్య లో కరెంట్ స్థంభల దుస్థితి చాలా చోట్ల ఇలా కన బడుతూ ఉంది అసలే నల్లరేగడి భూములు ఆ భూమిలో మొదట కాంక్రిట్ మాల్ వేసి స్థంభం వేయాలి కాని అలా మొక్కు బడిగా పాతేసినట్టున్నారు! గాలికి పడిపోయేలా వంకరగా తాయారు అయ్యాయి. గాలులకి పడిపోతే జరగబోయే నష్టలకి ఎవరు భాద్యత వహింస్తారు నష్టం జరగకుండా ముందస్తూ జాగ్రత్తలు తీసుకోవాలని మనవి.వ్యవసాయ రైతులు కోరుతున్నారు. విద్యుత్ అధికారులు స్పందించి మరమ్మత్తులు చేయండి.

## సమస్యలు పరిష్కరించండి

### రాజ్యసభ ఎంపీ ఆర్ కృష్ణయ్య



**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్ ,జూలై 14 :** విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని ,ప్రభుత్వం ముఖ్య కార్యదర్శి రామకృష్ణారావు, మంత్రి వాకిటి శ్రీహరి లను రాజ్యసభ ఎంపీ ఆర్ కృష్ణయ్య కోరారు. సందర్భంగా ఆర్ కృష్ణయ్య ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పల్ల గొర్ల మోదీ రాందేవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం నుంచి వచ్చే 303.62 కోట్ల రూపాయలు కంటోన్మెంట్ ప్రజలకే చెందాలి

### ఎమ్మెల్యే శ్రీగణేష్ ..



**కంటోన్మెంట్, తెలంగాణ సేన న్యూస్ 14 :** సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ కంటోన్మెంట్ బోర్డు సీఈవో మధుకర్ నాయక్ తో ప్రత్యేకంగా భేటీ అయ్యి నియోజకవర్గం లోని పలు సమస్యలపై చర్చించారు. ఈ నేపథ్యంలో పలు అంశాలను ఎమ్మెల్యే సీఈఓ దృష్టికి తీసుకెళ్లి చర్చించారు. ప్రధానంగా మర్రి రాంరెడ్డి కాలనీలో వర్షాకాలం నేపథ్యంలో ఎగువ ప్రాంతం నుండి వచ్చే నీటితో ముంపునకు గురవుతున్న తరుణంలో ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం నుంచి వచ్చే 303.62 కోట్ల రూపాయలలో ఈ నాలా విస్తరణ పనులు చేర్చి ముంపు ప్రాంతాలకు విముక్తి కలిగించాలని అన్నారు. దోబీ ఘాట్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ విషయంలో తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీకి కంటోన్మెంట్ నుండి ఇచ్చే లేఖను త్వరగా ఇవ్వాలని కోరారు. స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్స్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం నుండి చేసే అభివృద్ధి పనుల విషయంలో కంటోన్మెంట్ బోర్డు ఎన్ఓసి విధానాన్ని సడలించాలని కోరారు. కంటోన్మెంట్ నియోజకవర్గంలో వెటర్నరీ హాస్పిటల్ లేనందున ఒక వెటర్నరీ హాస్పిటల్ ఏర్పాటు చేయాలని సీఈవో ను కోరారు.

## అభివృద్ధి కార్యక్రమంలో మహబూబ్‌నగర్ జిల్లా ఎంపీ అరుణ



**తెలంగాణ సేన, మహబూబ్ నగర్ జులై 14 :** మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల నియోజకవర్గం మిడ్జిల్ మండలం లో పలు అభివృద్ధి కార్యక్రమంలో డీకే అరుణమ్మ పాల్గొన్నారు మిడ్జిల్ గ్రామంలో సుమారు 7 లక్షలతో అభివృద్ధి పనులకు శ్రీకారం చేశారు. 7 లక్షల తన ఎంపీ నిధులతో నూతనంగా నిర్మించిన ఆర్కో వాటర్ ప్లాంట్ ను స్థానిక పార్టీ నాయకులతో కలిసి లాంచ్ లంగా ప్రారంభించిన డీకే అరుణ అనంతరం స్థానిక బిజెపి నేతలతో కలిసి మొక్కలు మిడ్జిల్ స్వర తోముఖ్య అభివృద్ధి లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని ఎంపీ డీకే అరుణ అన్నారు ప్రజా సమస్యల పరిష్కారంతో శక్తివంచి లేకుండా కృషి చేస్తానని భరోసా ఇచ్చారు మిడ్జిల్ మండలం ఇచ్చిన మాట నిలబెట్టుకుంటామని హామీ ఇచ్చారు అనంతరం ఇటీవలనే అనారోగ్యంతో మృతి చెందిన మాజీ సర్పంచ్ వెంకటరెడ్డి కుటుంబాన్ని పరామర్శించారు వెంకట్ రెడ్డి కుటుంబ సభ్యులకు ఓదార్చి ధైర్యం చెప్పారు వెంకటరెడ్డి పవిత్ర ఆత్మకు శాంతి చేకూర్చాలని ఆమె ఆకాంక్షించారు ఎంపీ తోపాటు వెంకటరెడ్డి కుటుంబ సభ్యులను స్థానిక బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ఆర్జీల ను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

### ప్రజావాణి కార్యక్రమంలో

### అదనపు కలెక్టర్ లు వీరారెడ్డి భాస్కరరావు



భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్, జూలై 14 : ప్రజల ఆర్జీల ను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి అని, అదనపు రెవెన్యూ, స్థానిక సంస్థల కలెక్టర్ లు వీరారెడ్డి, భాస్కర రావులు సూచించారు. సోమవారం ప్రజావాణి అర్జీలకు సత్వర పరిష్కార చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో వివిధ ప్రాంతాల ప్రజల 70 అర్జీలను,జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి , స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు కలసి అర్జీలను స్వీకరించారు. సంబంధిత అధికారులు దరఖాస్తులను పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించాలన్నారు. అందులో రెవిన్యూ శాఖ 57,జిల్లా పంచాయతీ శాఖ 3, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ 3,సర్వే ల్యాండ్స్ 2, కోపరేటివ్ , ఎలక్ట్రిసిటీ, మున్సిపాలిటీ, జిల్లా సంక్షేమ శాఖ, సివిల్ సప్లై శాఖలకు ఒక్కొకటి చొప్పున వచ్చాయని తెలియజేశారు. వివిధ శాఖలకు వచ్చిన దరఖాస్తులను తక్షణమే పరిశీలించి ప్రజల సమస్యలు పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ శోభా రాణి, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి నాగిరెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి సునంద, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# పేదలకు ఇండ్ల స్థలాలు మంజూరు తో పట్టాలు ఇవ్వాలి

### కొలనుపాక లో ఆమరణ నిరాహార దీక్ష

### సర్వే నెంబర్ 8 ప్రభుత్వ భూమిని పేదలకు పెంచాలి

### సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్



**భువనగిరి ప్రతినిధి తెలంగాణ సేన న్యూస్,జూలై 14 :** పేదలకు ఇండ్ల స్థలాలు మంజూరీ చేసి, వెంటనే పట్టా ఇవ్వాలని డిమాండ్ చేస్తూ, సిపిఐ ఆధ్వర్యంలో ఆమరణ నిరాహార దీక్ష చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. ఆలేరు మండలం, కొలనుపాక గ్రామ సర్వేనెంబర్ 8, ప్రభుత్వ ఖాళీ స్థలములో అర్హులైన నిరుపేదలకు ఇంటి స్థలాలను ఇవ్వాలని కోరారు. భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) కొలనుపాక గ్రామ శాఖ, ఆలేరు మండల సమితి ఆధ్వర్యంలో భూపోరాటం చేసి ఎర్ర జెండాలను పాతినట్లు తెలిపారు. రెవెన్యూ అధికారులు తొలగింపు పై ఆక్షేపణ వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ హాయాంలో పేదలకు ఇండ్ల పట్టాలు ఇస్తామని కాలయాపన చేసింది అని, రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ లు ఇంత వరకు ఇండ్ల స్థలాలు పేదలకు ఇవ్వలేదు అని తెలిపారు. స్థలాన్ని అర్హులైన పేదలకు పంపిణీ చేసి న్యాయము చేయాలని కోరారు.

మీ ఆధ్వర్యంలో పేదలకు ఇండ్ల పట్టా పంచితే సంతోషిస్తాము అని, లేనియెడల మరోసారి అదే స్థలములో ఎర్రజెండాలను పాతి పేదలకు ఇండ్ల స్థలాలు ఇచ్చి, వెంటనే ఇండ్ల పట్టాను మంజూరీ చేసి, ఇందిరమ్మ కట్టించి ఇవ్వాలని "సిపిఐ మండల, గ్రామశాఖ పక్షాన ఆమరణ నిరాహార దీక్ష చేపట్టారు. చొరవ తీసుకొని అట్టి ప్రభుత్వ స్థలాన్ని సందర్శించి, పేదలకు ఇండ్ల స్థలాలు పంచాలని డిమాండ్ చేశారు.సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ,ఆలేరు నిర్మాణ బాధ్యులు కామ్రేడ్ చెక్క వెంకటేష్ , ప్రజానాట్యమండలి జిల్లా ఉపాధ్యక్షులు పోతు ప్రవీణ్ వ్య.కా.స. జిల్లా ఉపాధ్యక్షులు కామ్రేడ్ చౌడబోయిన పరుషరాములు రైతు సంఘం మండల అధ్యక్షులు కామ్రేడ్ తెడ్డు అంజనేయులు వ్య.కా.స. మండల నాయకులు క్లర్ కార్యాలయము కామ్రేడ్ దార ఓదయ్య ,ఆలేరు సిపిఐ మండల కార్యదర్శి కామ్రేడ్స్ చౌడబోయిన కనకయ్య, సిపిఐ కొలనుపాక గ్రామశాఖ కార్యదర్శి కామ్రేడ్ పొన్నబోయిన రవి పాల్గొన్నారు.

# పరిశీలించి పరిష్కరించాలి

### పాత రికార్డుల ఆధారంగా క్షుణ్ణంగా అధ్యయనం

### గుండాల తహసిల్దార్ కార్యాలయంలో రెవెన్యూ సదస్సులో

### కలెక్టర్ హనుమంతరావు



**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్ ,జూలై 14. :** భూ.భారతి, రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను పాత రికార్డుల ఆధారంగా క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలి కలెక్టర్ హనుమంత రావు సూచించారు. సోమవారం గుండాల మండల తహసీల్దార్ కార్యాలయం రెవిన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించారు. సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... భూభారతి, రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను పరిష్కారం అయ్యే సమస్యలను త్వరగా పరిష్కరించి పూర్తి చేయాలన్నారు. దరఖాస్తులను పరిశీలిస్తూ లావణ్య పట్టాను పాత రికార్డుల ఆధారంగా క్షేత్రస్థాయిలో పరిశీలించాక క్లియర్ చేయాలన్నారు. రెవెన్యూ సదస్సులో వచ్చిన ప్రతిదాస్తును భూభారతిలో నమోదు చేయాలన్నారు. దరఖాస్తుదారులకు వెంటనే నోటీసులు దారి చేయాలన్నారు. పెండింగ్ లేకుండా పరిష్కరించి ఎప్పటికప్పుడు డిస్పోజ్ చేయాలన్నారు. అనంతరం గుండాల మండలంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణలు ఎంత వరకు పూర్తయ్యాయని కలెక్టర్ ఎంపీడీవో ను అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి మా గ్రామంలో ఇసుక కావాలి అని ఒక వచ్చి అడగగా వాళ్ల గ్రామానికి కలెక్టర్ మోటకొండూర్ మండలం దగ్గరగా ఉంటుంది అని తెలుసుకొని మోటకొండూర్ మండల తహసీల్దార్ తో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామన్నారు. సిమెంట్ అధిక ధరకు అమ్ముతున్నారని తెలుసుకొని సంబంధిత డీలర్ ని పిలిచి సిమెంటు ఫ్యాక్టరీ సేల్స్ మేనేజర్ తో మాట్లాడి తక్కువ ధరకు ఇవ్వాలని తెలిపారు. పేద ప్రజలకు సహాయం చేస్తే ఎంతో మేలు జరుగుతుందన్నారు. కార్యక్రమంలో సంబంధిత అధికారులు ఉన్నారు.

# ఇంటి నిర్మాణ సామాగ్రిని తక్కువ ధరకు సరఫరా చేయాలి

### అదనపు కలెక్టర్ లు వీరారెడ్డి, భాస్కరరావు లు



**భువనగిరి ప్రతినిధి ,తెలంగాణ న్యూస్, జూలై 14 :** ఇందిరమ్మ ఇంటి నిర్మాణాల ఇందిరమ్మ ఇంటి నిర్మాణ సామాగ్రిని తక్కువ ధరలకు సరఫరా చేయాలని రెవెన్యూ, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లు వీరారెడ్డి ,భాస్కరరావు ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లో జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన ఇటుక బట్టి యజమానులు, ఇసుక సరఫరా డీలర్ లు ,మేస్త్రీలు సిమెంటు విక్రయ డీలర్ లు ,స్టోన్ క్రషర్స్,ఐరన్ స్టీల్ షాపులు యజమానులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇటుక, ఇసుక, కంకర, ఇనుము,సిమెంట్ తదితర మెటీరియల్ సాధ్యమైనంత వరకు తక్కువ ధరలకు సరఫరా చేయాలని ఆదేశించారు.పేద ప్రజలు ఇందిరమ్మ ఇండ్లు కట్టుకోవడానికి సంబంధిత యాజమానులు, డీలర్లు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు అవసరమైన మెటీరియల్ తక్కువ ధరలకు ఇచ్చి సహకరించాలన్నారు. ఆయా మండలాలా ఆర్టీవో,తహసిల్దార్, ఎం.పి.డి. ఓ , సంబంధిత అధికారుల సమక్షంలో అందరూ తీర్మానం చేసిన రేటుకు అమ్మే విధంగా చూడాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం పేదలకు ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారులకు, రూ 5 లక్షలు మంజూరు చేస్తున్నందున తదనుగుణంగా నిర్ణిత ఖర్చులో మెటీరియల్ కొనుక్కోవాల్సి వస్తుందని అన్నారు. ఇంటి నిర్మాణం కొరకు అవసరమైన మెటీరియల్ ను లబ్ధిదారులకు వీలైతే అప్పు ఇచ్చి ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు సహకారం అందించాలన్నారు. బేస్మెంట్ పూర్తయిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రతి సోమవారం లక్ష రూపాయలు జమ చేయడం జరుగుతుందన్నారు. మేస్త్రిలు కూడా వీలైనంత తక్కువ ధరకే పేద ప్రజలకు ఇల్లు కట్టాలని సూచించారు. పేద కుటుంబాల ఇండ్ల నిర్మాణం కోసం సహాయం చేస్తే ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. మేస్త్రీలు కూడా మీ వంతు సహకారం అందించాలన్నారు. సమావేశంలో భువనగిరి ఆర్టీవో కృష్ణారెడ్డి, హౌసింగ్ బిడి విజయసింగ్, ఏడి మైనింగ్ , తదితర శాఖల అధికారులు గృహ నిర్మాణ సామాగ్రి సరఫరా వ్యాపారులు పాల్గొన్నారు.

## కబ్జా భూమిని స్వాధీన పరచుకుని బోర్డు ఏర్పాటు చేయండి

### తహసిల్దార్ ను ఆదేశించిన అదనపు రెవిన్యూ కలెక్టర్ వీరారెడ్డి




**భువనగిరి ప్రతినిధి,తెలంగాణ సేన న్యూస్,జూలై 14 :** కప్రాయిపల్లి లో కబ్జాకు గురైన గ్రామ కంఠం భూమిని స్వాధీన పరుచు కోవాలని పోచంపల్లి తహసిల్దార్ ను అదనపు రెవిన్యూ కలెక్టర్ వీరారెడ్డి ఆదేశించారు. సోమవారం ప్రజావాణిలో రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ సమర్పించిన వినతి పత్రం కాపీని కలెక్టర్ కు పంపించిన సందర్భంగా అదనపు కలెక్టర్ పోచంపల్లి మండలం కప్రాయి పల్లి గ్రామం కంఠం భూమిని కబ్జా విషయమై కడీలను, ఫెన్సింగ్ తొలగించి ,బోర్డు ఏర్పాటు చేయాలని సూచించారు.1000 గజాల గ్రామ కంట భూమిని అక్రమంగా కబ్జా చేసిన విషయమై అధికారులకు ఫిర్యాదు చేసిన సందర్భంగా ఎస్సీ మాల కులస్తుల పై హత్యాయత్నానికి పాల్పడిన సందర్భంలో విషయంలో కేసు నడుస్తున్నది రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ దృష్టికి తీసుక పోయినందున స్పందించారు. ఆ క్రమంలో కలెక్టర్ కు పంపిన ఫిర్యాదు లేక ఆధారంగా విషయమై ఆదేశించారు.

## స్వర్ణ గిరిలో ఘనంగా తిరువీధి ఉత్సవ సేవ



**భువనగిరి ప్రతినిధి ,తెలంగాణ న్యూస్, జూలై 14 :**స్వర్ణ గిరి వెంకటేశ్వర దివ్య క్షేత్రంలో సోమవారం తిరువీధి ఉత్సవ సేవ ఘనంగా నిర్వహించారు. కలియుగ ప్రత్యక్ష దైవమైన వెంకటేశ్వరుడి కి ప్రాతః కాలంలో అర్చక స్వాములు సుప్రభాత సేవను విశేషంగా నిర్వహించారు .సుప్రభాతసేవ అనంతరం శ్రీ మహాలక్ష్మి అమ్మవారు, ముప్పది మూడు కోట్ల దేవతలు కొలువుతీరినట్టి గోపృష్ట దర్శనాన్ని చేయించడం జరిగింది అనంత నామధేయుడు స్వామికి మని మయ శోభిత స్వర్ణాభరణాలతో పరిమళభరిత పుష్పమాలలతో శోభాయమానంగా అలంకరించి సహస్ర నామార్చన సేవను , లోక కళ్యాణం కొరకు సుదర్శన నరసింహ హవనం నిర్వహించారు. జగదేక చక్రవర్తి పద్మావతి గోదాదేవి సమేత వెంకటేశ్వరుడి.కి పట్టు పీతాంబరాలు ధరింపజేసి సువర్ణభరిత వజ్రాభరణాలతో,సుగంధ భరిత పుష్పమాలలతో అలంకరించి అర్చక స్వాములు స్వామివారి విశిష్ట కళ్యాణ మహోత్సవాన్ని శ్రీవారి వైభవోత్సవ మండపంలో వేదమంత్రాలతో మంగళ ధ్వనుల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు కల్యాణమహోత్సవాన్ని తిలకిస్తూ దివ్యానుభూతిని పొందారు. ఆది మధ్యాంతరహితుడైన స్వర్ణగిరీష్యుడిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ భక్తు జనులు గోవింద నామస్మరణలతో మేళతాళ మృదంగ మంగళ వాయిద్య ధ్వనుల మధ్య తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్త జనులకు దర్శనమిచ్చారు.అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో అర్చించి కర్పూర మంగళహారతులు సమర్పించారు.భక్తులు నయనానందకరంగా స్వామివారిని దర్శించుకున్నారు.

## కేంద్ర మంత్రి బండిని సన్మానించిన వెంకన్న



**భువనగిరి ప్రతినిధి ,తెలంగాణ సేన న్యూస్ ,జూలై 14 :** కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ను స్టేషన్ ఘన్ పూర్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నియోజకవర్గ బిజెపి అభ్యర్థి పెరుమాళ్ళ వెంకటేశ్వర్లు కలిశారు . సోమవారం ఢిల్లీలో కలిసిన సందర్భంగా ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఆయనతో పాటు కోమల్ల బూత్ అధ్యక్షుడు వల్లాల శ్రీనివాస్ పాల్గొన్నారు.


## సీఎం సహాయనిధి చెక్కుల అందజేత



**ముధోల్:14జూలై(తెలంగాణ సేన న్యూస్.) :** ముధోల్:మండల కేంద్రంతోపాటు మండ లంలోని గన్నోర,చించాల గ్రా మాలకు వివిధ అనారోగ్య కార ణాలతో దరఖాస్తు చేసుకున్న వారికి మంజూరైన సీఎంఆర్ ఎఫ్ చెక్కులను బీజేపీ నాయ కులు సోమవారం అందజే శారు. మండల కేంద్రానికి చెం దిన కందోళ్ల రమేష్ కు రూ.30 వేలు, మండలంలోని గన్నోర, చించా ల గ్రామాలకు చెందిన దొనకం టి గంగవ్వ రూ. .48వే లు,దాస రి భీమెంధర్ కు రూ .26500ల చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భం గా నా యకులు మాట్లాడుతూ ఎమ్మె ల్యే పవార్ రామారావు పటేల్ చొరవతో సీఎంఆర్ఎఫ్ సహా య నిధి ద చెక్కులను మంజూరయ్యాయని అన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు తాటివార్ రమేష్, లక్ష్మి నారాయణ,మో హన్ యాదవ్, గట్టుపల్లి భీ మేందర్, గ్రామస్తులు యోగేష్ లక్ష్మణ్ శంకర్ దశరథ్ తో పా టు తదితరులున్నారు..

## నిరుపేదలకు వరం ఇందిరమ్మ ఇండ్లు చిట్కుల శివారెడ్డి

### పేద ప్రజలకు అండగా కాంగ్రెస్



**తెలంగాణసేన, జూలై 14 :** నిరుపేదలకు వరం ఇందిరమ్మ ఇండ్లు అని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు చిట్కుల శివారెడ్డి అన్నారు సోమవారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం బెజుగామ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు చిట్కుల శివారెడ్డి మాట్లాడుతూ ప్రజా సంక్షేమ పాలన కాంగ్రెస్ పార్టీకే సాధ్యమని నిరుపేదల సొంతింటి కల ఇందిరమ్మ ఇండ్లతో సహకారం అవుతుందని, ఇందిరమ్మ ఇండ్లు సాంక్షన్ అయినవారు త్వరితగతిన ఇండ్లను నిర్మించుకోవాలని ప్రతి నెల మొదటి సోమవారం రోజు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పర్యవేక్షించడం జరుగుతుందని, దశలవారీగా ఇందిరమ్మ ఇండ్లు వస్తాయని, మొదటి విడత వచ్చిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు సంతోషంగా ఉన్నారని ఇంకా రాని వారికి త్వరలో ఇందిరమ్మ ఇండ్లు వస్తాయని అన్నారు గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి సారధ్యంలో గజ్వేల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయభేరి మోగిస్తుందని, సిద్దిపేట జిల్లా మొత్తం కాంగ్రెస్ పార్టీ హవా కొనసాగుతుందని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయడానికి కాంగ్రెస్ శ్రేణులు సిద్ధం కావాలని అన్నారు ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏ ఈ శ్రీనివాస్, కార్యదర్శి సంతోష్ రెడ్డి, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
తెలుగు దినపత్రిక
మంగళవారం 15 - 07 - 2025

# భారతీయ సంస్కృతి సంప్రదాయాలు పాటించడం మనందరి బాధ్యత

## కన్నుల పండుగగా హౌసింగ్ బోర్డ్ కాలనీ వారి ఆషాడమాస వన బోజనాలు



**తెలంగాణ సేన/14 జూలై/మహబూబాబాద్ అర్బన్ :** హౌసింగ్ బోర్డ్ కాలనీ రిజిస్టర్ సొసైటీ సభ్యులందరూ ఆదివారం నాడు ఆషాడ మాస వన భోజన కార్యక్రమం బంగారు గూడెం లో ఉన్నటువంటి చందా రవికిరణ్ మామిడి తోటలో జరుపుకోవడం జరిగినది ఇట్టి కార్యక్రమమును సంతోషంగా ఆహ్లాదంగా ఉత్సవంగా కాలనీ సభ్యులందరూ జరుపుకోవడం జరిగినది పూర్వకాలం నుండి ఈ ఆషాడ మాసం లో వనభోజనాల కార్యక్రమము జరుగుతుంది హౌసింగ్ బోర్డ్ కాలనీలో ఉన్నటువంటి కుటుంబాలన్నీ సాంప్రదాయబద్ధంగా అన్ని పండగలను జరుపుకున్నట్టే ఇలాంటి కార్యక్రమాలు జరుపుకుంటున్నారు. ఇట్టి విషయాన్ని హౌసింగ్ బోర్డ్ కాలనీ ప్రెసిడెంట్ కట్ల వెంకన్న తెలిపినారు.

# మహబుబాబాద్ జిల్లా కేంద్రంలో ని సిండికేట్ గా మారినా వ్యవసాయ మార్కెట్




**మహబుబాబాద్ టౌన్ తెలంగాణ సేన జూలై 14 :** మహబుబాబాద్ జిల్లా కేంద్రంలో ని వ్యవసాయ మార్కెట్ లో సోమవారం రోజున వ్యాపారస్తులు అందరూ సిండికేట్ గా మారినా సంఘటనా కాని,పిస్తుందని మాదిగ జేఏసీ నాయకులు ములకల నరేష్ ఆరోపించారు వ్యాపారస్తులందరు సిండికెట్ గా మారి రైతులకు అన్యాయం చేస్తున్నారని కావాలనే వ్యాపారస్తులు సోమవారం రోజున మార్కేట్ కు రాకుండా ఉండి రైతులతో బిజినెస్ చేస్తున్నారని గంతలో కోంత మంది వ్యాపారస్తులు ప్రభుత్వాలకు డబ్బులు ఎగదోబ్బు మళ్ళీ వాళ్లే వారి కుటుంబ సభ్యుల పేర్లు మిద మళ్లీ తిరిగి వ్యాపారం చేస్తున్నారు అలాంటి వాళ్లను బ్లాక్ లిస్టులో పెట్టి రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో రైతులతో పెద్ద ఎత్తున ధర్నాలు నిర్వహిస్తామని మాట్లాడారు.

# మంత్రి ప్రత్యేక చొరవతో తీరనున్న గంగారం మండల రైతుల యూరియా కష్టాలు

## గంగారం మండలం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాడి వెంకటేశ్వర్లు



**కొత్తగూడ తెలంగాణ సేన :** రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. మండలాల్లో యూరియా కొరత ఉండదు. మర్రిగూడెం కేంద్రంలో యూరియా సొసైటీ కేంద్రం తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ లిగ్రామీణ అభివృద్ధి & స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క కి గంగారం, కొత్తగూడ మండలాలు అంటే రెండు కళ్ళ లాంటివి ఇక్కడి ఇక్కడ రైతులు పూర్తిగా మొక్కజొన్న పైన ఆధారపడి వ్యవసాయం చేస్తారని ఈ ప్రాంత రైతులు రైతుల కష్టాలు తెలిసిన అక్క కాబట్టి రైతుల కష్టాలను శాశ్వతంగా పరిష్కరించాలని దృఢ సంకల్పంతో రైతులు సుదూర ప్రాంతాలకు వెళ్లి యూరియా తీసుకోవాల్సిన అవసరం లేకుండా మర్రిగూడెం గ్రామపంచాయతీ కేంద్రంలో యూరియా సొసైటీ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగింది అని తెలిపారు.

# కేసరి హనుమాన్ దేవాలయంలో గురు పూజోత్సవం

**తెలంగాణసేన :** సిద్దిపేట జిల్లా గజ్వేల్ నల్లవాగు గడ్డ కేసరి హనుమాన్ దేవాలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా గురు పూజోత్సవం నిర్వహించారు హనుమత్ దీక్ష పీఠాధిపతులు శ్రీ దుర్గాప్రసాద్ స్వామీజీ ఆధ్వర్యంలో ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి గణపతి పూజ, ఆలయంలో అభిషేకాలు, హెూమం నిర్వహించి, భక్తులకు మంగళ శాసనాలు అందజేశారు ఈ సందర్భంగా దుర్గాప్రసాద్ స్వామికి పాదపూజ నిర్వహించిన భక్తులు అనంతరం దుర్గాప్రసాద్ స్వామీజీ మాట్లాడుతూ, దైవ నామస్మరణ తోనే మానవ జీవితానికి ముక్తి కలుగుతుందని ప్రతి ఒక్కరూ దైవభక్తి కలిగి ఉండాలని, గ్రామాల్లో,పట్టణాల్లో ప్రతి ఒక్కరూ హనుమాన్ చాలీసా పారాయణం చేయాలని, సనాతన ధర్మాన్ని కాపాడాల్సిన బాధ్యత హిందువులపై ఉందని సనాతన ధర్మం శ్రీరామరక్ష అని అన్నారు, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థప్రసాదాలతో పాటు మహా అన్నప్రసాదం అందజేశారు

# మంత్రి ప్రత్యేక చొరవతో తీరనున్న గంగారం మండల రైతుల యూరియా కష్టాలు

## గంగారం మండలం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాడి వెంకటేశ్వర్లు



**కొత్తగూడ తెలంగాణ సేన :** రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. మండలాల్లో యూరియా కొరత ఉండదు. మర్రిగూడెం కేంద్రంలో యూరియా సొసైటీ కేంద్రం తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ లిగ్రామీణ అభివృద్ధి & స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క కి గంగారం, కొత్తగూడ మండలాలు అంటే రెండు కళ్ళ లాంటివి ఇక్కడి ఇక్కడ రైతులు పూర్తిగా మొక్కజొన్న పైన ఆధారపడి వ్యవసాయం చేస్తారని ఈ ప్రాంత రైతులు రైతుల కష్టాలు తెలిసిన అక్క కాబట్టి రైతుల కష్టాలను శాశ్వతంగా పరిష్కరించాలని దృఢ సంకల్పంతో రైతులు సుదూర ప్రాంతాలకు వెళ్లి యూరియా తీసుకోవాల్సిన అవసరం లేకుండా మర్రిగూడెం గ్రామపంచాయతీ కేంద్రంలో యూరియా సొసైటీ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగింది అని తెలిపారు.లి

# ఇదీ పేదల సంక్షేమం పట్ల మన వజ్ర సంకల్పం



**తెలంగాణ సేన న్యూస్/సోమాజిగూడ డివిజన్ పరిధి** అంబేద్కర్ నగర్ కాలనీ లో %MIM% సీనియర్ నాయకుడు ఎర్ర నగేష్ అధ్వర్యంలో.కొత్త రేషన్ కార్డుల కోసం.ఆహార భద్రత ఒక్కొక్కరికి ఆరు కేజీల ఉచిత సన్నబియ్యం రేషన్ కార్డు వెరిఫికేషన్ నిర్వహిస్తున్న అధికారి నసీర్ మరియు లబ్ధిదారి కామాక్షీ. కొత్త రేషన్ కార్డుల కోసం. పేదవాడి పదేళ్ల ఎదురు చూపులు. నేడుఫలించబోతున్నాయి.

# జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి



**తెలంగాణ సేన జడ్చర్ల జులై 14** పార్లమెంట్ సభ్యుడు మల్లు రవి గారికి మర్యాదపూర్వంగా శుభాకాంక్షలు తెలిపిన జడ్చర్ల శాసనసభ్యులు శ్రీ జానంపల్లి అనిరుద్ రెడ్డి నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యులు డా మల్లు రవిగారి వారి నివాసంలో మర్యాదపూర్వక కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# అత్యవసర సేవల వేగవంతానికి కొత్త పుంతలు

## : డయల్ 100 వాహనాలకు అత్యాధునిక జిపియస్ అమరిక



**నిర్మల్ :జూలై 14:తెలంగాణ సేన న్యూస్ :** అత్యవసర పరిస్థితుల్లో పౌరులకు వేగవంతమైన, పారదర్శకమైన సేవలు అందించడంలో నిర్మల్ జిల్లా పోలీసులు మరో అడుగు ముందుకేశారు. జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపీఎస్ ఆదేశాల మేరకు జిల్లాలో ప్రజల రక్షణకు నిరంతరం అందుబాటులో ఉండే మొత్తం 100 డయల్ 100 పోలీస్ వాహనాలకు అత్యాధునిక గ్లోబల్ పొజిషనింగ్ సిస్టమ్ పరికరాలను అమర్చారు. ఈ నూతన సాంకేతిక వ్యవస్థ డయల్ 100 సేవలను గణనీయంగా మెరుగుపరచడమే కాకుండా, పోలీస్ స్పందన సమయాన్ని మరింత సమర్థవంతంగా మార్చనుంది.

**సాంకేతికతతో మెరుగైన పోలీసింగ్**

ఈ ఆధునిక %ఛూా% వ్యవస్థ అమరికతో, అత్యవసర కాల్ వచ్చినప్పుడు, కాల్ సెంటర్ ఆపరేటర్లు ఘటనా స్థలానికి అత్యంత సమీపంలో ఉన్న పోలీస్ వాహనాన్ని తక్షణమే గుర్తించి, దానికి మార్గనిర్దేశం చేయగలుగుతారు. పోలీస్ వాహనాల కదలికలు, అవి ఉన్న ప్రదేశం, వాటి ప్రస్తుత స్థితి వంటి సమగ్ర సమాచారం జిల్లా పోలీస్ కంట్రోల్ రూమ్‌కు నిజ సమయంలో (రియల్ టైమ్) అందుబాటులో ఉంటుంది. దీనివల్ల అనవసర జాప్యం లేకుండా, సరైన వాహనాన్ని సరైన సమయంలో సంఘటన స్థలానికి పంపడం సాధ్యమవుతుంది. ఈ సాంకేతిక పురోగతి పోలీస్ "రెస్పాన్స్ టైమ్"ను అంటే అత్యవసర పరిస్థితులకు స్పందించే సమయాన్ని గణనీయంగా తగ్గిస్తుంది. ఇది బాధితులకు తక్షణ సహాయం అందించడానికి, నేరాలను నియంత్రించడానికి మరియు శాంతిభద్రతలను కాపాడటానికి కీలకం. వేగవంతమైన స్పందన వల్ల ప్రాణనష్టాన్ని తగ్గించవచ్చు, ఆస్తి నష్టాన్ని నివారించవచ్చు, మరియు నేరస్తులను త్వరగా పట్టుకోవచ్చు.

**పారదర్శకత, జవాబుదారీతనం పెంపు**

ఈ చర్య పోలీస్ వ్యవస్థలో పారదర్శకతను, జవాబుదారీతనాన్ని మరింత పెంచుతుందని జిల్లా పోలీస్ అధికారులు పేర్కొన్నారు. ప్రతి డయల్ 100 వాహనం యొక్క కదలికలను పర్యవేక్షించడం ద్వారా, సేవలను మరింత సమర్థవంతంగా, జవాబుదారీగా అందించడానికి వీలవుతుంది. పౌరుల భద్రతకు అత్యధిక ప్రాధాన్యతనిస్తూ, పోలీస్ సేవలను మరింత ప్రజలకు చేరువ చేయడానికి మరియు వాటి నాణ్యతను పెంచడానికి ఈ %ఛూా% అమరిక ఒక కీలకమైన చర్యగా అభివర్ణించారు. భవిష్యత్తులో పోలీసింగ్‌లో ఆధునిక సాంకేతికతను మరింతగా అనుసంధానించడానికి ఇది మార్గం సుగమం చేస్తుందని, తద్వారా నిర్మల్ జిల్లాలో శాంతిభద్రతలను పటిష్టం చేయడంలో ఇది ఒక నూతన అధ్యాయాన్ని ప్రారంభిస్తుందని జిల్లా అధికారులు నొక్కి చెప్పారు.

# ప్రజావాణి ఫిర్యాదులపై వెంటనే చర్యలు చేపట్టండి

## జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్





**నిర్మల్ :జూలై 14:తెలంగాణ సేన న్యూస్ :** ప్రజావాణి ద్వారా వచ్చిన ప్రతి ఫిర్యాదును త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ స్వయంగా పాల్గొని, ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మండలాల వారీగా పెండింగ్‌లో ఉన్న ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలన్నారు. సంబంధిత శాఖల మధ్య సమన్వయం ద్వారా ప్రజల సమస్యలు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. భూభారతి చట్ట అమలును తహసీల్దార్లు నిరంతరం పర్యవేక్షించాలని, దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలన్నారు. వనమహోత్సవంలో భాగంగా మొక్కలు నాటే ప్రక్రియను ఈ నెలాకరులోగా పూర్తి చేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల మార్కింగ్ ప్రక్రియ ఇప్పటికే 55 శాతం పూర్తైనట్టు తెలిపారు. మిగిలిన భాగాన్ని తక్షణమే పూర్తి చేసి, నిర్మాణ పనులు ప్రారంభించాలన్నారు. సీజనల్ వ్యాధుల నియంత్రణ కోసం ప్రభుత్వం రూపొందించిన ప్రణాళికలను అమలు చేయాలని ఆదేశించారు. జిల్లాలో రెండో దశ జ్వర సర్వే 34 శాతం పూర్తైనట్టు పేర్కొన్నారు. అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో అవసరమైన మందులు, పరీక్ష కిట్లు సిద్ధంగా ఉంచాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో అదనపు మరుగుదొడ్ల నిర్మాణానికి అనుమతులు మంజూరు చేయడం జరిగిందని, ఎంపీడీవోలు వెంటనే పనులు ప్రారంభించాలని సూచించారు. మండలాల ప్రత్యేకాధికారులు తమ పరిధిలోని అన్ని శాఖల పనులను పర్యవేక్షించాలని కలెక్టర్ సూచించారు. రాష్ట్రంలోనే మొట్టమొదటగా నిర్మల్ జిల్లా సంరక్షణ గృహాల్లో ఉండే అనాథ పిల్లలకు ప్రత్యేక ఆరోగ్యశ్రీ కార్డులు అందించామని, వీటి ద్వారా వారికి రూ.10 లక్షల వరకు ఉచిత కార్పొరేట్ వైద్యం అందనున్నట్టు కలెక్టర్ వెల్లడించారు. హైదరాబాద్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ప్రశంసలు పొందిన జిల్లా మహిళా సంఘాలను కలెక్టర్ అభినందించారు. జిల్లా ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో సారంగాపూర్ మండలం తాండ్రా.జి గ్రామానికి చెందిన రైతు సందుపట్ల రాజేశ్వర్‌కు, మల్బరీ ఆకుల సాగుకు షెడ్ నిర్మాణానికి సిల్క్ సమగ్ర–2 పథకం కింద రూ.4.50 లక్షల వ్యయంతో, తొలి విడతగా రూ.93,775 సబ్సిడీ చెక్కును కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రైతులు వినూత్నంగా ఆలోచించి కొత్త పంటల సాగు చేసి, అధిక లాభాలు సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఆర్డీవో రత్నకళ్యాణి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# దిలీప్ ని కాంగ్రెస్ పార్టీలో చేర్చుకోలేదన్న ఆక్కసుతోనే విమర్శలు

- దిలీప్ ఒక బ్లాక్మెలయిర్,అక్రమ దందాలకు కేరాఫ్ అడ్రస్
- కౌశిక్ రెడ్డి బిజెపి నాయకులతో టచ్ లో ఉన్నది నిజం కాదా?
- కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు సందమల్ల నరేష్




**తెలంగాణ సేన హుజురాబాద్ ప్రతినిధి జూలై 14 :** బిఆర్ఎస్ పార్టీ నాయకుడు దిలీప్ ని కాంగ్రెస్ పార్టీలో చేర్చుకోలేదనే అక్కసుతోనే ప్రణవ్ బాబు పై విమర్శలు చేస్తున్నాడని కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు సందమల్ల నరేష్ ఆరోపించారు.సోమవారం హుజురాబాద్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మొలుగు దిలీప్ ఒక బ్లాక్మెయిల్ అని అక్రమ దందాలకు కేరాఫ్ అడ్రస్ గా,చెల్లెలి కౌన్సిలర్ పదవిని అడ్డం పెట్టుకొని అక్రమ దందాలు చేసే దిలీప్ కు ప్రణవ్ బాబుని విమర్శించే నైతికస్థాయి లేదని,స్థానిక ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి హుజురాబాద్ ప్రజలను బ్లాక్ మెయిల్ చేసి,సెంటిమెంట్ తో గెలిస్తే,బ్లాక్మెయిల్ నాయకుడికి బ్లాక్మెయిల్ శిష్యులే ఉంటారని మరోసారి రుజువు చేశారని,ఇదే దిలీప్ పార్లమెంటు ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీలో చేరడానికి సిద్ధమైతే ఇతని ప్రవర్తన వలన తిరస్కరించారని,జమ్మికుంట అంగడి టెండర్ రూపంలో 30 లక్షల 3వేల రూపాయల ప్రభుత్వ సొమ్మును కాజేస్తే ఓ.ఎస్ నెంబర్ 59/2017 కింద దిలీప్ పై కేసు నమోదు చేసింది నిజం కాదా అని ప్రశ్నించారు?ప్రణవ్ ఎవరిని చూసి రాజకీయం నేర్చుకోవాల్సిన అవసరం లేదని,రాజకీయంలో పుట్టిందే వారి ఇంట్లో అని అది మర్చిపోకూడదని అన్నారు.పాడి కౌశిక్ రెడ్డి అనుచరులు చిల్లర మాటలు,అసృత ఆరోపణలు,అనుచిత వ్యాఖ్యలు చేస్తే బట్టలు ఊడదీసి కొడతామని హెచ్చరించారు.ఈ విలేకరుల సమావేశంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ దుబాసి బాబు,సీనియర్ నాయకులు సందమల్ల బాబు,బత్తిని రవీందర్ గౌడ్,బండ నవీన్,ముక్క రవితేజ,కె.ఆర్.బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# ప్రధానోపాధ్యాయులు మల్లిక్ ఆధ్వర్యంలో,విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, నోట్ బుక్స్, కంపాక్స్ బాక్సులు పంపిణీ

## ఫ్యూజన్ ఫైనాన్స్ లిమిటెడ్ పరకాల బ్రాంచ్ వారి సౌజన్యంతో







**తెలంగాణ సేన హుజురాబాద్ ప్రతినిధి జూలై 14 :** ఈరోజు కమలాపురం మండల కేంద్రంలోని హరిజనవాడ ప్రాథమిక పాఠశాల లో ప్రధానోపాధ్యాయులు మల్లిక్ గారి ఆధ్వర్యంలో, ఫ్యూజన్ ఫైనాన్స్ లిమిటెడ్ పరకాల బ్రాంచ్ వారి సౌజన్యంతో వందమంది విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, నోట్ బుక్స్, కంపాక్స్ బాక్సులు కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి రవీందర్ చేతుల మీదుగా పంపిణీ చేయనైనది. ఈ సందర్భంగా ఝాన్సీ రాణి మాట్లాడుతూ ఫ్యూజన్ ఫైనాన్స్ వారు వ్యాపార ధోరణి కాకుండా ఇలాంటి సామాజిక సేవా కార్యక్రమాలలో పాల్గొనడం ప్రభుత్వ పాఠశాలల లోని పేద పిల్లలకు కావలసిన మెటీరియల్ పంపిణీ చేయడం వారి సేవ దృక్పథానికి నిదర్శనమని కొనియాడనైనది. ఇట్టి కార్యక్రమంలో స్థానిక సిఐ హరికృష్ణ , మాజీ ఎంపీపీ మాట్ల రమేష్, పర్వతగిరి మధుగారు , గూడెపు మొగిలయ్య , జడ్పీ:హెచ్ఎస్ హెడ్మాస్టర్ శివకుమార్ , ఫైనాన్స్ డివిజనల్ మేనేజర్ వినయ్ కుమార్, ఫ్యూజన్ ఫైనాన్స్ సిబ్బంది పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు స్టీల్ పల్లెముల పంపిణీ





**తెలంగాణ సేన హుజురాబాద్ ప్రతినిధి జూలై 14 :** సోమవారం రోజున గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ వారు పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చదువుచున్న 54 మంది విద్యార్థులకు మధ్యాహ్న భోజనం చేయుటకు స్టీల్ పల్లెములను ట్రస్ట్ నిర్వాహకులు గంగిశెట్టి జగదీశ్వర్( రిటైర్డ్ టీచర్) మండల విద్యాధికారి శ్రీనివాస్ గారి చేతులమీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి మాట్లాడుతూ ట్రస్ట్ వారు ప్రతి సంవత్సరము ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు మధ్యాహ్న భోజనం చేయుటకు స్టీల్ ప్లేట్లను, విద్యార్థులకు టాలెంట్ టెస్టులను నిర్వహించి బహుమతులు అందించడం,పదవ తరగతిలో మంచి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెరిట్ అవార్డ్స్ ను ఇవ్వడం చాలా అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు శోభారాణి, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు ఎస్ మేఘన,ఉపాధ్యాయురాలు మంజుల,సిఆర్పి అమరేందర్, ప్రజా సంఘాల నాయకులు వేల్పుల ప్రభాకర్,మాజీ వర్డ్ కౌన్సిలర్ తాళ్లపల్లి శ్రీనివాస్,మార్తా రవీందర్, బొంగోని రాజమౌళి,దానం ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

# కె.ఎల్.ఐ కాలువ నీళ్ళు ఇచ్చి పంటలను కాపాడండి

## ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన రైతులు



తెలంగాణ సేన మిడ్జిల్ జులై 14 : మిడ్జిల్ మండలంలోని పలు గ్రామాల్లో తీవ్ర వర్షాభావనం పరిస్థితులు వల్ల పంటలు ఎండిపోతున్నాయని వర్షాలు పడక రైతులు పరిస్థితి అగ్య మాగోచారంగా ఉన్నదని అప్పు సప్పులు చేసి పెట్టుబడులు పెట్టిన రైతులు తీవ్ర మనోవేదనతో ఉన్నారు అని సోమవారం ప్రజావాణిలో స్థానిక తహసీల్దార్ రాజు గారికి మండల రైతులు వినతి పత్రం అందజేశారు స్థానిక ఎమ్మెల్యే గారు చొరవ తీసుకొని కే ఎల్ ఐ కాల్వ ద్వారా సాగులో నుంచి పంటలను కాపాడాలని కోరారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సుదర్శన్ మాజీ జడ్పీటిసి శశిరేఖ బాలు మాజీ రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ జగన్ గౌడ్ మండల నాయకుడు వెంకటయ్య సుకుమార్ నరసింహా నాగయ్య మోహన్ కోట్ల శేఖర్ శ్రీశైలం జంగయ్య రవి సురేష్ కుమార్ పాల్గొన్నారు

### తక్కువ పెట్టుబడి.. ఎక్కువ దిగుబడి..

# వెదజల్లే పద్ధతిపైనే రైతుల మక్కువ..



రైతులు తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు గడించే విధంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వ్యవసాయంలో అనేక సంస్కరణలు తీసుకువచ్చి అన్నదాతలు అతితక్కువ పెట్టుబడులు పెట్టి అధికంగా లాభాలు గడించే విధంగా కృషిచేసింది. అందులో భాగంగానే వరిలో వెదజల్లే పద్ధతిని పలు క్లస్టర్ల పరిధిలో రైతులకు అవగాహన కల్పించింది. వెదజల్లే వరిసాగు విధానం ద్వారా అధిక దిగుబడి వచ్చినందున రైతులు ఎక్కువ శాతం ఈ విధానంపై దృష్టి సారించారు. ప్రస్తుతం అదే విధానంతో ముందుకు సాగుతున్నారు. రైతులంతా ఒకేసారి నారు పోసుకోవడంతో ఒకేసారి నారు ఎదిగి నాటుకు వస్తుంది. ఈ సమయంలో రైతులు, కూలీల కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. అసలే రైతు కూలీల కొరత ఉందంటే.. దీన్ని అదునుగా తీసుకుని వాళ్లు తమ కూలీరేట్లను కూడా ఇష్టానుసారంగా పెంచేస్తున్నారు. దీంతో ఈ సమస్య నుంచి రైతులు బయటపడేందుకు గత బీఆర్ఎస్ ప్రభుత్వం నూతన విధానానికి శ్రీకారం చుట్టింది. వరిసాగులో నాట్లువేసే పద్ధతికి స్వస్తికి పలుకుతూ వెదజల్లే విధానంపై రైతులు దృష్టి సారించే విధంగా అవగాహన కల్పించారు. ఇప్పటికే మార్కెట్‌లోని రకరకాల నాటువేసే మిషన్లు వచ్చినప్పటికీ ఆశించిన ఫలితాలు రాకపోవడంతో రైతులు వాటివైపు మొగ్గుచూపలేదు. ఈ క్రమంలోనే పురాతన కాలం నాటి వెదజల్లే పద్ధతి అనుకూలంగా ఉండటంతో ప్రస్తుతం రైతులు ఇదే విధానాన్ని అనుసరిస్తున్నారు. గత నాలుగేళ్లుగా రంగారెడ్డి జిల్లావ్యాప్తంగా ఈ పద్ధతి వెలుగులోకి వస్తుండటంతో చాలామంది రైతులు ఈ విధానంపై మొగ్గు చూపుతున్నారు. ముఖ్యంగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో ఈ వెదజల్లే పద్ధతిలో సాగువిధానం బాగా పెరిగింది.

**ఖర్చు తక్కువ.. దిగుబడి ఎక్కువ..**

సాధారణంగా ఎకరా పొలం నాటు వేయాలంటే కూలీలు రూ.3500 నుంచి రూ.4000వరకు తీసుకుంటారు. వెదజల్లితే ఎకరాకు కేవలం రూ.400 నుంచి రూ.500 ఖర్చు మాత్రమే అవుతుంది. ఇక రైతే స్వయంగా జల్లుకుంటే ఆ ఖర్చు కూడా ఉండదు. దిగుబడులు ఎకరాకు 35 నుంచి 45బస్తాల వరకు వస్తున్నాయి. ముందుగా జిల్లా వ్యాప్తంగా వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో రైతులకు ప్రత్యేక అవగాహన కల్పించి ప్రతి క్లస్టర్‌లో 50 ఎకరాల చొప్పున వెదజల్లే పద్ధతిలో సాగు చేయించారు. పలు క్లస్టర్ల పరిధిలో రైతులతో వెదజల్లే పద్ధతిలో సాగు చేయటంతో రైతులు అధిక దిగుబడి సాధించారు. దీంతో ఇతర రైతులు ఫీల్డ్ విజిట్ చేసి అధికశాతం రైతులు వెదజల్లే విధానంపై చొరవ చూపుతున్నారు.

**వెదజల్లే విధానంతో ఎంతో దిగుబడి : శ్రవణ్‌కుమార్, ఏఈవో**

వెదజల్లటం రైతుకు చాలా తేలికైనా పని. ఎటువంటి సాంకేతిక పరిజ్ఞానం అవసరం లేకుండానే వరి విత్తనాలను జల్లుకోవచ్చు. అన్ని విధానాల్లోకెల్లా ఇదే ఉత్తమమైన విధానం. మంచి అనుభవం ఉన్న వ్యక్తితో జల్లిస్తే మడిలో సమానంగా వరి విత్తనాలు పడి ఎక్కువ పిలకలు పెడుతుంది. వెదజల్లిన దగ్గరి నుంచి ఎరువులు, మందులు కావల్సిన మోతాదులో సరైన సమయంలో అందిస్తే ఆశించిన దిగుబడి వస్తుంది.

# చదువుకు దూరంగా చిన్నారులు



బడి బయటే బాల్యం బందబారిపోతున్నది. ఆట పాటల్లో, చదువు సంధ్యల్లో మునిగితేలాల్సిన పిల్లలు ఏదో ఒక కారణంతో పలకాబలపానికి దూరమైపోతున్నారు. బడికి వెళ్లాల్సిన బాల్యానికి 6 నుంచి 17 సంవత్సరాల వయసును కొలమానంగా తీసుకుంటారు. ఈ వయోపరిధిలోని పిల్లలు బడిలో ప్రాథమిక లేదా హైస్కూల్ విద్యలో నమోదై ఉండాలి. ప్రపంచవ్యాప్తంగా ఈ వయసు పిల్లలు చదువులు మానేయడం అంతకంతకూ పెరుగుతున్నది. ఓవైపు నమోదు తగ్గిపోతున్నది. మరోవైపు మధ్యలో చదువు మానేసేవారి సంఖ్యా పెరుగుతున్నది. ప్రపంచవ్యాప్తంగా 2025లో ఇలాంటి పిల్లల సంఖ్య 27.2 కోట్లు దాటింది. యునెస్కో విశ్వ విద్యా పర్యవేక్షణ (జెమ్) బృందం తాజా నివేదిక ఈ వివరాలు వెల్లడించింది. బడికి వెళ్లలేని/వెళ్లని చిన్నారుల సంఖ్య గతేడాది అంచనాలతో పోలిస్తే స్వల్పంగా (3.1%) పెరగడం గమనార్హం. మొత్తంగా చూస్తే బడివయసు పిల్లల్లో చదువుకోనివారు ప్రాథమిక దశ పిల్లలు 11 శాతం (7.8 కోట్లు), దిగువ సెకండరీ దశ పిల్లలు 15 శాతం (6.4 కోట్లు), ఎగువ సెకండరీ దశ పిల్లలు 31 శాతం (13 కోట్లు) ఉన్నారు. రాజకీయ అస్థిరతలు, పేదరికం, వసతుల లేమి ఇందుకు ప్రధాన కారణాలని చెప్పక తప్పదు. ఘర్షణాత్మక ప్రాంతాల్లో బడికి వెళ్లలేని పిల్లల సంఖ్య రికార్డులకు ఎక్కిన దానికన్నా తక్కువే ఉంటుందని నివేదిక సూచించింది. ఉదాహరణకు గాజా వంటి నిత్య సంక్షుభిత ప్రాంతాల్లో లెక్కలు తీయడమూ అనేక ఇబ్బందులతో కూడుకుని ఉంటుందనేది తెలిసిందే. పిల్లలు చదువుకోలేకపోవడానికి లింగవివక్ష కూడా కారణమవుతున్నది. అఫ్గానిస్థాన్‌లో తాలిబన్లు అధికారం చేజిక్కించుకున్న తర్వాత బాలికలు బడికి వెళ్లవద్దని నిషేధం విధించడంతో ఎందరో చదువుకు దూరమయ్యారు. ఈ సమస్యను ఎదుర్కొనేందుకు ఐక్యరాజ్యసమితి అభివృద్ధి కార్యక్రమం (యూఎన్‌డీపీ) సుస్థిర అభివృద్ధి లక్ష్యం 4 (ఎస్డీజీ-4) అనే చొరవను చేపట్టింది. ఇందులో ప్రభుత్వాలు తమతమ జాతీయ లక్ష్యాలు సాధిస్తే 2030 నాటికి చదువుకోలేని పిల్లల సంఖ్య 16.5 కోట్లకు తగ్గుతుందని అంచనా వేశారు. అయితే ఈ ఏడాది ఈ లక్ష్య సాధనలో 4 శాతం వెనుకబడిపోవడంతో 7.5 కోట్ల లోటు ఏర్పడటం ఆందోళన కలిగిస్తున్నది. ఎస్డీజీ-4లో ఇండియా మిశ్రమ ఫలితాలు సాధించడం గమనార్హం. భారత్ స్కోర్ కొంత మెరుగుపడినప్పటికీ కొన్ని అంశాల్లో ఇంకా వెనుకబడి ఉన్నది. ప్రైమరీ స్కూళ్లకు ఇంటర్నెట్ సౌకర్యం కల్పించడంలో, ప్రీ-ప్రైమరీ టీచర్ల అర్హతల్లో ముందంజ సాధించినప్పటికీ తొలినాళ్ల శిశువిద్యలో, చూచి చదవడం వంటి విషయాల్లో సమస్యలున్నాయి. లక్ష్యాల సాధనకు మరింత ఉధృతంగా చర్యలు చేపట్టాల్సిన అవసరాన్ని ఇది నొక్కి చెప్తున్నది. కంప్యూటర్ యుగం నుంచి కృత్రిమమేధలోకి ఎగబాకుతున్న ప్రపంచంలో ఇంకా చదువుకు దూరమైన చిన్నారులు ఉండటం ఏ మాత్రం సమర్థనీయం కాదు. అత్యాధునిక ఆయుధాలతో అతి సూక్ష్మ లక్ష్యాలను సైతం ఛేదించగలుగుతున్న నేటి రోజుల్లో చిన్నారుల భవితవ్యంపై ప్రభావం చూపే విద్యా లక్ష్యాలను చేరుకోకపోవడం క్షంతవ్యం కాదు. చిన్నారులందరికీ ఎలాంటి వివక్షలు లేకుండా చదువు అందుబాటులోకి తేవడం రేపటి భవితకు భరోసా అని చెప్పక తప్పదు.

# పడక గది పచ్చగా..



పడక గది పచ్చగా కళకళలాడాలంటే.. కుండీల్లో మొక్కలను పెంచుకోవాల్సిందే! కాకుంటే.. మొక్కలు ఆరోగ్యంగా పెరగాలంటే సూర్యరశ్మి కావాల్సిందే! అలాంటప్పుడు సూర్యరశ్మి అవసరం లేని మొక్కలను ఎంచుకుంటే చాలు. కొన్ని మొక్కలు తక్కువ కాంతిలోనే చక్కగా పెరుగుతాయి. కాబట్టి, బెడ్రూములోనూ వాటిని భేషుగ్గా పెంచుకోవచ్చు.

**ఫిలోడెండ్రాన్ ప్లాంట్ :** గాలిని శుద్ధి చేయడంలో ఈ మొక్క సమర్థంగా పనిచేస్తుంది. కాలుష్యం ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో ఇల్లు కట్టుకున్నవారికి ఈ మొక్క వరంలాంటిదే! దీన్ని కుండీలో పెంచుకొని.. పడగ గదిలో ఓ మూలన పెట్టేస్తే చాలు. తగినంత సూర్యరశ్మి లేకున్నా.. చక్కగా పెరుగుతుంది. గాలిని శుద్ధి చేస్తుంది. దీన్ని పెంచడం కూడా చాలా సులభం. చీడపీడలు సోకే అవకాశం కూడా ఉండదు. తగినన్ని నీళ్లు పోస్తే సరిపోతుంది.

**సింగోనియం ప్లాంట్ :** దీనికే 'యారోహెడ్' అని పేరు. ఈ మొక్క ఆకులు బాణపు తలల్లా ఉంటాయి. కాబట్టే.. ఆ పేరొచ్చింది. ఇవికూడా సులభంగా పెరుగుతాయి. ఆక్సిజన్‌ను పుష్కలంగా అందిస్తుంది. గాలిని శుద్ధి చేస్తుంది. చిన్నచిన్న కుండీల్లోనూ చక్కగా పెరుగుతాయి. పడక గదికి కొత్త అందాన్ని తీసుకొస్తాయి.

# ఇజ్రాయిల్ చేస్తున్న నరమేధాన్ని అడ్డుకోవాలి

**హైదరాబాద్, తెలంగాణ సేన న్యూస్:** హైదరాబాద్‌లోని మెక్‌డొనాల్డ్స్ అవుట్‌లెట్ వద్ద నిరసన ప్రదర్శన. పాలస్తీనాకు సంఘీభావంగా బహిష్కరణకు పిలుపు! విద్యార్థులు, ఉద్యమకారులు, పౌరులు కలిసి హైదరాబాద్‌లోని హిమాయత్‌నగర్‌లో ఉన్న మెక్‌డొనాల్డ్స్ అవుట్‌లెట్ ఎదుట నిరసన ప్రదర్శన నిర్వహించారు. పాలస్తీనా ప్రజలతో సంఘీభావంగా ఈ అంతర్జాతీయ ఫాస్ట్‌ఫుడ్ సంస్థను బహిష్కరించాలని వారు ప్రజలకు పిలుపునిచ్చారు. 'ఇండియన్ పీపుల్ ఇన్ సాలిడారిటీ విత్ పాలస్తీనా' (%ఖూఖా%) ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా పలు ప్రజాసంఘాల సహకారంతో సాగుతున్న బహిష్కరణ, పెట్టుబడుల ఉపసంహరణ, ఆంక్షలు (%దీణా%) ఉద్యమంలో ఇది భాగం. గాజాలో జియోనిస్టు ఇజ్రాయెల్ చేస్తున్న నరమేధాన్ని అడ్డుకోవడమే ఈ నిరసనల ఉద్దేశ్యం. ఇజ్రాయెల్‌లోని మెక్‌డొనాల్డ్స్ ఫ్రాంచైజీలు వేలకొలది ఫ్రీ మీల్స్ ఇజ్రాయెల్ సైన్యానికి అందించి, వారిచేత జరుగుతున్న యుద్ధ నేరాలకు సహకరించాయి. ఈ క్రూర మానవ హననాలకు సహకరించినందుకు గాను ప్రపంచవ్యాప్తంగా మెక్‌డొనాల్డ్స్‌ను ప్రజలు బహిష్కరిస్తున్నారు. ఈ నరమేధానికి బహిరంగంగా సహకరించిన మెక్‌డొనాల్డ్స్ సంస్థను తక్షణమే బాధ్యులుగా పరిగణించాలి. ఇప్పుడు అదే బహిష్కరణను భారత దేశంలో కూడా విస్తరించాల్సిన అవసరం ఉందని నిరసనకారులు స్పష్టం చేశారు. ఈరోజు హైదరాబాదుతో పాటు ఢిల్లీ, ముంబై, పూణే, రోహ్‌తక్, చండీగఢ్, విశాఖపట్నం, విజయవాడ, పాట్నా తదితర నగరాల్లోనూ సంఘీభావ నిరసనలు జరిగాయి. రెవల్యూషనరీ వర్కర్స్ పార్టీ ఆఫ్ ఇండియా (%=ఘౌ×%), నవజవాన్ భారత్ సభ, దిశ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్, స్త్రీ ముక్తి లీగ్, ఢిల్లీ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ వంటి సంస్థలు, పౌరులు, విద్యార్థి సంఘాలు ఈ నిరసనలో భాగమయ్యాయి. 'ఇండియన్ పీపుల్ ఇన్ సాలిడారిటీ విత్ పాలస్తీనా' (%ఖూఖా%) ఇప్పటికే స్టార్‌బక్స్, రిలయన్స్ రిటైల్, టాటా జూడియో, డొమినోస్ వంటి ఇజ్రాయెల్ మద్దతుదారులైన సంస్థలపై కూడా ఇలాంటి నిరసనలను నిర్వహించింది. నిరసనలో ఐపియస్‌పి సభ్యురాలు గీత మాట్లాడుతూ, %దీణా% ఉద్యమం కేవలం జియోనిస్టు ఇజ్రాయెల్‌ను మాత్రమే కాకుండా, దానికి ఆర్థికంగా, దౌత్యపరంగా, సాంస్కృతికంగా మద్దతు ఇస్తున్న సంస్థలు, కంపెనీలు, వ్యాపారాలను బహిష్కరించాలని ప్రపంచవ్యాప్తంగా పిలుపునిస్తుందని స్పష్టం చేశారు. ఇందులో ఇజ్రాయెల్‌కు మద్దతుగా నిలిచే మేధావులు, రచయితలు, కళాకారులు, విద్యా సంస్థలు, సినిమాలు వంటి వాటిని బహిష్కరించడం కూడా భాగమే. పశ్చిమ సామ్రాజ్యవాద దేశాలు, పెద్ద కార్పొరేట్ సంస్థలు తమ ఆర్థిక,




భౌగోళిక రాజకీయ ప్రయోజనాల కోసం ఇజ్రాయెల్‌ను సమర్థిస్తున్నప్పటికీ, ప్రపంచవ్యాప్తంగా న్యాయాన్ని కోరుకునే ప్రజలు ఈ నరమేధానికి వ్యతిరేకంగా, తమ దేశాల ఇజ్రాయెల్ సంబంధాలకు వ్యతిరేకంగా వీధుల్లోకి వచ్చి నిరసన తెలుపుతున్నారని ఆమె అన్నారు.

నవజవాన్ భారత్ సభకు చెందిన మహిపాల్ మాట్లాడుతూ, 2023 అక్టోబర్ 7న జరిగిన సాయుధ ప్రతిఘటన తర్వాత, ఇజ్రాయెల్ గాజాపై అత్యంత క్రూరమైన విధ్వంసాన్ని ప్రారంభించిందని తెలిపారు. ఇప్పటివరకు 60,000 మందికిపైగా పాలస్తీనియన్లు మరణించారుబీ 4 లక్షల మందికిపైగా వ్యక్తుల ఆచూకీ తెలియకుండా పోయిందిబీ లక్షలాది గాయపడ్డారు. గాజా నెలలు తరబడి పూర్తి దిగ్బంధంలో ఉంది. ఈ దిగ్బంధనం మధ్య గాజాలోకి ప్రవేశించిన సహాయ ట్రక్కులు సైతం మరణ వలలుగా మారాయి. ఆకలితో అలమటిస్తున్న పౌరులు సహాయం కోసం రాగా, వారిపై ఇజ్రాయెల్ సైన్యం కాల్పులు జరుపుతుంది. కేవలం గత ఆరు వారాల్లోనే 800 మందికిపైగా పాలస్తీనియన్లు సహాయ కేంద్రాల్లోనే హతమయ్యారు. ఈ దారుణాల నేపథ్యంలో, ఇజ్రాయెల్‌పై అంతర్జాతీయ సమాజం చర్యలు తీసుకోకపోవడం, సామ్రాజ్యవాద శక్తుల మౌనం, స్వప్రయోజనాల కోసం నేరాలను విస్మరించడం వంటి చేదు వాస్తవాలు ప్రపంచానికి మరింత స్పష్టంగా వెల్లడవుతున్నాయి.

సుజన్ మాట్లాడుతూ, "1948కి ముందు ఇజ్రాయెల్ అనే దేశమే లేదు. అది పూర్తిగా ఒక వలసవాద ప్రయోగం" అని స్పష్టం చేశారు. తరతరాలుగా స్వభూమిలో జీవిస్తున్న పాలస్తీనియన్లను హింసాత్మకంగా బయటకు తరిమి, అక్రమ స్థావరాలు ఏర్పరచడం ద్వారా ఇజ్రాయెల్ రాజ్యం విస్తరించబడింది. ఇది ప్రపంచంలోని శక్తివంతమైన సామ్రాజ్య శక్తుల మద్దతుతో నడుస్తున్న ఒక వలసవాద ప్రయోగం. ఇంతటి అణచివేత ఉన్నప్పటికీ, పాలస్తీనా ప్రజలు అచంచలమైన ప్రతిఘటనను, స్వేచ్ఛ కోసం అలుపెరుగని పోరాట స్ఫూర్తిని చూపించారు. వారి స్వేచ్ఛాకాంక్ష ప్రపంచానికి ఆదర్శంగా నిలుస్తోంది. బిడియస్ ఇండియా ప్రచారం తరపున మాట్లాడిన యశ్వంత్, ఇజ్రాయెల్‌కు వ్యతిరేకంగా ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న బిడియస్ బహిష్కరణ ఉద్యమం వేగంగా విస్తరిస్తోందని తెలిపారు. ఈ ఉద్యమం కారణంగా టర్కీలో మెక్‌డొనాల్డ్స్ దివాలా తీయగా, ఈజిప్ట్‌లో దాని అమ్మకాలు 70% పైగా పడిపోయాయి. ప్రపంచవ్యాప్తంగా ఇజ్రాయెల్‌కు మద్దతు ఇచ్చే ఇలాంటి అనేక కంపెనీలు తీవ్ర నష్టాలను చవిచూస్తున్నాయి. ఈ బహిష్కరణ ఉద్యమాలకు ప్రతిస్పందనగా, ప్రభుత్వాలు, పెద్ద సంస్థలు నిరసనకారులపై కఠినంగా వ్యవహరిస్తున్నాయి. అమెరికా, యూరోపియన్ దేశాలు నిరసనకారులపై క్రూరమైన పోలీసు చర్యలు తీసుకున్నాయి. బ్రిటన్ (యూకే) ఇటీవల శాంతియుతంగా నిరసనలు ప్రదర్శిస్తున్న "పాలస్తీనా యాక్షన్" అనే సంస్థను ఉగ్రవాద సంస్థగా ప్రకటించింది. గాజాకు మద్దతుగా ప్రపంచవ్యాప్తంగా చేపట్టిన 'గ్లోబల్ మార్చ్'ను ఈజిప్ట్ అడ్డుకోవడానికి ప్రయత్నించింది. భారతదేశంలో కూడా, ఢిల్లీలోని ఇజ్రాయెల్ ఎంబసీ కార్యాలయం వెలుపల %ఖూఖా% జరిపిన శాంతియుత నిరసనపై పోలీసులు హింసకు పాల్పడటంతో, నిరంతర వేధింపులకు గురైంది. శాంతియుత నిరసనలపై దాడులు, నిరసనకారుల అరెస్టులు, సంస్థలపై నిషేధాలు వంటి ఈ సంఘటనలన్నీ పాలస్తీనా కోసం ప్రపంచవ్యాప్తంగా సంఘీభావం ఎందుకు అత్యవసరమో మళ్లీ మళ్లీ గుర్తుచేస్తున్నాయి. 200 సంవత్సరాల వలస పాలనను అనుభవించిన దేశంగా, పరాయి ఆక్రమణలో బతకడం, స్వేచ్ఛ కోసం పోరాటం చేయడం అంటే ఏమిటో భారతీయులుగా మనకు బాగా తెలుసు. నేడు పాలెస్తీనియన్ల పోరాటానికి ధృడంగా మద్దతు అందించలేకపోతే మనల్ని మనం మనుషులుగా పరిగణించలేము. అందుకే, జియోనిస్టు అణచివేతకు, మారణకాండకు వ్యతిరేకంగా స్పష్టమైన కార్యాచరణ మార్గాన్ని సూచిస్తున్న బిడియస్ ఉద్యమంలో భాగస్వాములవుదాం. భారతదేశంలో న్యాయం కోరే ప్రతి ఒక్కరూ ఈ ఉద్యమానికి మద్దతు తెలియజేసి, బహిష్కరణలో చురుకుగా పాల్గొనాలి. పాలస్తీనా ప్రజల విముక్తి కోసం సాగుతున్న పోరాటానికి విస్తృత స్థాయిలో సంఘీభావం ప్రకటించాలి.

# ఆదివాసీల ఆర్తనాదం

### "పోడు" భూముల పోరులో న్యాయం ఎక్కడ?

వెంక గారి భూమయ్య సీనియర్ జర్నలిస్ట్

విశ్లేషణ 9848559863





నిర్మల్:జూలై 14:తెలంగాణ సేన న్యూస్.: తెలంగాణలోని ఉమ్మడి జిల్లాలైన అదిలాబాద్, వరంగల్, ఖమ్మం, మహబూబ్నగర్ జిల్లాలో ఆదివాసీ ఏజెన్సీ ప్రాంతాలలో అలుముకున్న అలజడి, అటవీ శాఖ అధికారుల దౌర్జన్యాలు, గిరిజన మహిళలపై జరుగుతున్న అమానుష దాడులు ఆధునిక సమాజానికి ఒక చీకటి అధ్యాయాన్ని గుర్తుచేస్తున్నాయి. తరతరాలుగా అడవిని నమ్ముకొని, ప్రకృతితో మమేకమై జీవిస్తున్న ఆదివాసీల అస్తిత్వాన్ని, జీవనాన్ని నేడు పాలనాయంత్రాంగం, దాని అనుబంధ శాఖలు ప్రశ్నార్థకం చేస్తున్నాయి. ప్రభుత్వ హామీలు, చట్టాలు కాగితాలకే పరిమితమై, క్షేత్ర స్థాయిలో ఆదివాసీల ఆత్మగౌరవం, హక్కులు కాలరాయబడుతున్న వైనం మన నాగరిక సమాజంపై ఒక నల్లటి మచ్చ. ఉమ్మడి ఆదిలాబాద్, ఖమ్మం, వరంగల్ జిల్లాల్లో ప్రతిధ్వనిస్తున్న ఈ ఆర్తనాదంపై సమగ్ర విశ్లేషణ అవసరం.

ఆదివాసీల జీవన చక్రంలో "పోడు" వ్యవసాయం ఒక అంతర్భాగం......

అడవిని నమ్ముకొని, పరిమిత స్థాయిలో అటవీ ప్రాంతాన్ని సాగుచేస్తూ జీవనోపాధి పొందే ఈ పద్ధతి శతాబ్దాలుగా వారి సంస్కృతిలో భాగం. అయితే, స్వాతంత్ర్యం వచ్చి ఏడు దశాబ్దాలు గడిచినా, ఆదివాసీల భూములకు చట్టబద్ధమైన రక్షణ లభించకపోవడం దురదృష్టకరం. ఈ స్థితిని ఆసరాగా చేసుకొని, అటవీ శాఖ అధికారులు తరచు అమానుష చర్యలకు పాల్పడుతున్నారు. ట్రాక్టర్లతో సాగులో ఉన్న భూములలో గుంతలు తవ్వి పంటలను నాశనం చేయడం, నివాసాలను ధ్వంసం చేయడం, ఆదివాసీలను తమ సొంత భూముల్లోనే శరణార్థులుగా మార్చడం చూస్తున్నాం. అంతేకాకుండా, అటవీ సంరక్షణ పేరుతో ఆదివాసులపై అక్రమ కేసులు బనాయించడం, వారిని పోలీస్ స్టేషన్ల చుట్టూ తిప్పి మానసికంగా, ఆర్థికంగా క్షీణింపజేయడం ఒక సాధారణ పరిపాటిగా మారింది.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పోడు భూముల సమస్యను పరిష్కరిస్తామని, అర్హులకు పట్టాలు అందిస్తామని అనేకసార్లు హామీ ఇచ్చింది. కొన్ని చోట్ల పట్టాలు పంపిణీ చేసిన దాఖలాలు కూడా ఉన్నాయి. అయితే, ఈ హామీలు, పట్టాలు క్షేత్రస్థాయిలో అటవీ శాఖ అధికారుల నిరంకుశత్వం ముందు నిర్వీర్యమవుతున్నాయి. "ఎవరు ఇచ్చిన పట్టాలు, ఎవరు చెప్పిన మాటలు" తమకు పట్టవన్నట్లుగా అటవీ అధికారులు వ్యవహరిస్తున్న తీరు ప్రభుత్వ చిత్తశుద్ధిని, సమన్వయాన్ని ప్రశ్నార్థకం చేస్తోంది. ప్రభుత్వ ఒక విభాగం ఇచ్చిన హామీని, మరో విభాగం పూర్తిగా విస్మరించడం వల్ల ఆదివాసీలు మరింత గందరగోళానికి, అభద్రతకు లోనవుతున్నారు. ఇది కేవలం భూమి సమస్య కాదని, ఆదివాసీల ఆత్మగౌరవానికి, వారి తరతరాల జీవన శైలికి సంబంధించిన విషయమని ప్రభుత్వాలు గుర్తించాలి.

ఈ పోరులో అత్యంత బాధాకరమైన అంశం ఆదివాసీ మహిళలపై జరుగుతున్న దాడులు, అణచివేత. ప్రాథమిక ఆదివాసీ మహిళలపై అత్యాచారాలు, మానభంగాలు, వికృత చేష్టలు, చిత్రహింసలు వంటి దారుణాలు జరిగినట్లు అనేక ఫిర్యాదులు వస్తున్నాయి. గతంలో కూడా ఇటువంటి సంఘటనలు చాలా జరిగాయని, తమకు కనీస రక్షణ కరువైందని ఆదివాసీ మహిళలు కన్నీటి పర్యంతమవుతున్నారు. ఈ అణచివేత చర్యలు వారి హక్కులను పూర్తిగా కాలరాస్తున్నాయని, మానవ హక్కుల ఉల్లంఘనకు పాల్పడుతున్నాయని ఆదివాసీ సంఘాలు, మహిళా సంఘాలు తీవ్రంగా ఖండిస్తున్నాయి. అటవీ అధికారులు తమ అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ, ఆదివాసీల ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తున్నారని వారు తీవ్రంగా మండిపడుతున్నారు.

భారత రాజ్యాంగం ఆదివాసీల హక్కులను పరిరక్షించడానికి అనేక చట్టాలను రూపొందించింది. వాటిలో ముఖ్యమైనది అటవీ హక్కుల చట్టం 2006 (Forest Rights Act - FRA 2006). ఈ చట్టం ఆదివాసీలకు, ఇతర సాంప్రదాయిక అటవీ నివాసులకు తరతరాలుగా సాగు చేసుకుంటున్న భూములపై, అటవీ ఉత్పత్తులపై హక్కులను కల్పిస్తుంది. అలాగే, ఏజెన్సీ చట్టాలు ఆదివాసీల భూములను గిరిజనయేతరులు ఆక్రమించకుండా సంరక్షిస్తాయి. అయితే, ఈ చట్టాలు కాగితాలకే పరిమితమై, క్షేత్రస్థాయిలో వాటి అమలు నీరుగారి పోతోంది. అటవీ శాఖ అధికారులు ఎఫ్ఆర్ఏ చట్టాన్ని పట్టించుకోకుండా, స్వయంగా ఆదివాసీల భూములను ఆక్రమిస్తుండటం గమనార్హం. మరోవైపు, కొందరు గిరిజనయేతరులు, రాజకీయ పలుకుబడి ఉన్న వ్యక్తులు ఏజెన్సీ ప్రాంతాల్లోని ఆదివాసీ భూములను అక్రమంగా కబ్జా చేస్తున్న సందర్భాలు ఎన్నో ఉన్నాయి. ఈ భూ కబ్జాల వల్ల ఆదివాసీలు తమ సొంత భూముల నుంచే నిర్వాసితులవుతున్నారు. ఇలాంటి సందర్భాల్లో అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుండటం ప్రభుత్వ చిత్తశుద్ధిపై సందేహాలను లేవనెత్తుతోంది. ఆదివాసీలపై అక్రమంగా కేసులు పెట్టిన అటవీ అధికారులపై ఎస్సీ, ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టం ఎస్సీ/ఎస్టీ (ుrevention of Atrocities)) కింద చర్యలు తీసుకోవాలన్న డిమాండ్ సమంజసమైనది.

ఆదివాసీల పోడు భూముల సమస్య, వారి హక్కుల ఉల్లంఘన కేవలం ఒక ప్రాంతీయ సమస్య కాదు, ఇది దేశవ్యాప్తంగా ఆదివాసీ సమాజాలు ఎదుర్కొంటున్న విస్తృత సమస్యకు అద్దం పడుతుంది. ఈ సమస్యకు సమగ్రమైన, సుస్థిరమైన పరిష్కారం చూపాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉంది. అటవీ హక్కుల చట్టం 2006ను పకడ్బందీగా అమలు చేసి, అర్హులైన ప్రతి ఆదివాసీకి పోడు భూములకు పట్టాలు అందజేయాలి. ప్రక్రియలో పారదర్శకత ఉండాలి. అటవీ అధికారులకు ఆదివాసీల హక్కులు, చట్టాలపై సమగ్ర శిక్షణ ఇవ్వాలి. వారి చర్యలు చట్టాలకు అనుగుణంగా ఉండేలా పర్యవేక్షించాలి. దౌర్జన్యాలకు పాల్పడిన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలి. ఆదివాసీ మహిళలపై జరుగుతున్న దాడులను తీవ్రంగా పరిగణించి, బాధ్యులపై తక్షణమే కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించాలి. వారికి తగిన రక్షణ కల్పించాలి. గిరిజనయేతరులు ఏజెన్సీ భూములను కబ్జా చేయకుండా ఏజెన్సీ చట్టాలను పటిష్టంగా అమలు చేయాలి. కబ్జా చేసిన భూములను ఆదివాసీలకు తిరిగి అప్పగించాలి. అటవీ శాఖ, రెవెన్యూ శాఖ మరియు గిరిజన సంక్షేమ శాఖల మధ్య సమన్వయం పెంపొందించి, ఒక స్పష్టమైన విధానంతో ముందుకు సాగాలి. అలాగే, ఆదివాసులలో వారి హక్కులు, చట్టాలపై అవగాహన కల్పించాలి, తద్వారా వారు తమ హక్కులను పరిరక్షించుకోగలరు.

ఆదివాసీలు అడవి బిడ్డలు. వారి సంస్కృతి, జీవనం అడవితో ముడిపడి ఉన్నాయి. వారి హక్కులను గౌరవించడం, వారి జీవనాన్ని సురక్షితంగా ఉంచడం ప్రభుత్వ కర్తవ్యం. అడవి హక్కుల చట్టాన్ని, ఏజెన్సీ యాక్ట్‌ను లోతైన ఆలోచనతో అమలు చేయడం ద్వారా మాత్రమే ఆదివాసీల సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుంది. లేనిపక్షంలో, అడవి బిడ్డల ఆర్తనాదం నిరంతరం ప్రతిధ్వనిస్తూనే ఉంటుంది, అది మన సమాజానికి, ప్రభుత్వాలకు ఒక చేదు జ్ఞాపకంగా మిగిలిపోతుంది. ఆదివాసీల న్యాయమైన డిమాండ్లను తక్షణమే పరిగణనలోకి తీసుకొని, వారికి న్యాయం చేకూర్చాలి. ఇది కేవలం వారికి న్యాయం చేయడమే కాదు, రాజ్యాంగ స్ఫూర్తిని, మానవ విలువలను నిలబెట్టడమే అవుతుంది.

# రోజూ దీన్ని 2 కప్పులు తాగితే చాలు.. చెప్పలేనన్ని లాభాలు కలుగుతాయి..!



రోజూ ఉదయం నిద్ర లేచిన దగ్గరి నుంచి రాత్రి మళ్లీ నిద్రించే వరకు చాలా మంది టీ, కాఫీలను అధికంగా తాగుతుంటారు. వాతావరణం చల్లగా ఉంటే టీ, కాఫీలు ఇంకా ఎక్కువగా తాగుతారు. అయితే టీ, కాఫీలకు బదులుగా హెర్బల్ టీలను తాగితే ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చని, దీంతోపాటు టీ, కాఫీ తాగిన ఫీలింగ్ కూడా కలుగుతుందని ఆరోగ్య నిపుణులు చెబుతుంటారు. ఈ క్రమంలోనే మనకు తాగేందుకు అనేక రకాల హెర్బల్ టీలు అందుబాటులో ఉన్నాయి. వాటిల్లో కొంబుచా టీ కూడా ఒకటి. టీ, చక్కెర, బ్యాక్టీరియా, ఈస్ట్‌ను కలిపి పులియబెట్టి ఈ టీ పొడిని తయారు చేస్తారు. దీన్నే కొంబుచా టీ అంటారు. ఇది అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుందని నిపుణులు చెబుతున్నారు. కొంబుచా టీని రోజువారి ఆహారంలో భాగం చేసుకోవాలని వారు అంటున్నారు.

**జీర్ణ వ్యవస్థ ఆరోగ్యానికి..**

కొంబుచా టీ అంటే పులియబెట్టబడింది కనుక ఈ టీని సేవిస్తే ప్రోబయోటిక్ ఆహారంగా పనిచేస్తుంది. అంటే ఈ టీ మన జీర్ణ వ్యవస్థలో ఉండే మంచి బ్యాక్టీరియాను వృద్ధి చెందేలా చేస్తుంది. దీంతో జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. అజీర్తి తగ్గుతుంది. తిన్న ఆహారం సులభంగా జీర్ణం అవుతుంది. పేగులు ఆరోగ్యంగా ఉంటాయి. మలం కదలికలు సరిగ్గా ఉంటాయి. మలబద్దకం తగ్గిపోతుంది. విరేచనాలు, ఇరిటబుల్ బౌల్ సిండ్రోమ్ (ఐబీఎస్) వంటి సమస్యలు ఉన్నవారు కొంబుచా టీని సేవిస్తుంటే ఉపశమనం లభిస్తుంది. కొంబుచా టీలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. పాలిఫినాల్స్, ఫ్లేవనాయిడ్స్ అధికంగా ఉండడం వల్ల ఈ టీని సేవిస్తుంటే ఫ్రీ ర్యాడికల్స్ నిర్మూలించబడతాయి. దీంతో ఆక్సీకరణ ఒత్తిడి తగ్గుతుంది. ఫలితంగా గుండె జబ్బులు, క్యాన్సర్, వయస్సు మీద పడడం వల్ల వచ్చే జబ్బుల నుంచి రక్షణ పొందవచ్చు.

**లివర్ ఆరోగ్యానికి..**

కొంబుచా టీ లివర్ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. అధ్యయనాలు చెబుతున్న ప్రకారం రోజూ ఈ టీని తాగుతుంటే అందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు లివర్ కణాలకు జరిగే నష్టాన్ని నివారిస్తాయి. దీంతో లివర్‌లో ఉండే వ్యర్థాలు సులభంగా బయటకు వెళ్లిపోతాయి. లివర్ క్లీన్ అవుతుంది. ఫ్యాటీ లివర్ సమస్య తగ్గుతుంది. లివర్ సంబంధిత వ్యాధులు ఉన్నవారికి ఈ టీ ఎంతగానో మేలు చేస్తుంది. ముఖ్యంగా మద్యం కారణంగా వచ్చిన ఫ్యాటీ లివర్ సమస్య నుంచి బయట పడవచ్చు. కొంబుచా టీని తాగితే మన శరీరంలో ఉండే చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది. మంచి కొలెస్ట్రాల్ పెరుగుతుంది. దీంతో రక్త నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా నివారించవచ్చు.

**డయాబెటిస్ ఉంటే..**

ఈ టీని తాగుతుంటే షుగర్ లెవల్స్ సైతం తగ్గిపోతాయి. కొంబుచా టీలో ఉండే యాంటీ ఆక్సిడెంట్ల కారణంగా ఇన్సులిన్ నిరోధకత తగ్గుతుంది. దీంతో శరీరం ఇన్సులిన్‌ను మరింత సమర్థవంతంగా ఉపయోగించుకుంటుంది. దీని వల్ల షుగర్ లెవల్స్ తగ్గుతాయి. డయాబెటిస్ అదుపులో ఉంటుంది. కొంబుచా టీని తాగడం వల్ల శరీర రోగ నిరోధక వ్యవస్థ పటిష్టంగా మారుతుంది. రోగాలు, ఇన్‌ఫెక్షన్ల నుంచి రక్షణ లభిస్తుంది. ముఖ్యంగా సీజనల్ వ్యాధులైన దగ్గు, జలుబు నుంచి ఉపశమనం లభిస్తుంది. జ్వరం నుంచి త్వరగా కోలుకుంటారు. ఈ టీ బరువును కూడా తగ్గించగలదు. దీన్ని తాగితే శరీర మెటబాలిజం మెరుగు పడుతుంది. దీంతో క్యాలరీలు త్వరగా ఖర్చవుతాయి. కొవ్వు కరిగి అధిక బరువు తగ్గుతారు. బరువు తగ్గాలనుకునే వారు ఈ టీని డైట్‌లో కచ్చితంగా చేర్చుకోవాలని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఇలా కొంబుచా టీని రోజూ తాగడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.

## బరువు తగ్గడానికి అల్పాహారంగా పోహా లేదా

# ఉప్మా తినాలా? ఏది బెస్ట్ అల్పాహారం అంటే..





రోజూ ఉదయం అల్పాహారం తప్పని సరిగా తీసుకోవాలని.. అప్పుడే శరీరానికి అవసరమైన శక్తి లభిస్తుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. అంతేకాదు టిఫిన్ తినడం వలన రోజంతా చురుకుగా ఉంటారు. మెదడు చురుకుగా పనిచేస్తుంది. అయితే కొంతమంది ఉదయం తినే టిఫన్ గా ఇడ్లీ, పోహా, ఉప్మా, చపాతీ వంటి రకరకాల ఆహారన్ని తీసుకుంటారు. అయితే ఈ రోజు బరువు తగ్గడానికి బరువు తగ్గడానికి అల్పాహారంగా ఉప్మా లేదా పోహా తినాలా? అనే విషయంలో సందేహం కలుగుతుందా.. ఈ రోజు బరువు తగ్గడానికి ఏది ఉత్తమమో తెలుసుకుందాం.. మన రోజు ఆరోగ్యకరమైన అల్పాహారంతో ప్రారంభమవుతుంది. మన ఇంట్లో చాలా వరకు, ఇడ్లీ, వడ, పరాఠా, ఉప్మా, పోహా వంటి అల్పాహార వస్తువులను సాధారణంగా వడ్డిస్తారు. అయితే ప్రస్తుతం ప్రతి ఒక్కరికీ ఆరోగ్య విషయంలో శ్రద్ధ పెరిగింది. ఆరోగ్యంగా ఉండేదుకు, బరువు తగ్గడానికి చాలా మంది ఆరోగ్యకరమైన అల్పాహారం తీసుకోవడానికి ఇష్టపడతారు. పోహా, ఉప్మా రెండూ చాలా ప్రజాదరణ పొందిన, రుచికరమైన అల్పాహార వంటకాలు. అయితే బరువు తగ్గాలని ఆలోచించే వారికి పోహా లేదా ఉప్మా ఏది ఎక్కువ ప్రయోజనకరం అని ఆలోచిస్తున్నారా.. కొందరు పోహా తేలికైనది, ఎక్కువ పోషకాహారం అని అంటారు. మరికొందరు ఉప్మా పోషక విలువలతో ఉంటుందని భావిస్తారు. అయితే రెండు అల్పాహారాలు రుచికరమైనవి. వీటిని త్వరగా తయారు చేసుకోవచ్చు. జీర్ణం కావడం సులభం. అయితే బరువు తగ్గడానికి పోహా లేదా ఉప్మా ఏది తినాలో నిపుణుల సలహా ఏమిటో తెలుసుకుందాం..

**బరువు తగ్గడానికి పోహా తినడం వల్ల కలిగే ప్రయోజనాలు**


పోహా తినడం ఆరోగ్యానికి అనేక విధాలుగా మేలు చేస్తుంది. పోహాలో అధిక మొత్తంలో ఫైబర్ ఉంటుంది. ఇది శరీరానికి చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. పోహా తినడం వల్ల కడుపు నిండి ఉంటుంది. కనుక త్వరగా ఆకలిగా అనిపించదు. అనవసరంగా తినే అలవాటును నివారిస్తుంది. బరువు తగ్గడానికి సహాయపడుతుంది. దీనితో పాటు పోహా శరీరానికి రోజంతా పనిచేయడానికి అవసరమైన శక్తిని అందిస్తుంది. పోహా జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచడానికి ఉపయోగకరంగా పరిగణించబడుతుంది ఎందుకంటే దీని పదార్థాలు జీవక్రియ ప్రక్రియను వేగవంతం చేస్తాయి. ఇది శరీర కొవ్వును పెంచదు. వాయువులు, అజీర్ణం వంటి కడుపు సంబంధిత సమస్యల నుంచి కూడా ఉపశమనం కలిగిస్తుంది. అలాగే పోహాలో ఉన్న కొన్ని ముఖ్యమైన పోషకాలు రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడంలో సహాయపడతాయి. తద్వారా శరీరం వ్యాధులను నిరోధించగలదు. అందువల్ల పోహా బరువు తగ్గడంతో పాటు ఆరోగ్యానికి గొప్ప, సహజమైన ఎంపిక.

**బరువు తగ్గడానికి ఉప్మా తినడం వల్ల కలిగే ప్రయోజనాలు**


బరువు తగ్గాలనుకునే వారికి ఉప్మా కూడా గొప్ప, ఆరోగ్యకరమైన ఎంపిక. ఉప్మాలో అధిక మొత్తంలో ఫైబర్ ఉంటుంది. దీంతో కడుపు నిండిన అనుభూతిని కలిగిస్తుంది. ఆకలి త్వరగా కలగదు. తద్వారా అతిగా తినకుండా నిరోధిస్తుంది. దీంతో బరువును నియంత్రణలో ఉంచుతుంది. ఉప్మా తయారీలో ఉపయోగించే సుజీ రవ్వ, వివిధ రకాల కూరగాయలు జీర్ణక్రియకు ప్రయోజనకరంగా ఉంటాయి. సుజీ రవ్వలోని పోషక విలువ జీర్ణక్రియను సజావుగా చేయడంలో సహాయపడుతుంది. కడుపు సంబంధిత ఇబ్బందులను దూరం చేస్తుంది. అంతేకాదు కూరగాయలు ఉప్మాకు అదనపు విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లను అందిస్తాయి. ఇవి శరీరానికి చాలా ప్రయోజనకరంగా ఉంటాయి. బరువు తగ్గాలనుకునే వారు తమ అల్పాహారంలో పోహా, ఉప్మా రెండింటినీ చేర్చుకోవచ్చు. రెండూ ఆరోగ్యానికి మంచివి. రెండూ కార్బోహైడ్రేట్ల మంచి వనరులు. ఇవి శరీరానికి శక్తిని అందించడంలో సహాయపడతాయి. దీనితో పాటు, ఉప్మా, పోహా ఫైబర్ కి మంచి వనరులు. అయితే బరువు తగ్గడానికి పోహా, ఉప్మాలో ఏది ఎంచుకోవాలని భావిస్తుంటే.. పోహా తినడం ఈ రెండింటిలో ఎక్కువ ప్రయోజనకరంగా ఉంటుంది. నిజానికి పోహాలో కేలరీలు తక్కువగా ఉంటాయి. ఇది శరీర కొవ్వును నియంత్రించడంలో, బరువు తగ్గడంలో కూడా సహాయపడుతుంది. ఉప్మా కంటే పోహాలో తక్కువ కేలరీలు ఉంటాయి. కనుక ప్రోటీన్ పరంగా పోహా ఉప్మా కంటే మంచిదని చెబుతున్నారు. బరువు తగ్గాలనుకునే వారు పోహా తినడం ప్రయోజనకరం. అయితే పోహాను అధికంగా తినడం ఆరోగ్యానికి హానికరం. అందువల్ల పోహాను ఎల్లప్పుడూ పరిమిత పరిమాణంలో తినాలి.

# ఈ పర్వత ప్రాంతాలు అద్భుతాలకు నిలయం.. కచ్చితంగా చూడాల్సిందే..











ప్రపంచవ్యాప్తంగా అనేక పర్వతాలు ఉన్నాయి. వాటిలో చాలా పర్యాటక ప్రదేశాలుగా విలసిల్లుతున్నాయి. అలాగే వీటిలో కొన్ని స్వర్గాన్ని తలపిస్తాయి. మరి అద్భుతాలకు నిలయంగా నిలిచిన కొన్ని బెస్ట్ పర్వత పర్యాటక ప్రాంతాలు ఏంటి.? వీటి గురించి ఈరోజు మనం వివరంగా తెలుసులుకుందాం రండి..

మౌంట్ రోరైమా - వెనిజులా/బ్రెజిల్/గయానా: ఇది మేఘం నుండి బయటకు వచ్చే టేబుల్ ల్యాండ్ పర్వతం. ప్రతి వైపు కొండలు ఉండటంతో పాటు ఇది మరొక గ్రహంలా కనిపిస్తుంది. ఇది ప్రపంచ ముగింపు లాంటిది.

మచ్చల పర్వతం - అర్జెంటీనా: దీనిని రెయిన్బో పర్వతం అని కూడా పిలుస్తారు. ఈ భౌగోళిక లక్షణం ఎర్రటి ఆకుపచ్చ, పసుపు, ఊదా రంగులతో కూడిన సహజ పాలెట్‌ను ఏర్పరచడానికి పేర్చబడిన ఖనిజాలతో కూడి ఉంటుంది.

టేబుల్ మౌంటైన్ - దక్షిణాఫ్రికా: ఈ పర్వతం కేప్ టౌన్‌ను చూస్తూ ఉంటుంది. దీనిని పనోరమా ద్వారా చూడవచ్చు. ఇది హైకింగ్‌లో విభిన్నమైన అనుభవాన్ని అందిస్తుంది. దీని పీఠభూమి సాధారణంగా మేఘాలతో కప్పబడి ఉంటుంది. అది దానిని మరింత గంభీరంగా చేస్తుంది.

మౌంట్ బాటూర్ - ఇండోనేషియా: సందర్శకులు రాత్రుల్లో పర్వత శిఖరంపై సూర్యోదయాన్ని ఆస్వాదించడానికి హైకింగ్‌కు తీసుకెళ్లబడే ఒక నిశ్చల అగ్నిపర్వతం. క్రింద ఉప్పొంగుతున్న లావా సరస్సు ఇప్పటికే మరపురాని అనుభవాన్ని మరింత నాటకీయంగా చేస్తుంది.


చాక్లెట్ కొండలు - ఫిలిప్పీన్స్: ఇది పర్వతాల శ్రేణి కాదు, బోహోల్‌ను కప్పి ఉంచే వేలాది కోన్ ఆకారపు కొండలు. పొడి సీజన్లలో అవి గోధుమ రంగులోకి మారుతాయి. ఇవి కంటికి పెద్ద చాక్లెట్ ముద్దులుగా కనిపిస్తాయి.

# కార్బన్ డయాక్సైడ్ నుంచి కృత్రిమ చక్కెర!

కొత్త పద్ధతి కనుగొన్న చైనా పరిశోధకులు బీజింగ్, జూలై 13: చెరుకు పండించి.. దాని నుంచి చక్కెరను ఉత్పత్తి చేయాలంటే, పెద్ద ఎత్తున భూమి, నీటి వనరులు అవసరం. దీనికి ప్రత్యామ్నాయంగా 'కార్బన్ డయాక్సైడ్'ను చక్కెరగా (సుక్రోజ్) మార్చే సరికొత్త పద్ధతిని చైనా సైంటిస్టులు అభివృద్ధి చేశారు. 'జర్నల్ సైన్స్' కథనం ప్రకారం, తొలుత కార్బన్ డయాక్సైడ్‌ను హైడ్రోజీకరణ చేయటం ద్వారా 'మిథనాల్'ను తయారుచేస్తారు. అటు తర్వాత 'బయోట్రాన్స్‌ఫార్మేషన్' వ్యవస్థలో ఎంజైమ్స్ మిథనాల్ నుంచి కృత్రిమ చక్కెరను విజయవంతంగా తయారుచేసినట్టు 'టియాన్‌జిన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండస్ట్రియల్ బయోటెక్నాలజీ' ప్రకటించింది. సుక్రోజ్ మాత్రమే కాదు..ఫ్రక్టోజ్, పిండిపదార్థాలను కూడా కృత్రిమంగా ఉత్పత్తి చేయవచ్చునని వారి పరిశోధన పత్రం పేర్కొన్నది. 'కార్బన్ డయాక్సైడ్‌ను ఆహారం, రసాయనాలుగా కృత్రిమంగా మార్చటమన్నది.. పర్యావరణం, జనాభా సంబంధిత సవాళ్ల పరిష్కారానికి చక్కటి వ్యూహం' అని 'జర్నల్ సైన్స్' బులెటిన్ తెలిపింది.



# తెలంగాణ స్థితికి ప్రతీక కాకతీయ పత్రిక



భారత స్వాతంత్ర్య పోరాటం సాగుతున్న రోజుల్లో తెలంగాణలో పత్రికలు నిర్వహించిన పాత్ర అనుపమానమైనది. 'అక్షరరూపం దాల్చిన ఒక సిరా చుక్క లక్ష మెదళ్లకు కదలిక' అన్న కాళోజీ మాట పత్రికలు, ప్రజాస్వామ్య మనుగడకు ఆధారమవుతున్నది. తొలి తరంలో బ్రిటిష్ ప్రభుత్వం, ఆ తర్వాత నిజాం సర్కార్ల వల్ల పత్రిక నిర్వహణలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొవాల్సి వచ్చింది. స్వేచ్ఛ, స్వాభిమానాలను కోల్పోకుండా కత్తి మీద సాములా పత్రికా నిర్వహణ చేస్తూ ఒకవైపు దేశ స్వాతంత్ర్యం కోసం, మరోవైపు నిజాం పాలనను అంతమొందించడంలో పత్రికలు కీలకభూమిక పోషించాయి. అదేవిధంగా సామాజిక జీవనంలో విలువలను ప్రతిష్టించడంలోనూ, సమాజ గమనాన్ని నిర్దేశించడంలోనూ కృషి చేసిన పత్రికా ప్రముఖులెందరో ఉన్నారు. ఈ క్రమంలో తెలంగాణలోని పత్రికలు, పాత్రికేయుల అవిరళ కృషి చిరస్మరణీయమైనది. తెలంగాణ చరిత్ర, సాహిత్య, సాంస్కృతిక వైభవాన్ని విశ్వవ్యాప్తం చేయడంలో వరంగల్ ప్రధాన పాత్ర నిర్వహించింది. కాకతీయుల పౌరుష ప్రాభవాలకు నిలువెత్తు సాక్ష్యంగా నిలిచిన రాజధాని నగరమిది. వరంగల్ జిల్లా పత్రికారంగ చరిత్ర సింగిడిని తలపిస్తుంది. అన్ని తత్త్వాలను, అన్ని ఇజాలను, ఎన్నో నిజాలను తనదైన శైలిలో ప్రజలకు అందించి, చైతన్యాన్ని రగిలించిన ఘనత వరంగల్ జిల్లా పత్రికారంగానిది. వరంగల్ జిల్లా పత్రికారంగానికి ప్రథములు 'తెనుగు' పత్రికను వెలువరించిన ఒద్దిరాజు సోదరులు. వీరిని ఆదర్శంగా తీసుకొని వరంగల్ జిల్లాలో దాదాపు 175 పత్రికలు వెలువడటం గర్వకారణం. అలాంటి పత్రికల్లో 'కాకతీయ' వార పత్రిక చేసిన కృషి అజరామరమైనది. పాములపర్తి సదాశివరావు, పీవీ నరసింహారావుల ఆధ్వర్యంలో 1948, సర్వధారి నామ సంవత్సరం దీపావళి రోజున జాతీయ వార పత్రికగా 'కాకతీయ' వెలువడింది. ఈ పత్రికకు సదాశివరావు సంపాదకులుగా వ్యవహరించగా, వరంగల్‌లోని కాకతీయ ప్రెస్‌లో ముద్రించేవారు. ఇది రాజకీయ నేపథ్యంతో వెలువడిన పత్రిక. 1949, జూలై 17 నాటి సంచిక ముఖచిత్రంపై 'ప్రేమించండి ఒకరికొకరు సాయపడండి' అనే సూక్తి కనిపిస్తుంది. బహుశా ఇది వీరి ధ్యేయ వాక్యమై ఉండవచ్చు. పత్రిక వెల 20 పైసలు. ఈ పత్రికలో రాజకీయ, చారిత్రక, సామాజిక, సాంస్కృతిక, సాహిత్య అంశాలతో పాటు వ్యంగ్యాత్మకమైన కార్టూన్లు కూడా కనిపిస్తాయి. అక్కడక్కడ ప్రకటనలు ప్రకటితమయ్యేవి. ప్రజా సమస్యలకు అద్దం పడుతూ పత్రికారంగ చరిత్రలో ఒక గొప్ప రాజకీయ వారపత్రికగా నిలిచిపోయింది 'కాకతీయ'. 1949 నాటిది అయినప్పటికీ, నేటి ప్రముఖ పత్రికలకు దీటైన రీతిలో నాడే వెలువరించడం నిర్వాహకుల కృషికి తార్కాణం. ఇది 1955 వరకు వెలువడింది. చలసాని ప్రసాదరావు, పి.ఎన్.స్వామి, జగదీశ్వర్‌రావు, పెండెం శ్రీనివాసరావు ఇందులో పనిచేశారు. 1949, అక్టోబర్ 21 నాటి సంచికలో 'మనవి- నివేదన' శీర్షికన వెలువడిన సంపాదకీయంలో ఈ పత్రిక ఉద్దేశం, లక్ష్యం సుస్పష్టమయ్యాయి. 'అక్షరాస్యతకు మొహం వాచి దారిద్ర్య, అజ్ఞానాలతో అలమటించి కుమిలి కుమిలి తుదకు అశేష త్యాగాలతో దాస్యశృంఖలాలను పటాపంచలు చేసి ప్రజాతంత్ర చైతన్యంతో ఇప్పుడిప్పుడే ప్రజ్వలిస్తున్న తెలంగాణ, ఈ నూతన స్వాతంత్ర్య వాటిక హైదరాబాదు, ఒక్క సంవత్సరంగా అవిరామంగా కృషి చేస్తూ, ఇంకా స్వరాజ్యాన్ని చేపట్టలేక వినూతనాశారేఖలతో భవిష్యత్తును చిత్రితం చేసుకుంటున్న మా అభిమాన సోదర పౌరకోటి. ఈ పరిసరాల్లో మేము కాకతీయ పత్రిక ద్వారా హృదయ పూర్వకం గా చేస్తున్న కించిత్సేవ వల్ల లేశమైన ప్రజాప్రయోజ నం సాధన అవ్వగలిగిందంటే మా ఉద్యమం ఫలించినట్లు భావించి మేమెంతో ఆనందిస్తాము'. ఈ విధంగా కాకతీయ పత్రిక తన ఉద్దేశాన్ని, లక్ష్యాన్ని నిర్భయంగా, నిజాయితీతో ప్రకటించిన తీరు ఆ పత్రి క పురోగమనానికి మరింత దోహదపడినట్టు తెలుస్తున్నది. ఈ సంపాదకీయం నాటి తెలంగాణ సామాజిక స్థితిని గోచరింపజేస్తుంది. ఈ పత్రిక నడిచినంత కాలం సమకాలీన సమాజానికి సమాచార సేవ చేసింది. చైతన్యపూరితమైన ఆలోచనలను ప్రేరేపించింది. ఎంతో మంది జర్నలిస్టులను తయారు చేసింది. నిజాం వ్యతిరేకోద్యమ సందర్భంలో పోలీసు చర్య తర్వాత మిలిటరీ అధికారి సంజప్ప ఆధ్వర్యంలో వరంగల్ జిల్లాలోని పాకాలలో 24 మంది గిరిజనులను కాల్చి వారిని మిలిటరీ ట్రక్కుకు కట్టి ఊరేగించారు. ఆ వార్తను కాకతీయ విలేకరి పి.ఎన్.స్వామి పత్రికకు పంపించగా, అది ప్రచురితమై నిజాం ప్రభుత్వం దృష్టికి వెళ్లింది. ఆ వార్తను ప్రచురించినందుకు 1948లో పాములపర్తివారికి అప్పటి కలెక్టర్ పళనియప్పన్ నుంచి కబురు అందింది. సమయ పాలనకు ప్రాధాన్యాన్ని ఇచ్చే సదాశివరావు నిర్భయంగా టాంగాలో వెళ్లి 15 నిమిషాలు వేచి చూసినా కలెక్టర్ కార్యాలయానికి రాకపోవడంతో వెనక్కితిరిగి వచ్చేశారు. ఇది వారి ఆత్మ గౌరవానికి ప్రతీక. ఈ విషయం తెలిసిన పళనియప్పన్.. డిప్యూటీ కలెక్టర్‌ను (దువ్వం తాలూకుదారు) పంపించి సదాశివ రావును మళ్లీ పిలిపించారు. ఆ వార్తను ఖండించారు. మార్క్సిస్టు మేధావి అయిన సదాశివరావు మొదట ముద్రించిన వార్తతోపాటు ఖండనను కలిపి మరోమారు ముద్రించారు. ఈ విధంగా కాకతీయ పత్రిక నిజాల్ని నిర్భయంగా జన సామాన్యానికి చేరవేయడంలో నిర్వహించిన పాత్ర పత్రికారంగానికి మార్గదర్శకమైనది. కార్టూనిస్టు మల్లారెడ్డి వేసిన చిత్రాలు ఈ పత్రికకు మరింత వన్నె తెచ్చాయి. 1949, ఆగస్టు 15 నాటి సంచికలో 'విజయ' కలం పేరుతో పీవీ రాసిన 'గొల్లరామవ్వ' కథ ప్రచురితమైంది. నాటి (1947- 48) తెలంగాణ ప్రాంత గ్రామీణ స్థితికి ప్రతిరూపంగా వెలువడిన కథ ఇది. ఈ కథలో రజాకార్లతో జరిగిన సాయుధ పోరాటంలో అజ్ఞాతంలో ఉన్న స్వాతంత్ర్య సమరయోధుడిని గొల్ల రామవ్వ తన మరిదిగా చెప్పి రక్షణ కల్పించడం కథా వస్తువు. కథా ప్రక్రియకు ఉండాల్సిన మౌలిక లక్షణాల న్నీ ఈ కథలో ఉన్నాయి. కథకు అవసరమైన సంక్షిప్తత, సంభాషణల్లో ఔచిత్యం, అద్భుత రీతిలో ఉండాల్సిన ముగింపు ఇందులో ఉన్నాయి. తెలుగు కథా సాహిత్యంలో మణిపూస వంటి కథ 'గొల్లరామవ్వ'. ఆధునిక తెలంగాణ చరిత్రలో 1946- 48 కల్లోల కాలం నాటి రోజులను సమీక్షించుకునేందుకు తెలంగాణ యాసలో రాసిన 'గొల్లరామవ్వ' వంటి కథలను ప్రచురించిన ఘనత కాకతీయ పత్రిక ఖాతాలో చేరింది. రాఘవరెడ్డి, అల్లా దుర్గయ్య, బి.రామరాజు, కాళోజీ, సినారె, సురమౌళి, కోవెల సుప్రసన్న, ధూపాటి సంపత్ కుమారాచార్య, వానమామలై వరదాచార్య, దాశరథి కృష్ణమాచార్య, దాశరథి రంగాచార్య, విద్వాన్ విశ్వం, పొట్లపల్లి రామారావు, ధూపాటి వెంకటరమణ కవులు, విశ్వనాథ సత్యనారాయణ వంటి ప్రముఖులు రాసిన కవితలు, కథలు, వ్యాసాలు కాకతీయ పత్రికలో ప్రచురితమయ్యాయి. దాశరథి కృష్ణమాచార్య రాసిన 'నా తెలంగాణ కోటి రతనాల వీణ', 'మా నిజాం రాజు జన్మజన్మల బూజు' అనే కవితలను మొదట కాకతీయ పత్రికలోనే ప్రచురించారు. యువకులను ప్రోత్సహించి వారిలోని సృజనకు పట్టం కట్టింది ఈ పత్రిక. అంతేకాకుండా వారిని దేశం గర్వించదగిన ప్రముఖ కవులుగా, రచయితలుగా తీర్చిదిద్దిన గొప్ప పత్రిక 'కాకతీయ'. ఈ పత్రిక సాహిత్యానికి సముచిత స్థానం కల్పించి కవితల పోటీని నిర్వహించేది. సాహిత్యం కోసం ప్రత్యేక పేజీని కేటాయించేవారు. తద్వారా సాహితీ విలువలు కలిగిన పత్రికగా పాఠకలోకాన్ని అలరించింది. పాములపర్తి సదాశివరావు, పీవీ నరసింహారావులు జయ, విజయ, రాజహంస, భట్టాచార్య, రాజా వంటి మారుపేర్లతో పాఠకాదరణకు యోగ్యమైన రీతిలో కథలు, వ్యాసాలు మొదలైనవి రాసేవారు.

## ఆయన పగలు చాలా అందంగా మాట్లాడతారు..

# రాత్రైతే.. పుతిన్‌పై ట్రంప్ తీవ్ర వ్యాఖ్యలు





Donald Trump | sÁcÍ« (Russia) అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ( Vladimir Putin)పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ (%ణశీఅఖశ్రీస ్ళతీబఎజూ%) తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ఆయన పగలు చాలా అందంగా మాట్లాడతారని.. కానీ, రాత్రైతే ప్రజలపై బాంబులతో విరుచుకుపడతారని వ్యాఖ్యానించారు. పుతిన్ దుర్మార్గపు ప్రవర్తన తమకు నచ్చట్లేదని ట్రంప్ పేర్కొన్నారు. ఉక్రెయిన్‌తో కాల్పుల విరమణ ఒప్పందం కుదుర్చుకోవాలని అమెరికా చేసిన ప్రతిపాదనను రష్యా ఖండించడంతో ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. మరోవైపు మాస్కోపై కొత్త ఆంక్షలు విధించే యోచన చేస్తున్నట్లు ట్రంప్ సూచన ప్రాయంగా తెలియజేశారు. 'రష్యాపై కొత్తగా, కఠినమైన ఆంక్షలు విధించే అంశాన్ని పరిశీలిస్తున్నాం. సోమవారం (అమెరికా సమయం ప్రకారం) దీనిపై స్పష్టత ఇవ్వగలము' అని ట్రంప్ పేర్కొన్నారు. మాస్కోపై ఆంక్షలకు సంబంధించిన ఓ బిల్లును యూఎస్ సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. రష్యాకు సాయం చేసే దేశాలపై 500శాతం టారిఫ్‌లు విధించేలా ఈ బిల్లును రూపొందించినట్లు సమాచారం.

## పేటీఎం యూజర్లకు గుడ్‌న్యూస్..! 5 కొత్త ఫీచర్లు వచ్చేశాయి.. ఇకపై వాటిని హైడ్ చేయొచ్చు..




పేటీఎం తన ఐదు కొత్త ఆవిష్కరణలతో భారతదేశంలోని చెల్లింపులను మరింత సురక్షితం, వేగవంతం, సౌకర్యవంతంగా మార్చింది. లావాదేవీలను దాచడం, లో స్టేట్‌మెంట్‌లను డౌన్‌లోడ్ చేసుకోవడం, ప్రైవేట్ లను సృష్టించడం, బ్యాంక్ బ్యాలెన్స్‌ను తనిఖీ చేయడం, హోమ్ స్క్రీన్‌లో కోడ్ విడ్జెట్ వంటి ఫీచర్లు తీసుకొచ్చింది. ఇండియాలో డిజిటల్ చెల్లింపులకు లీడర్‌గా నిలిచింది. లక్షలాది మంది డిజిటల్‌గా లావాదేవీలు చేసే విధానాన్ని ప్రాథమికంగా మార్చిన కోడ్‌లు, సౌండ్‌బాక్స్ వంటి పరివర్తన సాంకేతికతలను ప్రవేశపెట్టింది. టెక్నాలజీ-మొదటి, అత్యంత విశ్వసనీయ చెల్లింపుల వేదికగా, %ఖుప్ఎ% రోజువారీ చెల్లింపు అనుభవాలను మెరుగుపరిచే ఆవిష్కరణలలో ముందంజలో ఉంది. కంపెనీ తాజాగా ఐదు కొత్త ఫీచర్లు తీసుకొచ్చింది. ఈ ఫీచర్లు వినియోగదారులు, వ్యాపారుల అభివృద్ధి చెందుతున్న అవసరాలను తీర్చడానికి వాడుకలో సౌలభ్యం, అగ్రశ్రేణి భద్రత, ఫీచర్-రిచ్ డిజైన్‌ను మిళితం చేస్తాయి. స్వచ్ఛమైన మార్కెటింగ్ కంటే ఉత్పత్తి శ్రేష్ఠతపై అవిశ్రాంత దృష్టితో సురక్షితమైన, వేగవంతమైన, విశ్వసనీయ చెల్లింపుల కోసం గో-టు యాప్‌గా మారింది. ఫ్రీలాన్సర్లు, దుకాణదారులు, విద్యార్థులు, వ్యాపారాలు, గృహాలకు చెల్లింపులను సులభతరం చేసే కింది ఆవిష్కరణలను పరిచయం చేసే ఏకైక యాప్ ఇదే.

### పేమెంట్ హిస్టరీ నుంచి లావాదేవీలను హైడ్ చేయవచ్చు

ప్రైవసీ ఫీచర్.. వినియోగదారులకు వారి పేమెంట్స్ హిస్టరీ నుండి నిర్దిష్ట %ఖూ×% లావాదేవీలను హైడ్ చేయవచ్చు. బహుమతులు, వ్యక్తిగత ఖర్చులు లేదా గోప్య బదిలీలు వంటి సున్నితమైన చెల్లింపులపై వారికి ఎక్కువ నియంత్రణను ఇస్తుంది. దాచిన చెల్లింపులు 'బ్యాలెన్స్ అండ్ హిస్టరీ' నుండి తీసివేయబడతాయి. సురక్షితమైన "దాచిన చెల్లింపులను వీక్షించండి" విభాగానికి మార్పు జరుగుతుంది. వినియోగదారు మాత్రమే దాన్ని యాక్సెస్ చేయవచ్చు.

### ఫార్మాట్‌లో స్టేట్‌మెంట్‌ను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు

ఫార్మాట్‌లలో లావాదేవీ స్టేట్‌మెంట్‌లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఖర్చులను ట్రాక్ చేయడం, బడ్జెట్‌లను నిర్వహించడం, అకౌంటింగ్, ఆర్థిక రికార్డులను నిర్వహించడం సులభం చేస్తుంది. ఈ అనుకూలమైన ఫీచర్ అకౌంటింగ్, పన్ను ప్రయోజనాల కోసం స్పష్టమైన, డౌన్‌లోడ్ చేయగల నివేదికలను అందించడం ద్వారా వ్యక్తిగత, వ్యాపార అవసరాలకు మద్దతు ఇస్తుంది.

### మొబైల్ నంబర్‌లను ప్రైవేట్‌గా ఉంచడానికి ని మార్చుకోవచ్చు

పర్సనలైజ్ లను సృష్టించడానికి.. లేదా వంటి హ్యాండిల్‌లతో సురక్షిత చెల్లింపులను ప్రారంభించడం, మొబైల్ నంబర్‌లను పంచుకోవాల్సిన అవసరాన్ని తొలగిస్తుంది. ఇది ప్రైవసీని మెరుగుపరుస్తుంది. సురక్షితంగా లావాదేవీలు చేయడానికి ఒక ప్రత్యేకమైన, అనుకూలమైన మార్గాన్ని అందిస్తుంది.

### లింక్డ్ బ్యాంక్ ఖాతాలలో బ్యాలెన్స్‌ను తనిఖీ చేయండి

లింక్డ్ బ్యాంక్ ఖాతా బ్యాలెన్స్‌ను తనిఖీ చేసే సామర్థ్యాన్ని అందిస్తుంది, అలాగే ప్లాట్‌ఫామ్‌లో సృష్టించబడిన హ్యాండిల్స్ ద్వారా లింక్ చేయబడిన అన్ని బ్యాంక్ ఖాతాలలో మొత్తం బ్యాలెన్స్‌ను వీక్షించగలదు. ఇది బహుళ బ్యాంకింగ్ యాప్‌ల మధ్య మారకుండా నిధులను పర్యవేక్షించడానికి ఏకీకృత, అనుకూలమైన మార్గాన్ని అందిస్తుంది.

### స్మార్ట్‌ఫోన్ హోమ్ స్క్రీన్‌పై విడ్జెట్

'డబ్బును స్వీకరించండి' విడ్జెట్‌ను పరిచయం చేస్తుంది, దీని ద్వారా క్యాబ్ డ్రైవర్లు, డెలివరీ ఏజెంట్లు, ఫ్రీలాన్సర్‌లు తమ కోడ్‌ను నేరుగా స్మార్ట్‌ఫోన్ హోమ్ స్క్రీన్‌పై ఉంచడానికి వీలు కల్పిస్తుంది. ఇది యాప్‌ను తెరవకుండానే త్వరితంగా, సులభంగా పేమెంట్ రిసీవ్ చేసుకోవచ్చు. లావాదేవీలను వేగంగా, మరింత సౌకర్యవంతంగా చేస్తుంది. అదనంగా ప్లాట్‌ఫామ్ లైట్‌లో ఆటో టాప్-అప్‌ను ప్రవేశపెట్టింది. ఇది లింక్ చేయబడిన బ్యాంక్ ఖాతా తక్కువగా ఉన్నప్పుడు బ్యాలెన్స్‌ను స్వయంచాలకంగా తిరిగి నింపుతుంది. ఇది చిన్న, రోజువారీ లావాదేవీలకు అంతరాయం లేని చెల్లింపులను నిర్ధారిస్తుంది, బ్యాంక్ స్టేట్‌మెంట్‌లను నీట్‌గా, గజిబిజి లేకుండా ఉంచుతూ అనుకూలమైన, సజావుగా నగదు రహిత అనుభవాన్ని అందిస్తుంది.

## బంగారం కన్నా వెరీ చీప్.. దీన్ని నమ్ముకుంటే మాత్రం లాభాల పంటే..



ద్రవ్యోల్బణం నుంచి సంపదను కాపాడుకోవడానికి, ఆర్థిక అనిశ్చితిని తట్టుకోవడానికి వెండి ఎప్పటినుంచో నమ్మకమైన సాధనం. భౌతిక ఆస్తిగా, పరిమిత లభ్యత కలిగి ఉండటంవల్ల దీని విలువ నిలకడగా ఉంటుంది. చాలామంది మదుపరులు తమ పోర్ట్‌ఫోలియోలను విస్తరించడానికి, కరెన్సీ విలువ తగ్గకుండా చూసుకోవడానికి, ఆర్థిక భద్రత కోసం వెండిని ఆశ్రయిస్తారు. మీరు కొత్తగా పెట్టుబడి పెట్టేవారైనా, అనుభవజ్ఞులైనా.. దీర్ఘకాలిక సంపద సృష్టికి వెండి స్థిరమైన, బహుముఖ అవకాశాలను అందిస్తుంది. మీరు నాణేలు, కడ్డీలు లేదా ఆభరణాల రూపంలో వెండిని కొనుగోలు చేయవచ్చు. వెండి నాణేలు విస్తృతంగా లభిస్తాయి, సులభంగా నిల్వ చేయవచ్చు లేదా విక్రయించవచ్చు. వెండి కడ్డీలు వివిధ పరిమాణాల్లో వస్తాయి, గ్రాముకు మెరుగైన విలువను అందిస్తాయి. మీరు చాలా సంవత్సరాలు వెండిని కొని దాచుకోవాలని అనుకుంటే దానిని సురక్షితమైన లాకర్ లేదా బ్యాంకు వాల్ట్‌లో నిల్వ చేయడం మంచిది.

### సిల్వర్ ఈటీఎఫ్‌లు (ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్స్)

సిల్వర్ ఈటీఎఫ్‌లు అంటే వెండిని భౌతికంగా సొంతం చేసుకోకుండానే పెట్టుబడి పెట్టవచ్చు. ఈ ఫండ్స్ వెండి మార్కెట్ ధరను ట్రాక్ చేస్తాయి. సాధారణ షేర్ల వలె స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో వర్తకం అవుతాయి. భారతదేశంలో, అనేక మ్యూచువల్ ఫండ్ సంస్థలు సిల్వర్ ఈటీఎఫ్‌లను అందిస్తున్నాయి. ఇది చిన్న మొత్తాలతో మదుపరులు పెట్టుబడి పెట్టడాన్ని సులభతరం చేస్తుంది.

### డిజిటల్ సిల్వర్

డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లతో, మీరు ఇప్పుడు ఆన్‌లైన్‌లో చిన్న మొత్తాల్లో (ఒక గ్రాము కూడా) వెండిని కొనవచ్చు. మీ వెండిని విక్రేత సురక్షితంగా నిల్వ చేస్తారు. మీరు తర్వాత విక్రయించడానికి లేదా భౌతిక డెలివరీ అడగడానికి ఎంచుకోవచ్చు. ఇది సౌకర్యవంతంగా ఉంటుంది, కాగిత రహిత పెట్టుబడిని ఇష్టపడేవారికి అనుకూలంగా ఉంటుంది.

### సిల్వర్ మైనింగ్ స్టాక్స్

వెండిని తవ్వే కంపెనీలలో పెట్టుబడి పెట్టడం అధిక రాబడిని ఇవ్వగలదు, కానీ అధిక నష్టాలు ఉంటాయి. ఈ స్టాక్స్ వెండి ధరలు మాత్రమే కాకుండా, కంపెనీ పనితీరు, మార్కెట్ పోకడలు, నిర్వహణ సమస్యల వల్ల ప్రభావితమవుతాయి.

### సిల్వర్ ఫ్యూచర్స్

అనుభవజ్ఞులైన మదుపరులకు, సిల్వర్ ఫ్యూచర్స్ మరో ఎంపిక. ఇవి నిర్ణీత ధరకు తర్వాత తేదీలో వెండిని కొనడానికి లేదా విక్రయించడానికి ఒప్పందాలు. అయితే, వీటికి లోతైన మార్కెట్ అవగాహన, అధిక స్థాయి నష్టం ఉంటాయి.

### వెండిలో పెట్టుబడి లాభాలు

**ద్రవ్యోల్బణం నుంచి రక్షణ:** కరెన్సీ విలువ తగ్గినప్పుడు వెండి మీ సంపదను రక్షిస్తుంది.

**ధర అందుబాటు:** బంగారం కన్నా వెండి చౌక. ఎక్కువమందికి అందుబాటులో ఉంటుంది.

**అధిక డిమాండ్:** ఎలక్ట్రానిక్స్, సోలార్ ప్యానెల్స్ వంటి పరిశ్రమల్లో దీనిని ఉపయోగిస్తారు. ఇది దీర్ఘకాల డిమాండ్‌ను పెంచుతుంది.

**పోర్ట్‌ఫోలియో విస్తరణ:** స్టాక్స్, బాండ్లు లేదా రియల్ ఎస్టేట్ పోర్ట్‌ఫోలియోకు వెండిని చేర్చడం సమతుల్యతను ఇస్తుంది.

**సులభంగా అమ్మకం:** వెండిని ఆన్‌లైన్‌లో, ఆఫ్‌లైన్‌లో సులభంగా కొనవచ్చు, అమ్మవచ్చు.

వెండిలో పెట్టుబడి పెట్టడం దీర్ఘకాలం పాటు మీ సంపదను పెంచుకోవడానికి, భద్రపరచుకోవడానికి ఆచరణాత్మక మార్గం.

## డీమార్ట్‌లో తెగ షాపింగ్ చేస్తున్నారా? ఈ ఒక్కటి తెలిస్తే డిస్కౌంట్ కంటే ఎక్కువే..
















డీ మార్ట్‌లో డిస్కౌంట్లు ఎక్కువగా ఉన్నాయని తెగ షాపింగ్ చేస్తున్నారా.? అయితే కొంచెం ఆగండి. ఈ వార్త చదివేయండి. ఈ ఒక్క పని చేస్తే.. డిస్కౌంట్లు కంటే ఎక్కువగా డబ్బు ఆదా చేయవచ్చు. మరి అదేంటో ఇప్పుడు తెలుసుకుందామా.. ఆ వివరాలు..

డీమార్ట్.. బట్టలు, పండ్లు, నిత్యావసర వస్తువులు.. ఇలా దొరకని వస్తువు అంటూ ఏది ఉండదు. డిస్కౌంట్లు, 1о1 ఆఫర్లు లాంటివి పెట్టి కస్టమర్లను ఆకర్షిస్తుంది. ప్రతీ వారం నార్మల్‌గా ఇంటి షాపింగ్ చేయడం వరకు ఓకే.. ఆఫర్లు పెట్టారు కదా అని తెగ షాపింగ్ చేస్తుంటే.. ఓసారి ఇది చూడండి.

డీమార్ట్‌లో ఆఫర్లు ఉన్నాయ్ కదా అని.. ఎగబడి కొనే బదులు.. డీమార్ట్ షేర్స్‌ను మీరు కొంటే.. డబ్బులు డబుల్ అవ్వడం ఖాయం. అదెలా అని అనుకుంటున్నారా.. ప్రస్తుతం డీమార్ట్(అవెన్యూ సూపర్‌మార్ట్స్ లిమిటెడ్) షేర్ రూ. 4070.20గా ఉంది.

గత వారం రోజుల్లో అంతర్జాతీయంగా నెలకొన్న అనిశ్చితలు కారణంగా ఈ షేర్ ధర డ్రాప్ అవుతోంది. సుమారు రూ. 213.90 మేరకు తగ్గింది. మీరు ఈ షేర్‌లో ఇన్వెస్ట్ చేస్తే.. కేవలం ఆరు నెలలలోనే డబ్బులు డబుల్ అవ్వడం ఖాయం.

ప్రస్తుతం షేర్ వాల్యూ డౌన్‌సైడ్ ఉన్నప్పటికీ.. కచ్చితంగా వచ్చే ఆరు నెలలలో ఇది మళ్లీ పెద్ద బుల్ రన్ ఇవ్వడం ఖాయం. అలాగే 1 ఫలితాలు వచ్చాక.. షేర్ కచ్చితంగా దూసుకుపోతుందని అనలిస్టులు అభిప్రాయపడుతున్నారు.

ఈ షేర్ 52 వీక్ హై నుంచి ప్రస్తుతం డౌన్ ట్రెండ్‌లో ట్రేడ్ అవుతోంది. కానీ మరో ఆరు నెలల్లోనే సరికొత్త 52 వీక్ హై టచ్ అవ్వడం ఖాయం అని చెబుతున్నారు. డీమార్ట్ గత 52 వీక్ హై 5484.85గా ఉంది.

## మీ పాన్ కార్డుపై మరొకరు రుణం తీసుకున్నారా? ఇలా 2 నిమిషాల్లో తెలుసుకోండి




మీరు ఇంట్లో హాయిగా కూర్చుని ఉన్నప్పుడు ఒక మోసగాడు మీ పాన్ కార్డు ఉపయోగించి రుణం తీసుకుంటాడు. ఇలాంటివి అప్పుడప్పుడు జరుగుతూనే ఉంటాయి. మీకు దాని గురించి కూడా ఏమీ తెలియదు. అప్పుడు ఒక రోజు అకస్మాత్తుగా మీకు.. మీ జేబులో ఉంచుకునే పాన్ కార్డ్ కేవలం గుర్తింపు కార్డు మాత్రమే కాదు, మీ మొత్తం ఆర్థిక జీవితానికి 'మాస్టర్ కీ' లాంటిది. బ్యాంకు ఖాతా తెరవడం నుండి రుణం తీసుకోవడం, ఐటీఆర్ దాఖలు చేయడం వరకు ప్రతిచోటా ఇది అవసరం. అవసరమైనప్పుడు దాని సమాచారాన్ని అధికారులతో కూడా పంచుకుంటాము. కానీ ఈ పాన్ కార్డు ఇతరుల చేతుల్లోకి వెళితే ఏమవుతుందో ఎప్పుడైనా ఆలోచించారా? మీరు ఇంట్లో హాయిగా కూర్చుని ఉన్నప్పుడు ఒక మోసగాడు మీ పాన్ కార్డు ఉపయోగించి రుణం తీసుకుంటాడు. ఇలాంటివి అప్పుడప్పుడు జరుగుతూనే ఉంటాయి. మీకు దాని గురించి కూడా ఏమీ తెలియదు. అప్పుడు ఒక రోజు అకస్మాత్తుగా మీకు బ్యాంకు నుండి రికవరీ నోటీసు వస్తుంది. మీరు పెద్ద మోసానికి బలైపోవడమే కాకుండా, మీ స్కోరు కూడా చాలా దారుణంగా మారుతుంది. భవిష్యత్తులో మీకు ఎటువంటి రుణం లభించదు. నేటి డిజిటల్ యుగంలో ఈ ప్రమాదం గతంలో కంటే ఎక్కువగా పెరిగింది. అందువల్ల మీ పాన్ కార్డును మరెవరూ ఉపయోగిస్తున్నారో లేదో తనిఖీ చేయడం చాలా ముఖ్యం. దీని ద్వారా మీరు కేవలం 2 నిమిషాల్లో తెలుసుకోవచ్చు.

### ఈ మోసం ఎలా జరుగుతుంది?

బ్యాంకులు రుణం ఇచ్చే ముందు అనేక రకాల ధృవీకరణలు చేసినప్పటికీ, తెలివైన మోసగాళ్ళు వ్యవస్థలోకి ప్రవేశించడానికి మార్గాలను కనుగొంటారు. వారు ఫిన్‌టెక్ యాప్‌లు లేదా చిన్న రుణం ఇచ్చే కంపెనీలను లక్ష్యంగా చేసుకుంటారు. ఇక్కడ ధృవీకరణ ప్రక్రియ కొంచెం బలహీనంగా ఉండవచ్చు.

### ప్రమాదం ఏమిటి?

రుణం మీ పేరు మీద ఉంది కాబట్టి దానిని తిరిగి చెల్లించే చట్టపరమైన బాధ్యత మీదే అవుతుంది. రుణ చెల్లించనప్పుడు మీ స్కోరు వేగంగా పడిపోతుంది. 750 కంటే ఎక్కువ స్కోరు మంచిది. కానీ డిఫాల్ట్ దానిని 500 కి కూడా తగ్గించవచ్చు.

### భవిష్యత్తులో రుణం పొందడం కష్టం.

చెడు స్కోరుతో భవిష్యత్తులో మీరు క్రెడిట్ కార్డ్, గృహ రుణం లేదా కారు రుణం పొందడం దాదాపు అసాధ్యం. ఈ మోసాన్ని తెలుసుకోవడానికి అతిపెద్ద, సులభమైన ఆయుధం మీ రిపోర్ట్. ఇది మీ ఆర్థిక జాతకం. ఇది మీ పేరు మీద నడుస్తున్న ప్రతి లోన్, క్రెడిట్ కార్డ్ గురించి సమాచారాన్ని కలిగి ఉంటుంది. లేదా హైమార్క్ వంటి ఏదైనా క్రెడిట్ బ్యూరో వెబ్‌సైట్ నుండి మీరు మీ నివేదికను తనిఖీ చేయవచ్చు. ఇది కాకుండా, వంటి అనేక యాప్‌లు కూడా ఈ సౌకర్యాన్ని అందిస్తాయి.

### వెబ్‌సైట్‌లో ఎలా తనిఖీ చేయాలి?

వెబ్‌సైట్‌ను సందర్శించండి ముందుగా, అధికారిక వెబ్‌సైట్ కి వెళ్లండి. మీ స్కోర్‌ను పొందండి హోమ్‌పేజీలో మీకు 'గెట్ యువర్ సిబిల్ స్కోర్' అనే పెద్ద బటన్ కనిపిస్తుంది. దానిపై క్లిక్ చేయండి. మీ ఖాతాను సృష్టించండి (ఇప్పటికే కాకపోతే) మీరు మీ ఇమెయిల్ ఐడి, మొబైల్ నంబర్, పేరు, పుట్టిన తేదీ వంటి సమాచారాన్ని పూరించడం ద్వారా పాస్‌వర్డ్‌ను సృష్టించుకోవాలి. రకంలో 'ఆదాయ పన్ను నంబర్ 'ని ఎంచుకుని, మీ కార్డ్ నంబర్‌ను నమోదు చేయండి. మీ గుర్తింపును ధృవీకరించండి మీ గుర్తింపును ధృవీకరించడానికి మిమ్మల్ని కొన్ని ప్రశ్నలు అడుగుతారు. ఈ ప్రశ్నలు మీ క్రెడిట్ చరిత్రకు సంబంధించినవి కావచ్చు (ఉదాహరణకు, 'మీ ఈ క్రెడిట్ కార్డ్ పరిమితి ఎంత?' లేదా 'మీ ఈ రుణం ఏ బ్యాంకు నుండి నడుస్తోంది?'). వాటికి సరిగ్గా సమాధానం ఇవ్వండి. మీ క్రెడిట్ నివేదికను చూడండి వెరిఫికేషన్ పూర్తయిన తర్వాత, మీ డాష్‌బోర్డ్ ఓపెన్ అవుతుంది. ఇక్కడ మీరు మీ %జ×దీ×ూ% స్కోర్‌ను చూస్తారు (300 నుండి 900 మధ్య సంఖ్య). డాష్‌బోర్డ్‌లోని 'ఖాతాలు' లేదా 'విచారణలు' విభాగానికి వెళ్లండి. 'ఖాతాలు' విభాగంలో మీ పేరు మీద నడుస్తున్న అన్ని రుణాలు (వ్యక్తిగత రుణం, కారు రుణం, గృహ రుణం), క్రెడిట్ కార్డుల జాబితాను మీరు చూస్తారు. ఈ జాబితాను జాగ్రత్తగా చూడండి. మీరు తీసుకోని లోన్ లేదా క్రెడిట్ కార్డ్ చూసినట్లయితే, మీరు మోసానికి గురయ్యారని అర్థం చేసుకోండి.

### మోసం జరిగితే వెంటనే ఏమి చేయాలి?

మీ నివేదికలో తెలియని రుణం కనిపిస్తే, భయపడకండి. వెంటనే ఈ చర్యలు తీసుకోండి: క్రెడిట్ బ్యూరోను సంప్రదించండి ముందుగా, లేదా మీరు ఏ బ్యూరో నుండి నివేదిక తీసుకున్నారో దానితో 'వివాద పరిష్కారం' లేదా 'ఫిర్యాదు' దాఖలు చేయండి. ఈ రుణం మీది కాదని వారికి చెప్పండి. సంబంధిత బ్యాంకు/కంపెనీని సంప్రదించండి వెంటనే రుణం తీసుకున్న బ్యాంకు లేదా ఫిన్‌టెక్ కంపెనీని సంప్రదించి మోసాన్ని నివేదించండి. పోలీసులకు ఫిర్యాదు చేయండి మీకు సమీపంలోని పోలీస్ స్టేషన్‌లో లేదా నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ లో లేదా హెల్ప్‌లైన్ నంబర్ 1930కి కాల్ చేయడం ద్వారా నమోదు చేయండి.

## భారత్ మార్కెట్‌లోకి టెస్లా ఎంట్రీ తేదీ ఖరారు జూలై 15న ముంబైలో టెస్లా తొలి షోరూమ్ ప్రారంభం




అమెరికాకు చెందిన ఎలక్ట్రిక్ కార్ల తయారీ సంస్థ టెస్లా భారత మార్కెట్లోకి ప్రవేశించడం ఖరారైంది. భారత్‌లో తమ కార్ల విక్రయాలు ప్రారంభించడానికి మస్క్ కంపెనీ జులై 15న ముంబయిలో తొలి షోరూం ప్రారంభించనున్నట్లు ప్రకటించింది. ముంబయిలోని బాంద్రా కుర్లా కాంప్లెక్స్‌లో టెస్లా షోరూంను ప్రారంభించే అవకాశం ఉన్నట్లు... అమెరికాకు చెందిన ఎలక్ట్రిక్ కార్ల తయారీ సంస్థ టెస్లా భారత మార్కెట్లోకి ప్రవేశించడం ఖరారైంది. భారత్‌లో తమ కార్ల విక్రయాలు ప్రారంభించడానికి మస్క్ కంపెనీ జులై 15న ముంబయిలో తొలి షోరూం ప్రారంభించనున్నట్లు ప్రకటించింది. ముంబయిలోని బాంద్రా కుర్లా కాంప్లెక్స్‌లో టెస్లా షోరూంను ప్రారంభించే అవకాశం ఉన్నట్లు తెలిపాయి. ఇందుకోసం ఇప్పటికే 5 వై మోడల్ కార్లు ముంబయికి చేరుకున్నట్లుగా తెలుస్తోంది. చైనాలోని షాంఘై నుంచి వాటిని తీసుకొచ్చినట్లు సమాచారం. అనంతరం దిల్లీలోనూ మరో షోరూం ఏర్పాటుచేయడానికి యోచిస్తున్నట్లు తెలుస్తోంది. టెస్లా భారత మార్కెట్లోకి ప్రవేశించేందుకు 2021 నుంచి ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇందుకోసం ఈవీలపై దిగుమతి సుంకాలను గణనీయంగా తగ్గించాలని మస్క్ కంపెనీ డిమాండ్ చేసింది. ఇందుకు కేంద్ర ప్రభుత్వం కొన్ని షరతులు విధించింది. దేశీయంగా తయారీ ప్రారంభించడంతో పాటు ప్రాంతీయంగానే విడిభాగాలు కొనుగోలు చేయాలన్న షరతు పెట్టింది. ఇందుకు మస్క్ అభ్యంతరం వ్యక్తంచేయడంతో టెస్లా ఎంట్రీ ఆలస్యమవుతూ వచ్చింది. 2025 జులై.. కమింగ్‌సూన్ ఇండియా అంటూ ఎక్స్‌లో పోస్ట్ చేసింది టెస్లా. జులై 15న ఉదయం 10:30 నుంచి రిజిస్ట్రేషన్లు ప్రారంభిస్తున్నట్లు ప్రకటించింది. లాంచింగ్ ఈవెంట్‌కి ఇప్పటికే ఆహ్వానాలు పంపింది టెస్లా. చైనా షాంఘై నుంచి ముంబై షోరూమ్‌కి ఇప్పటికే ఐదు %% మోడల్ కార్లు తరలించింది. ఇటీవల ప్రధాని మోదీ అమెరికా వెళ్లినప్పుడు మస్క్ జరిపిన చర్చలు ఫలించడంతో టెస్లా ఎంట్రీకి లైన్‌క్లియరైంది. దాంతో, ఇప్పుడు భారత్‌లోకి ఆఫీషియల్‌గా ఎంట్రీ ఇస్తోంది అమెరికా ఎలక్ట్రిక్ కార్ల తయారీ కంపెనీ టెస్లా

# బికినీలో.. మన్మథుడు అన్ను అందాల విందు

‘తాగితే కదా.. నచ్చుతుందో లేదో తెలిసేది... అంటూ మన్మథుడు సినిమాలో మృదు మధుర స్వరం, అమాయకత్వంతో ఆకట్టుకున్న అన్షు ఇప్పుడు మాత్రం సోషల్ మీడియాలో ఓ రేంజ్‌లో గ్లామర్ షోతో నెట్టింట రచ్చ చేస్తోంది. రెండు దశాబ్దాల క్రితం నాగార్జున మన్మథుడు సినిమాతో ఎంట్రీ ఇచ్చి చేసిన రెండు మూడు సినిమాలతోనే స్టార్ హీరోయిన్ స్టేటస్ తెచ్చుకున్న ఈ నటి ఆ చిత్రం తర్వాత ప్రభాస్‌తో రాఘవేంద్ర, తమిళంతో ప్రశాంతో ఓ సినిమా తెలుగులో గెస్ట్ పాత్రల్లో మాత్రమే నటించిన ఈ ముద్దుగుమ్మ ఆపై రీర్ ఊపందుకుంటున్న సమయంలోనే పెళ్లి చేసుకుని విదేశాలకు వెళ్లి పోయింది. ఇటీవల సందీప్ కిషన్, రావు రమేశ్ మజాకాతో తిరిగి సినిమాల్లోకి రీ ఎంట్రీ ఇచ్చింది. కానీ మూవీ అంతగా విజయవంతం కాకపోవడంతో ఏవైనా ఛాన్సులు వస్తే వస్తా అన్నట్లు విదేశాలకు తిరిగి వెళ్లిపోయింది. అయితే పెళ్లై ఇద్దరు పిల్లలున్నా ఈ అమ్మడు సోషల్ మీడియాలో మాత్రం చాలా యాక్టివ్‌గా ఉంటూ ఫాలోవర్స్‌ను సంపాదించుకుంది. తాజాగా తన భర్త , పిల్లలతో కలిసి దుబాయ్ ట్రిప్‌కు వెళ్లిన ఈ భామ అక్కడ ఓ ఖరీదైన హొటల్‌లో బస చేసి, స్విమ్మింగ్ పూల్‌లో సేద తీరుతూ అందాలు ఆరబోస్తూ అభిమానులకు సడన్ షాక్ ఇచ్చింది. ఆ ఫొటోలు చూసిన వారంతా అన్షును ఇంత హాట్‌గా ఎన్నడూ చూడలేదంటు కామెంట్లు చేస్తున్నారు. సినిమాల్లోనూ ఎప్పుడూ అందాల ప్రదర్శణ చేయని ఈ బ్యూటీ ఇప్పుడేంటీ ఇంతగా గ్లామర్ ట్రీట్ ఇస్తుందంటూ అనుకుంటున్నారు.



# క్లీవేజ్ అందాలతో విష్ణు ప్రియ రచ్చ



# సెన్సార్ పూర్తి చేసుకున్న ‘మై బేబీ’ జూలై 18న గ్రాండ్ రిలీజ్

ఇటీవల తమిళంలో విడుదలై భారీ విజయం సాధించిన ‘డి.ఎన్.ఎ’ చిత్రం ఇప్పుడు తెలుగు ప్రేక్షకులను అలరించడానికి సిద్ధమవుతోంది. ఎస్.కె. పిక్చర్స్ బ్యానర్‌పై నిర్మాత సురేష్ కొండేటి ఈ చిత్రాన్ని ‘మై బేబి’ పేరుతో ఈనెల జూలై 18న విడుదల చేయబోతున్నారు. ఈ సందర్భంగా మూవీ సెన్సార్‌ను పూర్తి చేసుకుంది. గతంలో ‘ప్రేమిస్తే’, ‘జర్నీ’, ‘షాపింగ్ మాల్’, ‘పిజ్జా’ వంటి 15 విజయవంతమైన చిత్రాలను నిర్మాతగా అందించిన సురేష్ కొండేటి, డిస్ట్రిబ్యూటర్‌గా 85కు పైగా సినిమాలను విడుదల చేశారు. ‘మై బేబి’ ఆయన నిర్మాణంలో వస్తున్న 16వ చిత్రం. ఈ సినిమా కూడా భారీ విజయం సాధిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. అధర్వ మురళి మరియు నిమిషా సజయన్ జంటగా నటించిన ఈ క్రైమ్ థ్రిల్లర్ చిత్రానికి నెల్సన్ వెంకటేసన్ దర్శకత్వం వహించారు. 2014లో ఒక సాఫ్ట్‌వేర్ ఆర్కిటెక్ట్ జీవితంలో జరిగిన ఒక దుర్ఘటన ఆధారంగా ఈ కథ రూపొందిందని చిత్ర బృందం తెలిపింది. గ్రిప్పింగ్ స్క్రీన్‌ప్లేతో కూడిన భావోద్వేగభరితమైన కథాంశం ఈ సినిమా ప్రత్యేకత అని మేకర్స్ చెబుతున్నారు. ఈ చిత్రాన్ని ఎస్.కె. పిక్చర్స్ ద్వారా విడుదల చేయనున్నారు. సాయి చరణ్ తేజ పుల్లా, దుప్పటి గట్టు సారిక రెడ్డి ఈ చిత్రానికి సహ నిర్మాతలుగా వ్యవహరించారు.






# బిగ్‌బాస్ షోలో ఛాన్స్ వస్తే వెళ్తారా? పీలింగ్స్ సింగర్ ఆన్సరిదే!

అల్లు అర్జున్ హీరోగా నటించిన పుష్ప 2 మూవీలో వస్తుండాయి పీలింగ్స్ పాట ఎంత సెన్సేషన్ అయిందో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ఈ పాట కోసం సినిమా ఇండస్ట్రీలోని టాప్ సింగర్స్‌ను కాదని జానపద గాయని దాస లక్ష్మితో పాడించారు. నిర్మల్ జిల్లా ముథోల్ మండలం గన్నోర గ్రామానికి చెందిన లక్ష్మి చిన్నప్పటినుంచే ఫోక్ సాంగ్స్ పాడుతుండేది. పలు పాటల ప్రోగ్రామ్స్‌లోనూ పాల్గొనేది. యూట్యూబ్ వల్ల లక్ష్మి చాలా పాపులర్ అయింది.

**పుష్ప 2లో ఛాన్స్**

తిన్నా తీరం పడుతలే.. కూసున్నా తీరం పడుతలే.., ఆనాడేమన్నంటినా తిరుపతి.. నిన్ను ఈనాడేమన్నంటినా తిరుపతి వంటి పాటలు ఆమెకు బోలెడంత పేరు తెచ్చిపెట్టాయి. ఇంకేముంది, దర్శకుడు సుకుమార్, సంగీత దర్శకుడు దేవిశ్రీప్రసాద్.. లక్ష్మి టాలెంట్ గురించి తెలుసుకుని వెంటనే పుష్ప 2లో ఛాన్స్ ఇచ్చారు. అలా ఆమె వస్తుండాయి పీలింగ్స్ పాట పాడింది. అంతకుముందు బ్యాచ్ మూవీలో ఓ పాట, దసరాలో ధూమ్ ధామ్ దోస్తాన్ సాంగ్ పాడింది.

**బిగ్‌బాస్ నుంచి ఆఫర్ వస్తే..**

బిగ్‌బాస్ షోలో ఛాన్స్ వస్తే వెళ్తారా? అన్న ప్రశ్నకు లక్ష్మి తాజాగా ఇలా స్పందించింది. బిగ్‌బాస్ షోకి వెళ్లాలన్న ఆలోచనే రాలేదు. ఎందుకంటే నా భర్త, ఏడాదిన్నర పిల్లాడే నా ప్రపంచం. వారిని విడిచిపెట్టి ఎక్కడికీ వెళ్లలేను. బాబు ఇంకా చిన్నవాడు కాబట్టి దుబాయ్, మస్కట్ వంటి దేశాల్లో మూడు, నాలుగు రోజుల ప్రోగ్రామ్స్ ఉంటేనే వెళ్లలేకపోతున్నాను. నేను బిగ్‌బాస్ షో చూస్తూ ఉంటాను. ఒకవేళ ఛాన్స్ వస్తే వెళ్లడానికి ప్రయత్నిస్తాను అని లక్ష్మి చెప్పుకొచ్చింది.



# శ్రీకృష్ణ దేవరాయ బయోపిక్‌లో రిషబ్ శెట్టి?

కాంతార సినిమాతో దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్న నటుడు రిషబ్‌శెట్టి ప్రస్తుతం వరుస ప్రాజెక్ట్‌లను ఓకే చేస్తున్నాడు. ఇప్పటికే కాంతార ప్రీక్వెల్‌ను తెరకెక్కిస్తున్న రిషబ్ మరోవైపు మరాఠా యోధుడు ఛత్రపతి శివాజీ పాత్రలో రాబోతున్న ఒక సినిమాలో నటించబోతున్నాడు. అయితే ఈ రెండు ప్రాజెక్ట్‌లే కాకుండా మరో క్రేజీ ప్రాజెక్ట్‌ను రిషబ్ శెట్టి చేయబోతున్నట్లు తెలుస్తుంది. ప్రముఖ బాలీవుడ్ దర్శకుడు అశుతోష్ గోవారికర్‌తో కలిసి రిషబ్ ఒక భారీ చారిత్రక చిత్రంలో నటించబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఆంధ్ర భోజుడు, విజయనగర సామ్రాజ్య చక్రవర్తి శ్రీకృష్ణదేవరాయల జీవిత చరిత్ర ఆధారంగా ఈ చిత్రం తెరకెక్కబోతుంది. కాగా దీనికి సంబంధించి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. “పానిపట్”, “జోధా అక్బర్”, “మొహెంజోదారో”, “లగాన్” వంటి హిస్టారికల్ చిత్రాలను తెరకెక్కించిన అశుతోష్ గోవారికర్ శ్రీకృష్ణదేవరాయలు బయోపిక్ తీస్తున్నట్లు వార్తలు వస్తుండటంతో ఈ ప్రాజెక్ట్‌పై భారీ అంచనాలు ఏర్పడ్డాయి.

Editor, printed and owned by Bommarboyina Venkanna, Associate Editor K Rajendra Prasad “office: Amber Nagar, Parshigutta, Secundrabad, Cell.no: 099592 36324, 9912824332